# శ్రీ షిర్డి సాయిబాబా అద్భుత లీలలు

(బాబా వారి అపార, అనితర భక్తులైన స్వర్గీయ డా॥ పి.యస్. రామస్వామి వారి అద్భుత అనుభవముల సంపుటి)



తెలుగు అనువాదకులు : డా॥ ఓరుగంటి ప్రసాద్





# శ్రీ షిర్డి సాయిబాబా అద్భుత లీలలు

(బాబా వారి అపార, అనితర భక్తులైన స్వర్గీయ డా॥ పి.యస్. రామస్వామి వారి అద్భుత అనుభవముల సంపుటి)




**సంకలనము మరియు కూర్పు**

వి. రామ శాయి ఎం.ఎ.

722 ఎం.ఐ.జి II, కె.పి.హెచ్.బి. కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్ – 500072.

(ఫోను : 040 – 2315 5355)

**తెలుగు అనువాదకులు : డా॥ ఓరుగంటి ప్రసాద్**

సెల్: 8019262315

# శ్రీ షిర్డి సాయి అద్భుత లీలలు


| | | |
|---|---|---|
| మొదటి ప్రచురణ | : | **2022** |
| కాపీలు | : | **500** |
| వెల రూ. | : | అమూల్యం |
| ప్రచురణ మరియు ప్రతులకు | : | శ్రీ షిర్డి సాయిబాబా మందిరము<br>రోడ్ నెం. **4**, లక్ష్మీనగర్ కాలనీ,<br>సైదాబాద్, హైదరాబాద్,<br>తెలంగాణ. - **500059.** |
| ఫోన్ | : | **8019262315** |
| ముద్రణ | : | విద్యా ప్రిటింగ్ ప్రెస్<br>సైదాబాద్, హైదరాబాద్.<br>సెల్: **9849007976.** |

# కృతజ్ఞతలు

♦ తెలుగులోకి అనువాదానికి అవకాశం ఇచ్చిన శ్రీ వి. రామసాయి గారికి

♦ నా రచనలో సహకరించిన ప్రొఫెసర్ వి. కామరాజుగారికి

♦ నా శ్రీమతి అనంతలక్ష్మీ సత్యవతికి

♦ విద్యాప్రిటింగ్ ప్రెస్ అధినేత బద్దం సుధాకర్‌రెడ్డి గారికి మరియు డిటిపి ఆపరేటర్ సీలోజు జగన్‌కుమార్ గారికి

♦ ఆర్థిక సహాయం చేసిన లోటస్ బ్యాంక్ వారు, శ్రీ సాయి మ్యాక్స్ సొసైటీ వారికి, శ్రీ సోన చాంద్ వారికి, శ్రీ వినోద్ గారు సాయి పెయింట్స్ వారికి, సహరా ఆప్టికల్స్ వారికి, డా|| వెంకటరత్నం గారికి, పాపారావు గారికి, సుదర్శన్ రెడ్డి గారికి, నా మిత్రులు ఎన్. ప్రసాద్‌రావు గారికి.

## ప్రార్థన :

ఓం శ్రీ గణేశాయ నమ: ఓం శ్రీ గురుభ్యోనమ : ఓం శ్రీ సరస్వతీయనమ:


సాయి ప్రార్థన: జీవుల ఆత్మలోనివారికి అన్ని ఆకృతులలోను, అందరిలోను, అన్ని జీవరాసులలో ఎవరైతే ఉన్నారో, ఎవరైతే అందరివారో అట్టి సాయిబాబాకు సాష్టాంగ ప్రణామములు ఏ నామ ముచ్చరించితే సర్వపాపములు హరించునో, ఎవరికి ప్రణమిల్లితే సర్వ దు:ఖములు తెగటారునో అట్టి సాయిదేవులకు శిరోవందనములు. ఆకాశము నుండి వర్ష ధారాలు వచ్చి సముద్రములో చేరునటులనే సర్వ దేవతా వందనములు సాయి వారికే.

(ఆకాశాత్ పతతం తోయం, యధాగచ్ఛతిసాగరం, సర్వదేవ నమస్కారం. సాయి నాం ప్రతిగచ్ఛితం)

– బి.వి.ఎన్. స్వామి.

భగవంతుని సంకుచిత మనసుతో అంచనా వేయకు
ఆయన అనుగ్రహమును విశ్వసించు.
ముకుళిత గాంభీర్యంబు వెనుక
వారి దరహాస ముఖము దాగి యున్నది.
ఆయన యోచనలన్ని త్వరగా చిగురిస్తాయి.
ప్రతి గంటక అవి గోచరిస్తాయి.
భగవంతుడే తనకు తాను తెలియజేస్తాడు.
ఆయనే విషయాలు తేటతెల్లము చేస్తారు.

– విలియం కౌపర్



# అంకితము:

బాబావారి అనుగ్రహముతో, వారి స్ఫూర్తితో, వారి మార్గ సూచనలో నేను మా తండ్రిగారు వ్రాసిన బాబా సంకలనమును ప్రచురించుటకు సిద్ధమైనాము. ఆయనకు ఇదియే నే సమర్పింప పదలచిన నీరాజనము. నా తల్లిదండ్రులైన లేటు డా. పి.ఎస్. రామస్వామి గారికి, శ్రీమతి వి. కమలాబాయి గారికి ప్రేమాభిమానములతో ఈ పుస్తకము అంకితము చేయుచున్నాను.

– వి.రామ శాయి.



# అంకితము :

నా ప్రేమమూర్తికి ఆమె జ్ఞాపకార్థము, అశ్రునయనాలతో ఈ చిన్న పుస్తకము సమర్పిస్తున్నాను. నా శ్రీమతి లే॥ కె. సీతామహాలక్ష్మి నాకు తన సహాయ సహకారములు అన్ని వేళలా, సర్వదా సమర్పించినది. విషపూరితమైన మెదడు కంతితో (మెదడు క్యాన్సర్) అతి భయంకరమైన బాధలతో, వ్యాధితో తేది : 05-11-2003న స్వర్గస్తులైనది. అప్పుడే ఈ పుస్తకము (ఆంగ్లబాషలో అసలుది) అన్ని ఆటంకములను అధిగమించి, చివర దిద్దు బాటులతో ప్రచురణకు సిద్ధమైనది.

బాబా వారు ఆమెను సంపూర్ణ అనుగ్రహముతో, తన ఆత్మకు సద్గతి ప్రసాదించెదరు గాక అని వేడుకున్నాను.

– వి. రామశాయి

## విషయ సూచిక :


| క్ర.సం. | విషయం | పేజి.నెం. |
|---|---|---|
| 1. | ఉపోద్ఘాతము | 11 |
| 2. | ముందుమాట | 13 |
| 3. | అభిప్రాయములు | 16 |
| 4. | సాయి భక్తులు శ్రీ స్వామి గార్కి | 17 |
| 5. | డా॥ పి.ఎస్. రామస్వామి వారి పరిచయము | 20 |
| 6. | పరమపూజ్యులు శ్రీ బి.వి. నరసింహస్వామితో సమావేశము | 25 |
| 7. | శ్రీ షిర్డి సాయి బాబా వారి పరిచయము | 26 |
| 8. | ఒకే విధమైన ఏకాగ్రతమైన భక్తి | 30 |
| 9. | నా జీవితంలోకి బాబా గారి ప్రవేశము | 34 |
| 10. | బాబా గారి మహత్యము / అద్భుతాలు | 35 |
| 11. | బాబా గారి దివ్యమైన లీలలు-1 | 38 |
| 12. | బాబా గారి దివ్యమైన లీలలు-2 | 39 |
| 13. | బాబా గారి దివ్యమైన లీలలు-3 | 41 |
| 14. | బాబా గారి దివ్యమైన లీలలు-4 | 44 |
| 15. | బాబా గారి దివ్య లీలలు-5 | 48 |
| 16. | బాబా గారి దివ్య లీలలు-6 | 50 |
| 17. | బాబా గారి దివ్య లీలలు-7 | 52 |
| 18. | బాబా గారి దివ్య లీలలు-8 | 55 |
| 19. | బాబా గారి దివ్య లీలలు-9 | 56 |
| 20. | బాబా గారి దివ్య లీలలు-10 | 58 |
| 21. | బాబా గారి దివ్య లీలలు-11 | 61 |
| 22. | బాబా గారి దివ్య లీలలు-12 | 63 |
| 23. | బాబా గారి దివ్య లీలలు-13 | 65 |
| 24. | బాబా గారి దివ్య లీలలు-14 | 67 |
| 25. | బాబా గారి దివ్య లీలలు-15 | 69 |
| 26. | బాబా గారి దివ్య లీలలు-16 | 71 |
| 27. | బాబా గారి దివ్య లీలలు-17 | 73 |
| 28. | బాబా ఒక గొప్ప ఉపదేశకుడు | 77 |
| 29. | గూరూజీ ద్వారా బాబా గారి దివ్యలీలలు-1 | 80 |
| 30. | గూరూజీ ద్వారా బాబా గారి దివ్యలీలలు-2 | 81 |
| 31. | గూరూజీ ద్వారా బాబా గారి దివ్యలీలలు-3 | 83 |
| 32. | గూరూజీ ద్వారా బాబా గారి దివ్యలీలలు-4 | 85 |
| 33. | గూరూజీ ద్వారా బాబా గారి దివ్యలీలలు-5 | 87 |
| 34. | గూరూజీ ద్వారా బాబా గారి దివ్యలీలలు-6 | 88 |
| 35. | దశావతారముల నుండి పది నీతులు | 91 |
| 36. | కీ॥శే॥ డా.పి.ఎస్.ఆర్ స్వామి గారి ప్రవిధ్వనించే ఆలోచనలు | 92 |
| 37. | కొన్ని ఆధ్యాత్మిక సత్యములు | 94 |

## ఉపోద్ఘాతము

నాచిరకాల కోరిక, ఆలోచన : నా తండ్రిగారికి, శ్రీసాయి బాబా గారితో గల పులకాంకిత అనుభవములు, బాబా వారి లీలలు, మహాత్యములు, మా తండ్రి గారి జీవితములో కలిగిన, మదిలో రూపొందిన బాబాగారి అనుభవములను పుస్తక రూపమున రూపొందించుట ఈ రోజుకి బాబా వాది దయవలన సమకూరినది. అందుచే దీనిని నా మన: పూర్వక కృతజ్ఞతాభావముతో బాబావారి పాద పద్మములకు సమర్పించుకొనుచున్నాను.

నా తండ్రి రామస్వామిగారి ప్రేరణ, కోరికల వలన ఆంగ్ల భాష నేర్చుకొనుటకు వారు బాబా వారి స్మృతులను, జ్ఞాపకాలను నాకు అందజేసినందులకు కృతజ్ఞతాభావముతో ఈ పుస్తకము ప్రచురణకు సమకట్టినాను. ఇందు పొందు పరచిన కొన్ని సంగతులు విషయములు ఇది వరకు సాయి సంస్థాన్ షిర్డీ।। వారి 'సాయిలీల' పత్రికలో ప్రచురింపబడినను **(1960లో)** ఎస్.పి. రుహేల వారి "షిర్డీసాయి దివ్యకృప" అను పుస్తకములో ఉన్నను, అన్ని లీలలను మహాత్యములను, ఒకదాని తరువాత మరొక విషయమును, వరుస క్రమములో ఉంచవలెనను సదుద్దేశముతోను, బాబా వారి పాటలను భక్తులందరికి అందజేయవలయునను కోరికతో దీనిని ప్రచురించుచున్నాను.

మా తండ్రి గారి సన్నిహితులు, శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ( మాజీ లోక్‌సభ సభ్యులు) గారు తమ అమూల్యమైన "ముందుమాట"ను తమ కాలము కొంత వ్యయపరచి వ్రాసి యిచ్చినందులకు సర్వదా కృతజ్ఞుడను.

ఆపైన ఈ క్రింది వారందరకు నాహృదయపూర్వక కృతజ్ఞతలు

1. శ్రీ వెవిచేటి సత్యనారాయణ గారికి – బిసిఆర్. ఎస్ఎ. హైదరాబాద్. పి. సత్యనారాయణ, పిరమిడ్ గ్రాఫిక్స్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాదు గారిని పరిచయము చేసినందుకు మరియు అన్నివేళలలో ఈపుస్తకమును ప్రచురించుటకు సహాయము చేసినందుకు.
2. శ్రీ పి. ప్రసాద్ గారు పిరమిడ్ గ్రాఫిక్స్, దిల్‌సుఖ్‌నగర్ వారికి చక్కనిముఖచిత్రముతో మొదటి పుటను తీసుకు వచ్చినందుకు ఈ పుస్తక ప్రచురణలో సహాయపడినవారి అనునాయులకు.
3. మా అన్న గారు శ్రీ వి.యస్ సాయి గారికి, వారి అమూల్యమైన సహకారమునకు
4. నా కవల సహోదరులు వి. లక్ష్మణ దత్తాత్రేయులవారికి, వారి సూచనలకు, ఈ పుస్తకము మా ఆశయాలకనుగుణంగా ప్రతినిత్యము సహకరించినందుకు.
5. మా తమ్ముళ్లు వి.జి. సాయి, అనుంగు సోదరుడు ప్రొ. ఎపియస్ విశ్వవిద్యాలయము

రేవా గార్లకు – వారి సహాయ సహకారములకు, కొన్ని చిత్రములు, వ్యాసములను సంపాదించి సహకరించినదందుకు.

6. శ్రీసాయినాథ్, ఎంపి గారికి వారి సమయోచిత, అమూల్య సహకారమునకు, పుస్తకము ఉచిత రీతిని అనుకున్న విధంగా తయారగుటకు.

7. నా భార్యబిడ్డలు : శ్రీమతి కె. సీతామహాలక్ష్మి, పిల్లలు వి.ఎస్.వి. వాసుదేవసాయి, వి. ఆనంద సాయి, కుమార్తె వి. జయలక్ష్మికి వారి సహాయ సహకారములకు.

– వి. రామశాయి


**722** ఎమ్.ఐ. జి. II

కె.పి.హెచ్.బి. కాలనీ,

కూకట్‌పల్లి, హైదరాబాద్–**500 022.**

# ముందుమాట

## ముని - దైవత్వము

డా. రామస్వామి గారు - ఒక గొప్ప అసమాన్య పండితులు - అగాధమైన జ్ఞాని, బహుముఖ ప్రజ్ఞాశాలి, బాహ్యముగ తత్వజ్ఞుడు స్వాభావికముగ ఒక ముని. ఆయన చాతుర్యము గల మేధాశాలి, సాయి భక్తులలో విశిష్ఠమైన ఆధ్యాత్మికుడు, అతిగొప్పభక్తులలో ముందుండువాడు. ఆయన జీవితమంతా సాయివారి పాదపద్మములకు అంకితము.

డా. పి.ఎస్.ఆర్. స్వామి వారు ప్రసిద్ధి చెందిన, వన్నెకెక్కిన ధర్మపరులకు ఒక ఉదాహరణ. వారిది సాధారణజీవనము, గొప్పయోచన. ఆయన తన జీవితములో ప్రచారము, ప్రదర్శనల గొప్పదనము, వైభవములను ఎన్నడు కోరలేదు. ఆయన ఎప్పుడు తన అనునాయిలను, శిష్యులను, దాహోమనెడివారలను, తన అనుచరుల గుంపులను లెక్కించి వారి ఇష్టలను తయారు చేయలేదు. తనగురు పీఠమునకు, ఆధిపత్యమునకు పరుగు లిడలేదు. ఆయన భక్తులలో అగ్రగణ్యుడు, తన జీవితమును పూర్తిగా భగవంతుడైన బాబాకి అంకితము చేసి వారికి సర్వత్రాదాసోహమనినారు.

షిర్డీ బాబావారు ఆయన జీవన విధానములో ప్రవేశించినప్పటి నుండి ఆయన జీవనము, అంతేకాదు వారి కుటుంబ మంతయును కూడా పూర్తిగా పరివర్తనము చెంది, భగదనుగ్రహము, బాబావారి పంథాలో అవతారమును పూజించుట, ఈ లోకములో మానవాళికి, జీవిత ఫలితములనిచ్చు బరిలోనుండుట చేసిరి.

డా. రామస్వామిగారే మొట్ట మొదటిసారిగ డి. 1940 దశకములో విశాఖపట్టణ జిల్లాలోని మారు మూల గ్రామములలో, సుదూర ప్రదేశములలో గల అమాయక ప్రజలకు బాబావారిని గూర్చి తెలియజేసిరి. బాబావారి మహాత్యములు, వారి భక్తులతో మైమరపించు, గగుర్పాటు కలిగించు అనేక అనుభవములను, భక్తి మార్గములను కలుగజేసిరి. రెండవ ప్రపంచ యుద్ధ సమయములో జర్మనీతో కూడిన వారి అనుచరుల (ఆక్సిస్ కూటమి వారు) అమెరికాలోని 'పెరల్' నౌకాశ్రయముపై విరుచుకుపడిన రోజులలో, విశాఖ పట్టణ తీరమును వదలి ధర్మవరమను కుగ్రామునంద వతరించినప్పుడు, స్వామి వారి చుట్టూ యువకులైన కొందరు చేరిరి. వారు తమ విజ్ఞానమును పెంపొందించుటకు రామస్వామి గారి చుట్టూ చేరగా, వారి ప్రభావ ప్రేరణల వలన, ఆధ్యాత్మికత వారిలో ప్రవేశింపగా వారి అమాయకత్వము వలన పూజకై తెస్తున్న పువ్వులతో బాబా గారి సేవలోకి పోయినవారై, గురువునైన రామస్వామి గారి బాబా పూజలలో ప్రతి గురువారము సుదీర్ఘసేవలో పాల్గొనుట జరిగినది. నాకుబాగా గుర్తుకు వచ్చుచున్నది. ప్రకాశమానమైన ప్రేరణ చేయుచున్న డా. స్వామి వారి ఇంట్లో తన్మయత్వముతో కూడిన పూజ, వారి చుట్టు పట్లనేకాదు సమీపంలో గల యావత్ ప్రపంచమును భక్తి భావములో ముంచెత్తించినది. అది భావవైరాగ్యముల మైమరపే కాదు ప్రార్థనా పూర్వక దోహద ప్రక్రియ. భగవంతునితో శ్రీ స్వామివారికి గల సరాసరి సంబంధము. వారి కళ్ళ నుండి వచ్చు స్వచ్ఛమైన అశ్రుధారలు, వారి

అంత: కరణ నిర్మలత్వమునకు నిదర్శనము, పరమాత్మ నుండి వారి కొచ్చిన దైవానుగ్రహము.

స్వామి వారు ఎల్లప్పుడు ఎడ తరగని నామస్మరణలతో బదయుట, బహుశావారికి స్వాభావికముగా వచ్చినదిగావచ్చును. అలవోకగా చూచువారికి తోచు ఒక వివేక వంత మైనదృశ్యము. వారు దివ్యనామములను ఉచ్ఛరించుట, అదియును అప్రయత్నముగా ఉశ్వాస నిశ్వాసముల సుసమముగా చేయుట, వారి ఊపిరి ఆగినను, మనస్సుతో, శరీర కంపనములతో, బాబా వారి నామోచ్ఛరణ ఆగదు. జరుగుతూనే ఉండుననిపించును. బహుశా వారి ఊపిరితీయుట, విడిచుటను, బాబావారి దివ్యనామ సంకీర్తనములోనికి తాదాత్మ్యము పొంది వారి అంతరాత్మలోనికి పోయుండవచ్చును. డా. రామస్వామిగారు అనేక పూర్వాయములు, బాబావారి లీలలు, మహిమలను చూచి, అనుభవించి, ఋషిత్వము పొంది, దేశమునకు మునిజీవనమును చూపు దాసునిగా మారిరి. ఈ పుస్తకము రామస్వామి గారి జీవితములో చవిచూచిన బాబావారి లీలల మహోత్యముల సంగ్రహము మరియు లభించిన జ్ఞాపికలు. శేషవృత్తాంతములు మాత్రమే.

నేను సాయి బాబా వారి ప్రపంచ ప్రసార వాహినిలోని వచ్చిన తరువాత డా. స్వామి గారితో ఒక సందర్భములో ప్రస్తుతించితిని. నేను ఆ సందర్భములో భగవాన్ సత్యసాయి వారి ప్రస్తుత వైఖరి ప్రభావములను గూర్చి స్వామి గారి వైఖరి, పద్ధతులను అర్థముచేసుకొనుటకు ప్రయత్నించగా వారి మాటలు ఇప్పటికి ప్రతిధ్వనించుచున్నవి. వారు "చూడు రాము" నేను ఒక సనాతన సాంప్రదాయ హిందూవనితను. భర్త తప్ప మరొకలోకము తెలియని వనితను. నేను బాబా గారితో వివాహమైన వాడను. ఆయన సేవయే నా ప్రేమ నాకు అదితప్ప వేరే ఆలోచనలేదు. నేను వేరొక దానికి పోలేను" అన్నారు. అనగా డా. స్వామి ఆధ్యాత్మికముగా తనను తాను ఆ భగవంతునికి సమర్పించుకున్నారు. వారి ప్రభువులు శ్రీ షిర్డీసాయి బాబాయే. వారి పేరు యే ఎల్లప్పుడు పెదవులపై ఉంటుంది. వారి అంతరాళము, హృదయ కుహరము ఎల్లపుడు భగవానుని అనంత వైభవమును పాడుచునే ఉండును.

డా. రామస్వామి గారు **88** సం॥ స్వచ్ఛమైన, పవిత్రమైన అకళంకిత సాధు జీవనము గడిపి, గంభీర్యమైన, అతి గొప్పదైన ఆధ్యాత్మిక జీవితముతో ఒక గొప్ప జీవిగా నిలిచిరి. అటువంటి ఉన్నతులైన తల్లిదండ్రులకు, అదే ఔన్నత్యము గల కుమారునిగా శ్రీరామ సాయి షిర్డీ సాయి వారి అడుగు జాడలలో తండ్రివలె నడచు చున్నారు. భగవంతుడు ఎనలేని దయతో వారికి, వారి కుటుంబమునకు దీవనలందించును గాక.

**43**, పాండురంగాపురం, - భాట్టం శ్రీరామమూర్తి
విశాఖపట్నం - **530 003**) లోక్‌సభ మాజీ ఎంపి.

# అభిప్రాయములు

నేను, నా భార్య చర్మ వ్యాధి బాధ నివారణమునకు ఒకరి నెవరినైనా కలియుటకు చూచు సందర్భములో శ్రీ డా. రామస్వామి గారిని రేవాలోకలిసితిని. వారు ఒక సంవత్సరము వైద్యము చేసి, ఆమెకు కొంత నివారణ కలుగజేసిరి.

ఆ సందర్భములో, కొన్ని దర్శనములలో, సమయము దొరికినప్పుడు శ్రీ సాయిబాబా వారి గూర్చి ప్రస్తావన వచ్చేడిది. రామస్వామి గారి మాటలు చాల యాంత్రికముగ నుండి వినుట, ఒక అనుభవమనిపించినది. వారు వేరొకరి నుండి విన్నది కాక, తన స్వంత అనుభవములే చెప్పుచుండిరి.

ఆయను గూర్చి ఎరుగుటయే, వారి పరిచయమే, నేను ఒక గొప్ప విషయమును కొనుచున్నాను. ఈ మాటలతో వారి సౌహార్ధ్యము, దయ, మానవత్వమునకు సర్వదా నా కృతజ్ఞతలు.

ది॥ **18-02-2003** రావు బహుద్దూర్ సింగు రావు సాహబ్, మాజీ ఎంపి (ఇప్పుడు స్వామి ప్రశాంతానంద్, చిన్మయ మిషను)

నేను అనేక మార్లు మీరు వ్రాసిన (సాయి లీల పత్రికలో) వ్యాసములు చూచితిని. అవి చదివినప్పుడు నేపొందిన ఆనందము, సౌఖ్యము వర్ణనాతీతము. మీరు అపారమైన సాయి కృప పొందినందుకు చాలా అదృష్టవంతులు.

ది॥ **12-06-1987** - టి. పద్మనాభరావు, పెద వాల్తేరు, విశాఖపట్నం - **530 017**

మీకు గల అపారమైన భాషాధోరణి, వేళ్ళ పైన నడయాడే మీ భాషాశైలి, మీ ఉల్లేఖనములు, మీ చదువరి ఎదురుగా ఉండెనన్న మీ కథనముల వలన నే నెక్కడికో దూర తీరములకు వెళ్ళితినన్న అనుభూతికి లోనైతిని. శ్రీ సాయి బాబా వారు మిమ్ములను, మీ కుటుంబమును సర్వదా దీవించి రక్షించెదరు గాక.

**19-05-1987** - ఎన్. కృష్ణమూర్తి దాదరు, బొంబాయి - **400 014.**

## సాయి భక్తులు శ్రీ స్వామి గార్కి

సాయి ప్రణామములు సెప్టెంబరు ' శ్రీ సాయిలీల'లో మీ అనుభవాలు నన్ను కదిలించాయి. నేను సాయిలీల రెగ్యులర్‌గా చదువుతూ ఉంటాను. ఎందరి అనుభవాలో ఉద్వేగాన్నీ ఎంతో తెలియని ఆనందాన్నీ కల్గించినా మీ అనుభవం చదివిన తరువాత మాత్రం నిజంగా నాలో ఒక విధమైన అనుభూతి కలిగింది. నిజమైన, పవిత్రమైన, అచంచలమైన భక్తితో – గురుకృపను ఎంతవరకు పొందవచ్చు అనేది పరోక్షంగా కాకుండా ప్రత్యక్షంగా కన్పించింది.

నాకు మీకన్నా మీ శ్రీమతి గారి అచంచలమైన భక్తి విశ్వాసాల మీద ఎంతో గౌరవాభిమానాలు కలిగాయి. ఆ విపత్కర పరిస్థితులలో, అలాంటి ఆపద సమయాలలో మీరు ధైర్యాన్ని, నమ్మకాన్ని సడలించుకున్నారు కాని, ఆ మాతృమూర్తి, ఆ గొప్ప భక్తురాలు కొండంత మనోధర్యంతో బాబాను సంపూర్ణంగా నమ్మి – "సాక్షాత్తు బాబానే" స్వయంగా ఇంటికి రప్పించి బాబుకు మరో జన్మను ప్రసాదించగలిగిన ఆ మహనీయురాలి భక్తి ఎంతటిదని చెప్పగలం. నిజంగా ఆమెకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నాన. 'నీడలా మీ వెంట ఉండి కాపాడుతాను' అన్న గురు మహరాజ్ 'బాబా'కు – ఆయన మాట అక్షరాలా మహాసమాధి అయిన తరువాత కూడా నిరూపించుకున్నందుకు శత సహస్ర సాష్టాంగ ప్రణామాలు.

తేది : **01-10-86**
తణుకు (పోస్టు)
పశ్చిమగోదావరి జిల్లా
పిన్ నెం. **534 211**

కె. అనంత పద్మనాభరావు
కె. ఇందిర
కె. బాలసుబ్రమణ్యం (బాలు)


Ph : 040-24332146
040-35578751
Cell : 9392102159
SAHARA
OPTICALS
& COMPUTERISED EYE CLINIC
By Appointment Only
Timing : 5 Pm-8Pm Sunday : 10.30 Am - 12.30 Noon
S.No. 17-1-210/5/2, Bhavani Complex, Beside Heritage Fresh,
Near I.S. Sadan 'X' Road, Santoshnagar, Hyd-59.
Pro : Naveen Gandi
40 Years at our Service
1981 To 2021
9247806254
9849865751
SRI SAI BABA CEMENT PAINTS
& HARDWARE
Dealers : Asian Paints Colour World, British Paints
Birla & JK White Cement, Surya & Duro Cems,
Fancy Hardware Items, Sanitary Items., Etc
Shop NO.17-1-197/C/1 to 4, Saibaba Nagar (Dhobighat)
Opp: Indian Oil Petrol Bunk, Saidabad.
Painting Contractors Also Available

# LOTUS MACC SOCIETY LTD.,

(Regd.No.AMC/DCO/RR/1964/2014) (Recognized by Telangana State Governament)

**H.O/Br:** Vijayapuri Colony, Nagole Road, Kothapet, Hyderabad-35
Phone :040-24055370, Cell : 7032398424, E-mail Lotusmaccsociety@gmail.com
**Branch** : Krishnagar Branch D.No:8-2-293/K-333, Sri Uma Nivas,
PhaseII, Near Manga Tiffin Center, Srinagar,
Phone : 040-23555994, Cell : 8465864010,
E-mail : Lotusknagar@gmail.com

## JOIN AS A MEMBER AND AVAIL ALL BANKING SERVICES

### Services

**Deposits**

Fixed Deposits, Monthly Interest, Short Term Deposits
Cumulative Interest, Recurring Deposits

**LOANS/ADVANCES**

Deposit Loans, Gold Loans, Term Loans
Personal Loans, Secured Over Drafts



# LOTUS MACC SOCIETY LTD.,

(Regd.No.AMC/DCO/RR/1964/2014) (Recognized by Telangana State Governament)



INTEREST RATES ON DEPOSITS

| PERIOD | General Members | Senior Citizens |
|---|---|---|
| 31 Days to Below 06 Months | 7% | 7% |
| 06 Months to Below 12 Months | 8% | 8% |
| 12 Months to Below 24 Months | 9% | 10% |
| 24 Months to Below 36 Months | 10% | 11% |
| 36 Months and Above | 11% | 12% |
| Savings Deposits | 6% | 6% |
| Double Your Deposit in | 77months | 71 months |

# SONA Jewellers

# CHANDI *The Silver Hub*

## MANUFACTURER & RETAILER OF



# SILVER ARTICLES

E-14, Mayur Kushal Complex, Gunfoundry
Abids, Hyderabad-500 001.
Ph.: 040-66566061, Cell :+91-9885377351

## సాయి భక్తులు శ్రీ స్వామి గార్కి

మన అదృష్ఠం మరియు చుట్టూవున్న పరిస్తీతులు, మనజీవితాన్ని దిద్దుతాయి, మరియు మన దారిలోని అడ్డంకుల్ని అధగమిచడానికి విజ్ఞానము మరియు అవకాశాలు కల్పిస్తాయి.

# డా॥ పి.ఎస్. రామస్వామి వారి పరిచయము

డా॥ పువనూరు స్వామి రామస్వామి గారు సామన్యముగా డా. పి.యస్.ఆర్. స్వామి, డా. స్వామిగా వ్యవహరించబడుతారు. వీరు ఒక నిరాడంబర జీవి, గొప్ప ఆధ్యాత్మికశక్తి గల షిర్డీసాయి బాబా వారి ప్రచండమైన భక్తులు. వారు తమిళనాడు రాష్ట్రంలోని పువనూరు గ్రామములో జన్మించిరి. వారు శ్రీ సామ శర్మగారి పుత్రులు. ప్రముఖ చరిత్ర భక్తి శ్రద్ధలు చదువు, వంశ చరిత్ర గల గొప్ప తాతగారైన శ్రీ కొండల రావు గారి పౌత్రులు. ఆయన తండ్రి గారు అతిగౌరవప్రదమైన "శివప్రియ కొండలరావు" అను బిరుదును వంశానుగతికముగా పొందిరి. (వారు పూజ చేయునప్పుడు ఒక పవిత్రమైన సర్పము ప్రతిరోజు వచ్చి ఆరాధనలో పాలుపంచుకొని, అభిషేక తీర్ధము త్రాగి, తన పడగను మూడుసార్లు విప్పి, నేలను తాకి వెళ్ళేది.) అది ఒక పెద్దకథ.

శ్రీ కొండలరావు గారు ఒక గొప్ప ఉద్యోగి. వారు రెండు రాష్ట్రముల నుండి మరియు బ్రిటీష్ ప్రభుత్వము నుండి 3 ఉపకార వేతనములు పొందుచుండిరి. ఇది ఒక మహా అసమాన విశేషము. డా. స్వామి గారికి వారి తండ్రి యొక్క మేధాశక్తి, గౌరవము, వారు తండ్రి వద్ద ఉండుటవలన, భగవంతుని కృపవలన, కొంత లభించినది. గ్రామ బడి బాలునిగా 7,8 సం॥ వయస్సుకే, ఆరోజులలో పద్ధతిగా, చదువుకన్న శిక్షలే ఎక్కువగా ఉండుటవలన, అప్పుడప్పుడు ఇంటి వద్ద తర్ఫీదుతో వారికి వారే అన్నట్లు వదిలివేయబడిరి. తండ్రిగారిచ్చిన పునాదితో డా. స్వామిగారు నిజమైన విజ్ఞానము తరువాత రోజులలో సంపాదించిరి. వారు తమ పాండిత్యమునకు పునాది తాతగారి నుండి పొందిరి. డా. స్వామి గారు తమ వయస్సు విద్యార్థులలో మేధావి. ఒకవిధముగ ఏక సంథాగ్రాహి. (70 దశకములో కూడ వారు ఏక సంథాగ్రహియే). ఇప్పటికి కూడ వారు "సాధారణ విజ్ఞానము", పెద్దబాల శిక్ష, బాలరామాయణము, అమర కోశము వంటి పుస్తకములలోని పాఠములను తిరిగి చెప్పగలరు. వారి తాతగారు ఆయనకు ప్రతిరోజు ఒక అరగంట బోధన చేసినారేమో?, కాని తాతగారితో ఉండుట, వారి స్ఫూర్తిని గ్రహించుట అనునది ముఖ్యవిషయము. "స్టెఫెన్ లీకాక్" హాస్యస్పదముగా వ్రాసినారు. "ఆక్సుఫర్డులో మేధావులు బోధన చేయుట తక్కువ, విద్యార్థులు ముందు కూర్చుని పైపుల నుండి పొగ ఊదుట ఎక్కువ. కాని ఆక్సుఫర్డు ప్రథమశ్రేణి మనుష్యులను తయారు చేయును. ఇదే ఆశ్చర్యకరమైన విషయము". ఇది గురు – శిష్య సంబంధములోని అసలు రహస్యము.

వారు తిరుచ్చిరాపల్లి, సె॥ జోసఫ్ కళాశాలలోను, మదరాసు ప్రెసిడెన్సీ కళాశాలలో ఉన్నత విద్యాభ్యాసము కావించిరి. ఆంగ్లభాషలో అత్యంత శ్రద్ధ చూపి, దానిలో పట్టు సాధించిరి. వారి ప్రతిభకు ఆంగ్లేయులే ప్రసన్నులైరి. ఆంగ్ల సుశోభితమైన పద్య కావ్యముల ధారణకు అనేకులు ముగ్ధులైరి. వారు తమని చిన్న ॥ ఛకోవ్ (విలోమములో) అనుకొనిరి. వారు భాషా ప్రావిణ్యతను, భార్యను, హోమియో వైద్యమును, తమ ప్రియతములుగా భావించి, వాటికే అంకితమైరి.

వారు భాషాభివృద్ధికి, సామాజిక సేవకు అతిదగ్గరగా అంకితమైరి. వారు అశక్తులుగా,

దీర్ఘ రోగిగా ఉన్నప్పటికి, ఎప్పుడు యువకుల సాంగత్యముతో తనజీవితములో పై నుండెవారు. బహుశా వారి విద్యా సంబంధిత వ్యాపకము, హృదయ వైశాల్యము, సాధారణ యువకులనాకర్షించి యుండవచ్చును.

డా. స్వామి గారి వంశ చరిత్ర, పుట్టి పెరిగిన వాతావరణము ఆయనను వేదంత ధోరణిలోనికి త్రోచి, వారిని "మనరాతలే మనను తీర్చిదిద్ది మన గమ్యము, అంత్యము నిర్ణయిస్తాయి. మనమే విధముగా ఉండవలెననో నిర్ణయిస్తాయి". అనే పద్ధతికి మార్చినవి.

వారికి సరియైన ఆరోగ్యము లేకపోవుటచే, జీవితములో ఉన్నత శిఖరములకు వెళ్ళుట, లోకవిఖ్యాతమైన కీర్తి ప్రతిష్ఠతలను పొందుట జరుగలేదు. అది వారికి ఒక వరముగా మారినది. దానివలననే వారు శ్రేష్ఠతరమైన బాటను ననుసరించక, తమ శిరస్సు నున్నతముగా నుంచి, తన స్వభావ సిద్ధముగా ఎక్కడ ఉండవలెనో, ఎట్లుండవలెనో, అట్టులుండిపోయిరి. మనిషికి కావలసిన అవసరములు, వివిధ రూపములలో, వివిధ కాలములలో, పరిస్థితులలో వచ్చి అవసరములు తీర్చును. లోకములో పరిపాలకునికి విధేయతతో నుండుటవలన జీవనము సుఖముగా సాగును. అదే దైవమునకు విధేయులమైతే, మనముగా, తనను తాను సమర్పించుకొన్నచో, జీవితము సుఖతరమగును. అందుకు సాక్ష్యముగా బాబావారు, దైవ ఆశీర్వచనము పొందిన వారిని, తన మేధాశక్తి, జ్ఞానము వృథా కాకుండా, డా. స్వామి వారిచే తాము పొందిన లీలలను, అద్భుతములను పుస్తక రూపమున వచ్చునట్లు చేసి థామస్ గ్రే రాసిన సూక్తి "నిండుగ పుట్టి వికసించిన పుష్పములు, తమ సౌకుమార్యంబును ఎడారిగాలిలో ఎవ్వరికి కనబడక వృథాయగునట్లు" కాదు. అనునట్లుగ, పావనమైన, భాగ్యవంతమైన ఆత్మలు, తమ ఆనందమును తమ వంటి మంగళకరమైన వారితో పంచుకొని, ఎన్నటికి చెరగని విలువలతో ప్రకాశింతురని స్వామి వారి విషయములో నిరూపితమైనది.

బాబా వారు స్వామి వారి జీవితములో ప్రవేశించినప్పటి నుండి శ్రీవారితో తమ అనుభవములు పైన చెప్పిన సూక్తిని అనేక విధములుగా ధృవీకరించిరి. స్వామి వారు తమ హ్రస్వదృష్టితో, అసహనముతో, కలత చెందిన బాలునివలె మసలినప్పుడు అది నమ్మశక్యముకాని విధముగా, మరల, మరల ధృవీకరించబడినది. వారి శ్రీమతి కమల గారి (వీరు ది. **24-03-1995**న స్వర్గస్తులై తమ భర్తను చేరిరి). నిరంతర ఆశాభావము వలన, బాబావారిపై అత్యంత గురివలన, శ్రీ స్వామివారు తనను నిగ్రహించుకొనుట, నిలదొక్కుకొనుట జరిగినది. అందువలననే వారు తృప్తితో, తనను తాను బాబావారి సంరక్షణకు వదలి, బాబావారి కృపకు సమర్పించుకొనిరి. "మంచి యైనా, చెడ్డ యైనా ఈ రోజుకి ఇది చాలు" అనే సూక్తితో వారు మరుదినమును గూర్చి ఆలోచింపలేదు.

అతి తక్కువగా తెలిసిన, కాని, బాబా గారి ముఖ్యమైన అనునాయిలు శ్రీ షిర్డీ సాయి దర్బారు (రైస్ పట్టణము, జబల్బురు, మరియు ఎస్.ఇ. రైల్వే విభాగ్, జబల్బూరులో రైలు బోగీల పరిశీలకులు) బాబా గారి భక్తులు. వారే డా. స్వామి గారికి తమ ఆధ్యాత్మిక యత్నములు,

గమ్యములలో గురువు. వారి పేరున వారిశిష్యులు అనేక నగరములలో (భారత దేశములో హరిద్వార్ మొ॥, విదేశములలో లండన్ మొ॥ చోట్ల బాబావారి గుడులు కట్టించిరి. వారు 87 సం॥లకు సమాధి పొందిరి.

హోమియోపతి వైద్యము చాలా కాలము డా. స్వామి గారికి నికలడలేని హాబీ, తమను కోరు బహుకొద్ది మందికి, అప్పుడప్పుడు ఇచ్చుటకు (ఇంటి వద్ద కార్యాలయములోను కూడ) చిన్న పెట్టిలో కొన్ని మందులు ఉంచుకునేవారు. బాబా వారి ప్రేరణ దయవలన, ఒక రోజు తమగురువుల నుండి వైద్యమారంభించమని కబురు వచ్చినది. బాబావారు పట్టుకొమ్మగా, గురువు నడిపించువానిగా, వారు ఆర్.ఎం.పి గా నమోదు చేసుకొని వైద్య మారంభించిరి. తన వయస్సు, అనుభవముతో వారు హోమియో వైద్య వృత్తిని విజయవంతము గావించి, ఆంగ్ల వైద్య విధానములో నయము కాని అనేక వ్యాధులకు అద్భుత చికిత్సలందించిరి. అప్పటి నుండియే వారు డా. స్వామిగా మారిరి. వారి వలన చికిత్స పొంది, స్వస్థతచేకూరిన వారిలో ప్రముఖులు, రేవా మహారాజ (మధ్యప్రదేశ్) మరియు లోక్‌సభ మాజీ సభ్యులు లే॥ రాజమహేంద్రసింగ్, రాణా బహుదూర్ సింగ్ మరియు మాజీ ఎం.పి. చౌరత్ (సమీరి యాజిల్లా,) ఎం.పి వారి సతీమణి, గీత, ఉపనిషత్తులపై పుస్తకములు ప్రచురించిన (ఆంగ్ల, హిందీ భాషలలో) ఒక గీతా పండితులు మొ॥ వారు. ఆ గీతా పండితులే ప్రస్తుతము చిన్మయ మిషనులో ప్రసిద్ధి చెందిన స్వామి ప్రశాంతానంద్. డా. స్వామి గారు తమ 5 పుత్రులను (పెద్ద కుమారుడు శ్రీ వి. రామప్రసాద్, 1944లో పునర్జీతుములై, 1964 పరమవదించిరి - ఇది 4వ అద్భుతములో తెలియజేయడమైనది.) ఒక కుమార్తెను విడిచి 29-12-1993లో స్వర్గస్తులైరి.

- వి. రామ శాయి



**హెచ్. హెచ్. శ్రీ. బి. సి. నరసింహ స్వామి**

**వ్యవస్థాపక అధ్యక్షుడు**

**ఆల్ ఇండియా సాయి సమాజ్, మద్రాసు**

## పరమ పూజ్యులు శ్రీ బి.వి నరసింహ స్వామిజీతో సమావేశము

- లేటు. డా. పి.ఎస్. రామస్వామి

పరమ పూజ్యులు శ్రీ నరసింహస్వామిజీతో సమావేశము జరుగుట నాకు కలిగిన మహద్భాగ్యము, పరమ పవిత్ర విశిష్ఠ సాఫల్యము. అది1942లో లేటు దుర్గయ్య నాయుడు గారి వాల్తేరు గృహమునందున. ఈ కలయికకు కారణము, విశిష్ట మహామాన్వితులు స్వామి కేశవయ్యాజీ గారు, బాబాగారికి అంకితమైన తమ భక్తుడైన నాయుడు గారి జీర్ణ కోశవ్రణమును శస్త్రచికిత్స లేకయే నయముచేసిన సందర్భములో. బాబావారి దయలో అనేక వేల మందికి దీర్ఘకాలిక వ్యాధుల నుండి ( ఈ రచయితను కూడా) శ్రీ కేశవయ్యజీ చికిత్స చేసి కాపాడిరి. నాయుడుగారి నిరతంర కృషి ఫలితముగా ప॥ప్ర॥ నరసింహ స్వామి జీ ఆంధ్రప్రదేశ్‌కి విచ్చేసి, ఒక సుడిగాలి మాదిరిగా దేశమును చుట్టి, తనదైన చాతుర్యము భాషణములతో అనేక మందిని బాబావారి భక్తులుగా మార్చిరి. ఈరోజు ఆంధ్ర దేశములో, బాబావారి ఆలయము, అర్చన లేని పట్టణముగాని, ఊరుగాని కనిపించదు.

ప.ప్ర శ్రీస్వామీజివారు అతి కనిష్ఠ జీవితమును గడిపిరి. వారు బాబా వారి "ఊధిలో" తేనెను కలిపి అనేక వ్యాధులను (తనకుకూడా) నయము చేసిరి. తన ముఖ్య జీవితమును బాబా సేవలకే అంకితము చేసిరి. వారు, ఉపన్యాసములను ప్రచారము చేయని సమయములో, అఖిల భారత సాయి సమాజ్, మైలాపూరు, మద్రాసు (వారి చేతనే ప్రారంభించబడినది) వారి ద్వారా తన రచనలను ప్రచురింపచేసిరి. సమాచార పత్రికలు, చిరు పొత్తములలో కొన్ని

" 1. సాయి బాబా - ఆశ్చర్యజనకుడైన యోగి "

2. సాయి బాబా ఎవరు ? మొ॥

పుస్తకములు " 1. బాబా వారి బోధనలు, వాక్యములు

2. భక్తుల అనుభవములు మొ॥. "ఈ పుస్తకములో ముఖ్యమైనది. ఆణిముత్యము," బాబా గారి ఆత్మకథ - 4 సంపుటములు"

ఇది ఒక విస్తారమైన, ప్రదీప్తమైన, బాబా గారి మహిమల పుస్తకము. ఇందు బాబాగారి మహాత్యములే కాక వారి దగ్గర శిష్యులను గూర్చి, బాబా గారి ప్రత్యక్ష అనుగ్రహము పొందిన వారిని గూర్చి వ్రాయబడినది.

తెలుగులో బాబావారి చరిత్ర వ్రాసిన భరద్వాజ్ గారి మాటలలో " ప.ప్ర స్వామిజీ వారు బాబావారు పెంచి పోషించిన " కల్పతరువు"లో ఒకరుగా ఈనాటికి భాసించుచున్నారనుట అతిశ యము కాదు".

# శ్రీ షిర్డీ సాయి బాబా వారి పరిచయము

– డా॥ పి.ఎస్.ఆర్. స్వామి

" నేను  నా పిల్లలకు వారికి కావలసినవి ఇచ్చెదను. ఎందుకంటే వారు నాకు, నేను వారికిచ్చిన వానినే కోరుటను ప్రారంభించుటకు."

" ఏ విధముగా మనము పక్షులను కాళ్లకు దారములు కట్టి మన వద్దకు లాగుదుమో, ఆ విధముగనే మనుష్యులను నేను ఆకర్షింతును, లాగుదును కాని ప్రజలు నావద్దకు వారు కోరిరారు."

" భయమేల నినేక్కడ ఉన్నప్పుడు? మీ బరువు బాధ్యతలు నాపై ఉంచండి. వాటిని నేను భరిస్తాను."

ఈ పై వాక్యములు భక్తులు ప్రశ్నించినప్పుడు బాబా చెప్పిన జవాబులు. బాబావారు భూమి పై ఒక మానవకారములో నడచిరి. వారు తనను గూర్చి అభిప్రాయము, బోధలను తను ఏవిధముగా వర్తించెదనో అనునది తెలియజేసిరి. ఆయన ఒక తత్వానికి అవతారము. తనను మ్రొక్కినవారికి, తనే కావాలనుకొన్నవారికి, బాబా ఇచ్చిన గొప్ప వరము. "అభయము" అనగా భయము నుండి విముక్తి. తన దివ్యశక్తులను వాడిరి. "యథాసంకల్ప సంసిద్ధి" అనగా తాముకోరినది ఇచ్చుట "తస్యచ ఆజ్ఞ యథామన:" అనగా తన సంకల్పము (ఆజ్ఞ) సర్వజ్ఞులు లోబడి నడచుకొనుట (శీమత్ భగద్గీతలో) ఉద్భోధ, తన భక్తులను అంచలంచలుగా, పైకి తీసుకొనిపోవుట – వారి ఋణాను బంధమును బట్టి వారి శక్తి సామర్థ్యములను బట్టి మరియు ప్రాపంచిక లేక పాక్షిక ఎదుగుదల ద్వారా, ఆధ్యాత్మిక ఉన్నతి చేకూరుటకు.

మొదట, అతితక్కువ సంఖ్యలో చుట్ట ప్రక్కలనుండి వారి వద్దకు వచ్చిరి. పిమ్మట ఎక్కువ ఎక్కువగా క్రమేణ, దూర, సుదూరప్రాంతము నుండి కూడిరి. దీనికి గల కారణములు ఈ సమన్వయమునకు ఒక దూరదృష్టి, దర్శనశక్తి, అంతర్గతముగా పొందిన ప్రేరణ, తన స్నేహితులవలన కలిగిన సూచన ఒక దివ్య సందేశము. అకల్‌కోట్ మహారాజ్ వంటి దివ్య పురుషుల వలన వచ్చిన ఏకముఖ సూచిక – షిర్డీ పోయి ఒకసారి దర్శనము చెయ్యి. ఇవికాక కొన్ని అరుదైన దృష్టాంతములు, బాబావారే స్వయముగా షిర్డీలో వెలసిన అవతారముగ కనిపించుట, లేక ఒక ఫకీరుగా, సాధువుగా వచ్చి, సమయస్ఫూర్తిగా సాయముచేయుట. అత్యవసరముగ, నిస్సాహస్థితిలో సాయము చేసి మాయమగుట. తరువాత లబ్ధిదారులు తెలుసుకొనుట (ఫొటో మొ॥ చూచికొని) ప్రయాణములో యాదృశ్చికముగా షిర్డీకి వెళ్ళుట లేదా, వేరే సమయములో బాబా ఆ వ్యక్తిని గూర్చి ఇతరులతో సంభాషించుట మున్నగునవి. అనేకమార్లు బాబా ఏక కాలమందు, సుదూర ప్రదేశములలో దర్శనమిచ్చుట, కొన్నిమార్లు ఒక కుక్కగానో, పిల్లిగానో కనపడి దానికి ఋజువు చూపుట కొన్ని గాయములను దెబ్బల మచ్చలు తనవంటిపై చూపుట వంటి అంశములతో ప్రేరణ కలుగచేయుట. బాబావారు తనకు తన భక్తునికి అనేక జన్మల నుండి గల బంధమును కొందరు అనుగ్రహపాత్రులైన వారికి చూపి, అది జన్మ జన్మలకు అనుబంధముగావచ్చునని చూపుట. కొందరు తరువాత, లేక ముందు జన్మలలో, క్షీరదములుగా పాకే, జంతువులుగా (బల్లులు, పాములు మొ॥) జల చరములుగా పుట్టి బాబావారికి భక్తులుగా

ఉండుట చూపబడినది. వారు తమ భక్తులకు, అనుచరులకు, అనేక ఆపదల నుండి, వస్తువుల నుండి వచ్చు ప్రమాదములను నివారించుట, మార్పుచేయుట చేసి, "భక్తప్రదీనుని"గా తనువచించిన సూత్రములనే మార్చుకొనిరి. ఆయన చేయు చిత్రమైన చేష్టలు అనగా, ఆకస్మికముగా గాలిలో చేతులు ఊపుట, ఊహాత్మకమైన ఒక వస్తువును కొట్టుట, తిట్లతో అరచుట మొ॥నవి పురాతన మసీదు చుట్టూ ఉన్నవారిని ఆశ్చర్యపరచేవి. ఆయన అక్కడే స్థిరముగా ఉండి, స్థిమితపడిన తరువాత తన చేష్టలను గురించి చెప్పేవారు. తను మంటలార్పుటకు చేసిన ప్రయత్నము లేక ఒక ప్రమాదకరమైన పతనమునాపుట, దుండగులపై బడుట, నెదుర్కొనుట, ఒక విషజంతువు కాటునుండి రక్షించుట, అనునవి దూరమునున్న ఒక భక్తుని రక్షించుట కొరకు అని. తరువాత గాని తెలిసేదికాదు. పైన ఉదాహరించిన పనులకు రక్షింపబడినవారు షిర్డి వచ్చి తమను ఒక దైవ సంబంధీకుడు, ఆపన్సమయములో ప్రత్యక్షమై తమను ఎలాకాపాడినది. చెప్పేవరకు. ఈ చేష్టలు, బాబావారి దైవత్వమునకు సూచనాత్మక గుర్తులని "రాబర్డు ఒపిన్ హైమర్" ధృఢముగా వక్కణించారు. "చిహ్నములు లేక దృష్టాంతములే అసలు కన్న ధృఢమైన నిజాలు". **1886** దసరాలో **3** రోజులు తాను "అల్లా" వద్దకు వెళ్ళుచున్నానని. అది తనకు శరీరముతో సంబంధము లేదు అనుటకు ఖచ్చితమైన నిదర్శనము. తను తిరిగి రాకపోతే తరువాత శరీరమును ఒక చోట పాతి పెట్టమనిరి. కాని వారు తిరిగి వచ్చి, పునర్జీవులై తన గృహములో **32** సం॥ జీవించిరి.

బాబా వారు తన భక్తులకు ఒక పెద్ద చిట్టాతో వరములిచ్చిరి. అందుముఖ్యమైనది, తాను తన సమాధి నుండి, ఎముకల నుండి, భక్తుల ప్రార్థనలకు జవాబుగా వర్తించెదనని వాగ్దానము చేసిరి. ఈ రోజువరకు అది నిజము. అది ప్రతి ప్రదేశములో, ప్రతి దినము జరుగుచున్నది. ఈ రచయిత అనేకులలో ఒకరుగా, ఈ శాశ్వత నిజమునకు ఋజువుగా వారి దీవనలకు, వరములకు ప్రత్యక్ష సాక్షిగా ఉన్నారు. ముందరి భాగములలో ఈ అంశము తెటతెల్లమగును. **1918** విజయదశమి రోజున వారు భౌతిక కాయమును విడిచినను, ఆ తరువాత మహాద్భుతములు సిద్ధించుచున్నవి, జరుగుచున్నవి కూడాను. ఇది వీరు ప్రకటించిరికూడా. చనిపోయినవారు జీవించుట, మూగవారు మాట్లాడుట, అంధులు చూచుట చికిత్సలేనివారు బాగగుట - ఇలా ఎన్నో మహత్యములు జనంలోనికి వచ్చుట మొ॥ వానికి ఈ రచయిత "రెండు మార్లు" రక్షితునిగా సాక్షి. ఆయన ఇప్పటికి తనను తాను ప్రకటించుకొనుచు, అప్పుడప్పుడు షిర్డీ సాయిబాబా అవతారములోను, తరుచుగా మారు రూపములలో కొందరిని అనుగ్రహించుచున్నారు. ఇది బాబాగారి ఉనికికి ఒక పరోక్ష సాక్ష్యము. వారు దీవించిన, అనుగ్రహించిన గతములో మాదిరిగా, ఇప్పుడు కూడా షిర్డిలో తన భక్తులు అన్ని జాతుల వారు, మతాలవారు వస్తారు. ఉన్నారు, వారెవరైనా కావచ్చు. విదేశీయులు, పార్సీలు, క్రైస్తవులు, మహమ్మదీయులు, హిందువులు మొ॥ లైనవారు. కొన్ని వేలమంది ముఖ్యముగా రామనవమి, దీపావళి, దసరా, గురుపౌర్ణమి మొ॥ పర్వదినాలలో లక్షలలో ఉంటారు.

షిర్డిలోనే ఎందుకు, ఇతర ప్రాంతలలో ఏలలేదు? కారణము బాబాగారు పూర్వజన్మలో

తన గురువుగారి సమాధి ప్రక్కన తనను పూడ్చుమని, ఒక పురాతన శిథిలమైన మట్టి గోడల మసీదును సూచించిరి. వారి ఆదేశానుసారము ఒక వేపచెట్టు మొదలు దగ్గర త్రవ్వి, కనుగొనువారకు ఎవ్వరికి తెలియదు. దానిపై ఒక చక్కని గుడి (గోపురము) నిర్మించి, వేపచెట్టు కొమ్మనీడ, ఆకులు వదలబడినవి. ఆ ఆకులు చేదుగా ఉండవు. కొన్నిమార్లు ఒక పిచ్చి ఫకీరువలె తిరుగును కాని ఆయన ఎవరికి పిచ్చివాడు కాదు.

ఇతరులను సందిగ్ధులుగా తన హాస్యధోరణితో, ప్రత్యక్షహాస్య భాషణలలో, వాదులాడుటకు గురియైన వేదాంత, నీతి విషయాలను తెలుపుటలో వారు ఆనందిస్తారు. పైకి విదితము కాకపోయినను, వారు పండితులను, తన ధోరణితో వారు తమను చిన్నవారుగా, తక్కువ వారుగా అనుకొనునట్లు చేయుదురు. ఆయన స్పష్టము చేశారు. వారు బ్రహ్మను కనుగొనరు, ఒక భ్రమ మాత్రమే ఉన్నది పుస్తకములోనని. అటువంటి స్వచ్ఛమైన మానవ నైజముతో, సామాన్యులు, తనను, తన దివ్య స్వభావములతో చాలా ఉన్నతులనుకొనునట్లు చేసిరి. ఎమర్సన్ వచించారు "మానవులు, దైవము వీరు కాదు, అవి ఒక యెడతెగక సాగు ప్రవాహములో వేరు వేరు తరగతులు. శ్రీరమణమహర్షిగారు ఒక స్వచ్ఛమైన యోగిగా ఈలక్షణములు సూక్ష్మమైన తరహాలో కలిగియున్నారు. వాల్మీకి మహర్షి శ్రీరామచంద్రునితో

"మాయామానుష చరిత మహాదేవాది పూజిత"

"ఘనమైన దానిని, వికారమైన దానిని విభజించే గీత

ఒక మేఘమువలె వాయుపూరకము"

బాబా హిందువా లేక మహమ్మదీయుడా? బాబావారు అప్పుడప్పుడు చేసిన సూచనలను బట్టి వారు ఒక బ్రాహ్మణ దంపతులకు జన్మించి, ఒక ఫకీరు చేత పోషింపబడి, 5 సం॥ల వయస్సువరకు ఫకీరు ఉపదేశములు పొందిరి. తరువాత ఒక బ్రాహ్మణ గురువుచేత ఆధ్యాత్మిక పరిపూర్ణత పొందిరి. అది భవిష్యత్‌లో ఏకమత్వమునకు సూచన.

ఉదయము రోజునకు సూచన – అట్లే బాల్యము మానవునకు చూపుతుంది. బాబావారు షిర్డీవచ్చినప్పుడు మంచి వయస్సులో ఉన్నారు. ఊర్ధ్వరేతస్కులుగా మంచి ఉత్సాహవంతులుగా శక్తివంతులుగా 19వ శతాబ్ధి రెండవ భాగములో వారు షిర్డీలో ప్రవేశించారు. అన్ని మతాలకు సమాన గౌరవ ప్రతిపత్తులనిచ్చారు. వారు నీవు క్రైస్తవునివైతే క్రైస్తవునిగా ఉండిపో, మహ్మదీయుడవైతే అలాగే ఉండు, హిందువులైతే హిందువుడిగానే... ఆయన ప్రశ్నించారు మతము మారిన వారని... "నీవు నీ తండ్రిని కూడా మార్చినవా. ఆ విధముగ తన భక్తులను అనునేయులకు ఒక సామాన్య సాధరణ పీఠమున అనగా మనకు ఏదైతే అతిగా అవసరమో అనేలచూపరు. మానవుడు చంద్రుని పైకి ఎగర గల్గిన సమయములో, ప్రక్కనున్న వారి హృదయము గ్రహించలేకుండా హాస్యస్పదము కదా! బాబాను అన్నివైపుల నుండి చూచినచో వారు 21వ శతాబ్ధములో మానవాళిని భయంకరమైన స్వార్థపరత్వము నుండి "చేయుతనిచ్చే వెలుగు"గా ప్రకాశించారు. ఆయనను సగౌరవముగా పొందుటకు ఇలా ఉపదేశించారు.

"నిజం మాట్లాడండి, మీరు సాధువు కానక్కరలేదు, కాని తక్కువ వారి ఎడలదయతో ఉండండి. కాని లైంగికముగా పవిత్రులుగా ఉండండి.

ఇలా ఉండడానికి ప్రవర్తించడానికి, అందరికి వారికి కనపడని మార్గదర్శకత్వముతో నేర్చుకొంటారు. కాని ఇది అందుకోవడానికి ప్రయత్నించాలి.

బాబావారే నిజమనునది, కట్టు కథ కన్న చోద్యమనుదానికి ఏకైక ఉదాహరణ. నమ్మశక్యముకాని, వళ్ళు పులకరించే, రెండు మూడు ఉదాహరణలు : ఒక రోజున మసీదు దగ్గరగల చెరువు వద్దనుండి పాము కోరల మధ్యగల కప్పఆర్తనాదము వినిపించినది. వెంటనే బాబాగారు ఆ స్థలమునకు దూసుకుపోయి "ఓ వీరభద్రప్పా, బసప్పను విడిచిపెట్టు" అని అరచారు. వెంటనే తిరుగులేని విధేయతతో పాము కప్పను విడవగా, కప్ప చెరువులోకి దూకి పారిపోయింది. అక్కడివారు అడుగగా, క్రితం జన్మలో తాను ఫకీరునని, బసప్ప అనువానికి, వీరభద్రప్ప నుండి రక్షిస్తానని వాగ్దానము చేసితినని చెప్పారు. ఋణానుబంధ రీత్యా వారందరు ఈ విధముగా కలుసుకొనిరి. మరొక సంఘటన : బాబావారు నడుములో నొప్పి అని అర్ధాంతరముగా అని, తనయోగ శక్తిచే మసీదులో మండుచున్న అగ్ని హోత్రము నుండి "ఊధి" తీసి, 'బాపుఘర్' అను దూతచేత తన భక్తునికి ఇవ్వమని పంపిరి. ఆ భక్తుడు, డిప్యూటీ కలెక్టర్ చందోర్కర్. ఆయన, ఒక **100** మైళ్ళ దూరములో ఉన్నారు. వారి కుమార్తె మైనతాయి (పురిటి నొప్పులతో ఉన్నది) ఈ విభూతి (ఊధి) ఇవ్వవలసినది. దూత రాత్రి వేళ రైలులో ప్రయణించి జిన్నేరు స్టేషనులో దిగి, ఆ ఉద్యోగిని ఎట్లుకలుసుకొనుటయా, ఆయన గల ఊరు ఏ విధముగా చేరుట అని సందిగ్ధ ఆవస్తలో ఉండెను. అదే సమయమున, కార్యాలయపు దుస్తులతో, దీపముతో, రైలు ప్లాట్ ఫారమునకు వచ్చి "బాపుగిర్", "షిర్డీనుండి వచ్చినావారెక్కడ" అని అరవసాగెను. ఒక చక్కని, దీపకాంతిలో మెరిసే, గుర్రపు బండిపై కూర్చుని వచ్చిన వారితో ప్రయాణించి చందోర్కర్ బసచేరి "ఊధిని" ఇవ్వగా మంత్రించిన విధముగా ఒక్కక్షణములో సుఖప్రసవము జరిగినది. సమయమునకు రైలు స్టేషనుకు గుర్రపు బండి పంపినందుకు కృతజ్ఞత తెలుపగా, చందోల్కర్ ఆశ్చర్యముతో తనకు బండి లేదని తెలిపెను. వెంటనే అందరు గ్రహించినది, ఇది బాబాగారి " లీల అని" అది బాబాగారికి అ భక్తుల ఎడలగల అపార కృపా విశేషము.

---

* బాబా భగవంతుని అల్లా, రాముడు, దత్త ... అని పేర్కొని తనువారి అవతారముగా, దూతగా పేర్కొనిరి, కొన్నిమార్లు తనే "అల్లా, విఠలు, దత్త" అని ప్రకటించుకొనినప్పటికీ ఆయన తనను తాను రామునిగ, కృష్ణునిగా, శివునిగ, మారుతిగ వివిధ రూపములలో కనుపడుచున్నారు. తనకు తాను భగవంతునిగ వివిధ చర్యలలో నిరూపించుకొనినారు.

** అంతరంగిక మరియు గ్రంధస్తముచేసిన ఋజువుల వలన, బాబాగారి గురువు కాశివాసి అయిన "రామానంద" అని, బాబావారు పూర్వజన్మలో సంత్ కబీరు అని, అందుచే, ఋణాను బంధముగా, గురు శిష్యులు ఒకటిగా, బాబాగారైరి.

# ఒకే విధమైన ఏకాగ్రతమైన భక్తి

- కీ॥శే॥ డా॥ పి.యస్.ఆర్. స్వామి

చాలామంది నన్ను షిర్డీసాయి బాబానే ఎందుకు పూజిస్తున్నావు అని అడగగా, నాకు నా తండ్రి విషయంలో ఎంపిక లేదు, అలాగే బాబాగారి విషయములో కూడా అని చెప్పాను. ఈ కాలంలో మన కోరికలు తీర్చే బాబాలు చాలా మంది వుండగా వీరినే ఎందుకు ఎన్నుకున్నావని అడగగా, నేను నా తండ్రిని మార్చలేనని చెప్పాను.

మీకు ఇంకొక ఉదాహరణ చెబుతాను. నాకు స్త్రీకి సంబంధమైన లక్షణాలు ఎక్కువ. ఒకసారి గాంధీగారిని లండన్‌స్పెక్టేటర్ యజమాని జాన్‌స్పెండర్ అనే అతను, గాంధీగారు స్వాతంత్ర్యము వచ్చింది, కనుక మీరు మిగతా సమయాన్ని ఎలావెచ్చిస్తారు అని అడిగాడు.

ఇది రెండు అణాల స్వాతంత్ర్యము మాత్రమే నేను కొన్ని స్త్రీ లక్షణాలు పెంచుకోదలచుకున్నాను అని అన్నారు. అందువలన ఈ విషయంలో నేను సిగ్గు పడదలచుకోలేదు. నేను ఆధ్యాత్మిక భర్తగా సాయినాథుని స్వీకరించాను. నిద్రలేచినా, పడుకున్నా ఆయననే స్మరిస్తాను. ఒకప్రతివ్రత తన ప్రతి జన్మలోను తన భర్త తనకు దూరం చేయకూడదని ఎలాప్రార్థిస్తుందో, నేను అలాగే సాయినాథుని నా దగ్గర నుండి దూరం కావద్దని, వారి కృపా కటాక్షాలు ఎల్లప్పుడు నామీద వుండాలని ప్రార్థిస్తాను.

నాజీవితంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొన్నాను. చాలా బాధలు అవమానాలు అనుభవించాను. ఇటువంటి కష్టసమయంలో సముద్రంలో కొట్టుకుపోతున్న నన్ను ఒకనావలోని నావికుడివలె సాయి నన్ను రక్షించారు. బాధల నుండి విముక్తుల్ని చేసారు. ఒకసారి తుకారాంగారిని కాశీ, ద్వారక ఎందుకు వెళ్ళటంలేదు అని అడగగా, అయోధ్య ఎందుకు అని అడిగాడు. అటువంటి మనస్తత్వము మరియు తీవ్రమైన ధృఢదీక్షతో, సాయినాథుని ప్రార్థిస్తున్నాను. ఇదే నాకు కాశీ, ద్వారకా మరియు అయోధ్య. ఎవ్వరూ ఏమి అనుకొన్నా బాబాయో నాకు గురువు, దైవము.

ఒక ప్రియమైన, నా మిత్రుడు వాడు నాస్తికుడు, వాడికి నా యొక్క అనుభవాలు చెప్పాను, మరియు బాబా గారు, నన్ను కష్టాన్ని నుంచి ఎలా బయటపడేసారు, అని చెప్పినప్పుడు అతను నవ్వి బాబాగారికి వేరే పనిలేదా నీ కష్టాలు తీర్చడం తప్ప వేరే పనిలేదా అని అన్నాడు. (నేను గాంధీగారి ప్రభావము వలన మనస్సును పరిశుభ్రంగా, నిస్సిగ్గుగా వుంచాలని ప్రయత్నిస్తున్నాను). నాజీవితంలో జరిగిన సంఘటనలు అన్ని పూసగుచ్చినట్లు చెప్పగా అతను ఆశ్చర్యపోయాడు. రాధని కృష్ణుడి గురించి అడిగినట్లు వుంది. అలాగే జీవాత్మను, పరమాత్మలో కలిసిపోయినట్టు దాద్యాత్మం చెందాయి. ఒకసారి శ్రీ రాముడు దండకారణ్యంలో తిరుగుతుండగా 50,000 మంది ఋషులు మరియు తపస్వీలు కలిసి వారిని కౌగిలించుకోవాలని కోరగా వాల్మీకి మహర్షి భాషలో చెప్పాలంటే శ్రీ రాముడు వినయంగా సిగ్గుతో ఓ పరమాత్మ స్వరూపులారా నేను వచ్చే అవతారంలో శ్రీకృష్ణుడిగా జన్మించినప్పుడు మీరంతా గోపికలుగా పుడతారు. అప్పుడు మీ కోరికనేరవేరుతుంది అని చెప్పాడు.

రమణ మహర్షి, బాబా మరియు అక్కల్‌కోట మహారాజులు భక్తులకు పూర్వజన్మ వృత్తాంతము చెప్పేవారు. అక్కల్‌కోట మహారాజు వద్దకు ఒక భక్తుడు వచ్చినప్పుడు అతనిని షిర్డీ వెళ్ళమని చెప్పారు. అలాగే రమణ మహర్షిని రాజెన్ బాబా కలసి గాంధీజీగారికి ఏదైన సందేశం ఇవ్వమని చెప్పగా, మా ఆత్మలు ఒకటి అయినప్పుడు వేరే సందేశం అవసరము లేదని చెప్పారు.

షేక్స్పియర్ చెప్పినట్లు ఈ శబ్దనాదంలో ఈ తరంగాలలో అందరి గొప్పవారి మనస్సులు, ఒకేరకంగా, తరంగాలుగా వుంటాయి. మనలాంటి మధ్యములు మాత్రము మీ దేవుడు వేరు, మా దేవుడు వేరు అని అంటాము.

నీ మనస్సులోకి దైవము అంటే భక్తి భావము ప్రవేశించినప్పుడు అది తరంగాలుగా విస్తరించుకుంటూ పోతుంది. వారికి నీ శరీరం ఆధీనము చేసినప్పుడు మంచి, చెడు ఆయనే చూసుకుంటారనే భావన చాలా గొప్పది. సెయింటే అగస్టీన్ అనేతాత్వికుడు **2000** సం॥ క్రితమే ఇలాగ అన్నారు. " నీవు చూడని దానిని నమ్మడమే విశ్వాసము" అని.

ఇదే విశ్వాసాన్ని మనము ద్రౌపది వస్త్రాపహరణి విషయంలో చూస్తాము. ఆమె రెండు చేతులెత్తి శ్రీ కృష్ణుణి రక్షించమని ప్రార్థించగా, దుశ్శాసుని యొక్క రెండు చేతులు నొప్పిపుట్టి అలిసి పోయాడేగాని, ఆమెను వివస్త్రను చేయలేకపోయాడు.

ఒకసారి నా మిత్రుడు బాబాగారు తప్ప ఇంకెవ్వరూ భక్తుల యొక్క కొర్కెలు తీర్చలేరా అని అడగగా, బాబాగారు ఎప్పుడు తననే ప్రార్థించమని చెప్పలేదు. వారికిష్టమైన దేవతల్ని వదిలిపెట్టమని చెప్పలేదు. అలాగే వారి మనస్సులోని కోరికల్నిబట్టి ఒకరికి, రాముడిగ, కృష్ణుడిగా, దత్తాత్రేయుడిగా, వినాయకుడిగా దర్శనమిచ్చారు. నేను అల్లాను అని అనేవారు. ముస్లింములతో నమాజ్‌తో ప్రార్థన చేసేవారు. ఇప్పుడు కూడా అదే సాంప్రదాయము నడుస్తుంది. ఒకసారి నామ దేవుడు రొట్టి ఎత్తుకొని పోతుండగా దానిలో పాండురంగణ్ణి చూసి స్వామి ఈ కూర కూడా తీసుకో. ఆ మొక్క పొడిరొట్టి నీ పొట్టను పాడుచేస్తుంది అనికుక్కవెంట పడ్డాడు. ఇది నిజమైన భక్తికి అగ్నీ పరీక్ష. ఆ నామదేవుని ఆ సమయంలో చాలామంది భక్తులు అతనిని గుర్తించలేక పిచ్చివాడు అని అన్నారు. అది వారి అజ్ఞానము. బాబాగారు ఒకసారి శ్యామకర్ణి గుఱ్ఱాన్ని కొట్టగా తనమీద పడిన దెబ్బలు చూపించారు. నిరంతరము భక్తి అనేది మన మనస్సులో స్రవించాలి. ఒక విధమైన భక్తకన్నప్పవలె (గుడ్డిగా వేరే ఆలోచన లేని భక్తిలో వుండాలి. నేను క్రీస్తు శిష్యుడు అయిన సెయింట్ జోన్ తను వ్రాసిన బైబిలులో కొంతమంది కొజ్జలుగా పుడతారు. కొంతమంది భగవంతుడికి కొజ్జలుగా తయారు అవుతారు. భగవంతుని యందు ఎవ్వరికి దృష్టి, భక్తి వుంటుందో వారికి మనలోని తరంగాలు ఉవ్వెత్తున లేచి మనల్ని అవతల తీరము వైపు తీసుకెళ్తారు. అనంతమైన మార్పు చెంది దైవత్యముగల వారిగా మార్పుచెందుతారు. నా సమాధినుండియే నా శరీరము మాట్లాడుతుంది అని బాబా గారు చెప్పారు. నేను ఎల్లప్పుడు నా భక్తుల కోరికలను తీరుస్తాను అని బాబా గారు చెప్పారు. అలాగే గీతలో శ్రీకృష్ణుడు, ఎవరైతే నన్ను సదాధ్యానిస్తారో వారి వద్ద నేను వుంటాను. అని అన్నారు. వారి సమాధి అనంతరం కూడా బాబాగారు వారి దివ్యవమైన

లీలలు, చూపిస్తూనే వున్నారు. మాటలు లేనివారికి మాటలు, దృష్టి లేనివారికి దృష్టి ప్రసాదించారు. ఇవి నేను చెప్పిన చిలక పలుకులు కావు. ఇవి నిజాలు, జీవిత సత్యాలు. వారు అడిగింది శ్రద్ధ / సబూరి మాత్రమే. నిష్ఠ వుండాలి మహాత్మాగాంధీ చెప్పినట్లు భగవంతున్ని ఏ పేరు పెట్టినా పలుకుతాడు అని బాబా చెప్పారు. బాబాగారిని నమ్మితే నీ యొక్క జీవితమును అనే రథాన్ని రథసారథియై నడుపుతారు. వారే విముక్తిని కలిగిస్తారు. వారి భక్తుల యొక్క కోరికలు తీర్చడానికి ఎన్నిజన్మలైనా ఎత్తుతారు. ఈ విషయము, దీక్షత్, చందోర్కర్, రాధాబాయి దేశ్ముఖ్, మహల్సా పతి విషయములో ఋజువు అయ్యింది. తను భక్తులని ఎలా రక్షిస్తారు అనే విషయములో, వీరభద్రప్ప, బసప్ప విషయములు ఋజువు చేసారు.

మీ భారం నాపై పడి వెయ్యండి. నేను చూసుకొంటాను అని బాబా అన్నారు. నేను నేవిలో పనిచేస్తున్న రోజుల నుంచి వారి యొక్క ప్రేమను అనుభవిస్తున్నాను. ఖాళీ చెక్కును, బాబాను అడగండి, ఆయన చమత్కారము, తన సున్నితమైన హాస్యము ఆ చెక్కులో చూస్తారు. బాబాగారు మీముందు ప్రత్యక్షమై ఏమికావాలని అడిగితే, ఏమికోరుకుంటారు. కాని తమకు ఏమికావాలో మనకు తెలియదు. ఒకసారి నాకు ఆయుధాలు పరీక్షచేసే అధికారిగా నియామక ఉత్తర్వులు వచ్చాయి. నాకు అంతటి శక్తి సామర్థ్యాలు లేకపోయినా నాకు బాబాగారి దయవలన ఆ ఉద్యోగం వచ్చింది. నన్ను శిక్షణ నిమిత్తము ఇంగ్లాడ్ వెళ్ళమని ఆర్డరు వచ్చింది. నాకు ఎన్నిసార్లు ప్రమోషన్ మీద ఇతర ప్రాంతాలకు బదలీచేసినా నేను వెళ్ళలేదు. ఒకసారి అడ్మిరల్ కామత్ గారు నాకు ఏమి ఆశలు లేవా అని అడిగారు. వారు I.N.S. విక్రాంత్‌లో చాలాపెద్ద ఉద్యోగి. సహజంగా ఆయనతో మాట్లాడడానికి అందరూ భయపడేవారు. కాని నేను మొండివాడినని అందరికి తెలుసు. నేను వారిని అసలు వాంఛ, ఆశ అంటే ఏమిటి అని అడిగాను. నా సంపద ఆస్తి, కోరికలు ఆనందము అంతా బాబాయే. నాకు ఏమి కావాలో ఆయనే చూసుకుంటారు అని చెప్పాను. ఎవ్వరు ఎంత గొప్పవారైనా, 'K' అంటే Constant అనే పదానికి నిర్వచనము. వారు సంతృప్తి చెందారు. నేను, ఒకసారి, సైన్సు మరియు మతము గురించి మాట్లాడాను. అది విని సహ ప్రబుద్ధి అనే ఆఫీసరు స్వామి, నేను మీయొక్క ఉపన్యాసము విన్నాను. నాకు రాత్రంత నిద్రలేదు మీరు సమయము ఇస్తే వచ్చి కలుస్తాను అని అన్నారు. వారిని కలిసాను. నేను రోజు జ్ఞానేశ్వరి చదువుతాను, కాని మనశ్శాంతి లేదు. కాని ఒక దొంగగార్డు చాలా విజయాలు సాధించాడు అని అన్నారు. వారు ఈ మధ్య దొంగ మార్గంలో పదవీ సాధించిన బ్రిగేడియర్ గురించి అని అడగగా అవును అని చెప్పారు. వారి దాని విజయము అంటే ఏమిటి అని అడిగారు. దొంగతనంగా సంపాధించిన విజయము, తృప్తిని ఇవ్వదు, కుటుంబ సౌఖ్యం వుండదు. అతను తృప్తిగా నిద్రపోడు వారి అంతరాత్మ ఎప్పుడూ ఘోష పెడుతూనే వుంటుంది. వారిలో ఆశాంతి ఎక్కువ అని చెప్పగా నా సమాధానంతో సహప్రబుద్ధి చాలా తృప్తి చెందాడు.

నేనుండగా భయమెందుకు అన్న సాయిబాబా వచనాలలో నాకు నమ్మకం ఉంది. నా భక్తుల ఇంట్లోలేమి మీ అనే శబ్ధం పొడసూపదు అనే బాబా మాటల్లో నమ్మకం. ఎందుకంటే అప్పట్లో

షిర్డీలో కరెంట్ సౌకర్యం లేనప్పుడు రాత్రిపూట అవసరాల నిమిత్తము, మహిర్భుమికి వెళ్ళినప్పుడు, వారికి ఏపాము కాటు, లేకుండా బాబావల్ల హాయిగా జీవించారు ఆవిధమైన అభయాన్ని బాబాగారు వారి భక్తుల హృదయాల్లో నింపారు.

ఎన్నో అవతారాలు మనము యుగాలుగా చూస్తున్నాము. రాముడుని కాని, కృష్ణుడుని కాని ఎవరికి ఎవరూ తక్కువగా చేసుకోలేదు. ఎవరి అవతారము, గొప్పతనము వారిదే. రాముడు పిత్రు వాక్య పరిపాలన గురించి అరణ్యవాసం చేసారు, దేవుళ్లు బాగానే ఉన్నారు. కాని భక్తులే తారతమ్యాలతో వైషమ్యాలతో, విభేదాలతో కొట్టు కుంటున్నారు. G.K. చెస్టెరాన్ అనే అతను క్రీస్తుముందు కేతలిక్స& కొవ్వత్తి వెలిగిస్తారు. కొన్నివేల కొవ్వత్తుల వల్ల పొగ పెరుగుతుందే కాని భగవంతుడు కనిపించడు. ఇదే విధంగా సరిగ్గా మూఢ, భక్తుల విషయములో జరుగుతుంది. భగవంతుడిని మసిబారినట్టు చేస్తున్నారు. భక్తి అనేది మనస్సుతో వుండాలి కాని ప్రచారము చెయ్యకూడదు. మన ఋణానుబంధం ప్రకారం భక్తి మనకు వస్తుంది. మనకు మనము సూపర్‌మాన్ అనుకోకూడదు. ఏసు క్రీస్తు, డాక్టరువలె మనకు మనము బాగు చేసుకోవాలి అని అన్నారు.

ఎవరైతే రోజు ప్రార్థనలతో
మంచి పుస్తకాలతో కాలము గడుపుతారో
వారికి ఐహిక బంధం నుండి
విముక్తి లభిస్తుంది. భగవంతుడు
తనని రక్షిస్తాడనే నమ్మకం వుంటుంది
– హెన్రీవాటన్

# నా జీవితంలోకి బాబాగారి ప్రవేశము

స్వర్గీయ డా॥ పి.యస్.ఆర్. స్వామి

1942, మార్చి నెలలో నా ఆరోగ్యం సరిగాలేదు. నెలకు 25/- రూపాయలు అప్రెంటిసీషిప్ మీద మా బంధువు వద్ద పనిచేస్తున్నాను. 7 గురు సంతానము. 4 పెద్దవారు, 3 గురు పిల్లలు. సంసారము నెట్టుకురావడం కష్టంగా వుంది, మరియు నేను ఈ అనారోగ్య పరిస్థితి నుంచి బయట పడతాననే ఆశపోయింది.

ఒక మధ్యాహ్నం, సయ్యద్ అబ్దుల్ అజీజ్ అనే అతను రైల్వేలో పనిచేస్తున్నాడు మరియు నా శ్రేయోభిలాషి. నాదగ్గర సలహాల గురించి వస్తుంటాడు. నా పరిస్థితి చూసి ఆందోళన చెందాడు. నా ఆరోగ్యం గురించి ఏమి చేస్తున్నారని అడగగా, మా ఇంట్లో అందరూ నా ఆరోగ్య పరిస్థితి గురించి, అందరి దేవుళ్ళకు మొక్కుతున్నారని చెప్పాను. ఈ సమాధానము విని అతను ఆశ్చర్యపోయాడు. తమ ఇంట్లో బాగులేకపోతే, అందరూ ఒకటే దేవుణ్ణి ప్రార్థిస్తామని చెప్పాడు, నాకు సలహా ఇవ్వచ్చా లేదా అని సంశయించాడు.

నాకు ఆయన చెప్పినది నచ్చినది. ఒక గొప్ప మహర్షి చెప్పిన సూక్తులు గుర్తుకొస్తున్నాయి. ఒకగొప్ప ఆలోచన మరియు, గొప్పమాటలు మన మనస్సుని ఒక ఉన్నత స్థాయికి తీసుకువెళు తుంది. ఫ్లొరెన్స్‌నైటింగేల్ మీద వ్రాసిన - హెచ్. డబ్ల్యు లాంగ్‌ఫెలో నీటిలో మునిగిపోతున్న నన్ను మార్గదర్శిలాగ ఒక నావికుడులాగ ఏంకర్ వేసి నన్ను బయటకు లాగి నాలో విశ్వాసాము నింపారు.

ఇది సాంప్రదాయంగా వస్తున్న విషయము అని చెప్పాను. అప్పుడు అతను 15 ఏళ్ళగా గ్యాస్ట్రిక్ అల్సర్‌తో భాదపడుతున్న నా మిత్రుడి గురించి చెప్పాడు. అతను ఆపరేషన్‌కి బయపడి మత్తు ఇంజక్షన్‌లు వేసుకుంటున్న విషయమును తెలుసుకొని ఇది ముందుముందు ప్రమాదకరమని డాక్టర్లు హెచ్చరించారు.

వీరి పేరు దుర్గయ్య నాయుడు గారు, రైల్వేలో పని చేస్తున్నారు. వారు పరిచయమస్తులు అనంతపురం జిల్లా, పెనుగొండలో ఉంటున్న ఒక సాయి భక్తుడు గురువారం పూట బాబాగారి ఆశీర్వాదంతో ధీర్గవ్యాధులు నివారిస్తున్నరని తెలిసి వారి వద్దకు  నాయుడు గారు వెళ్ళారు. వారికి వ్యాధి నయమైంది. కె.జి.హెచ్. ఆసుపత్రిలోని డాక్టర్లు ఆయన 'ఎక్స్'-రే పరీక్షించి జబ్బు తగ్గినందుకు ఆశ్చర్యపోయారు. అజ్ఞానులు దూషిస్తారు, వారికి కూడా జ్ఞానోదయమైంది.

---

వీరిపేరు కేశవయ్య స్వామిజీ. వీరు మద్రాసులోని రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటులో పనిచేసి రిటైర్ అయ్యారు. 06.06.1981న సమాధి చెందేవరకు కొన్ని వేలమంది భక్తులకు వ్యాధులు నివారణ చేశారు. చెన్నైలోని షెనాయ్ నగర్ బాబామందిరము కేశవయ్య స్వామిజీగా ప్రసిద్ధి పొందారు.

# బాబాగారి మహత్యము / అద్భుతాలు


మీరు అడగండి / అవి ఇవ్వబడుతుంది

క్రీస్తు

ఈ విషయాలు విని నేను ఆశ్చర్యానికిలోనయ్యాను. వెంటనే నాయుడు గారికి కాగితము మీద కేశవయ్య వివరాలు పంపించమని అడిగాను. నాకు బాబాగారి ఫొటోలు, విభూది వారిగురించి వివరాలు పంపించారు. బాబా గారు కాలుమీద కాలువేసుకొని వున్న ఫొటోను నేను చూచి ప్రార్థించసాగాను. వారి యొక్క కళ్ళల్లో చూస్తుండగా నా కళ్ళలో నీళ్లు సుడులు తిరిగాయి. ఒక్కోసారి మనిషి జీవితంలో అనుకోని సంఘటనలు అయన జీవిత విధానాన్ని మార్చివేస్తాయి.

కేశవయ్య గారికి నాయొక్క ఆరోగ్య పరిస్థితి గురించి వివరంగా రాయగా, వారు, నాకు రోజు బాబాగారి పేరు 108 సార్లు జపించమని, ప్రతి గురువారము ఉపవాసము వుండమని అలా 9 నెలలు చెయ్యమని చెప్పారు. దీని వలన నాకు స్వస్థత చేకూరుతుందని చెప్పారు.

నేను ఆ విధంగా చేసి ఆరోగ్యవంతుడిని అయ్యాను. బాబా గారి కీర్తి ప్రజ్వరిల్లుగాక. అందరికి బాబా ఆశీర్వాదము చేకూరుగాక.



శ్రీ షిర్డి సాయి బాబా సార్వత్రిక భంగిమ

# బాబాగారి దివ్యమైన లీలలు – 1

మీరు అడగండి అది మీకు ఇవ్వబడుతుంది.

క్రీస్తు

ప్రతి గురువారము బాబాగారికి అష్టోత్తర సహస్రనామార్చన చెయ్యడము అలవాటు, మరియు అంగపూజ మరియు అష్టోత్తరపూజకు కనీసము 1200 పువ్వులు నాకు అవసరము అవుతాయి. ఆరోజు చలికాలము 1942. నాకు సాయంత్రము పువ్వుల గురించి గుర్తుకువచ్చింది. కాని ఆ సమయంలో పువ్వులు దొరకవు. తులసీదళాలతో పూర్తి చేద్దామని, నేను నా శిష్యులు తులసీదళాలు తేవడం మొదలుపెట్టాము. కాని అవి 700 వరకు వున్నాయి. మిగతావి అక్షింతలతో పూర్తిచేద్దామని అనుకొన్నాను.

నేను పూజ మొదలు పెట్టాను కాని తులసీ దళాలు తక్కువగా ఉన్నాయని ఆలోచన రాలేదు. కాని తులసి దళాలు నా ముందువున్న ప్లేటులో కుప్పలుగా వున్నాయి. పూజ అయిపోయి ప్రసాదం తీసుకొన్న తరువాత ప్రశాంతంగా చూస్తే ఇంకా ప్లేటులో తులసీదళాలు వున్నాయి. పూజ చేసినప్పుడు తులసీ దళాలు మాత్రమే వాడాను. ప్లేటులో వున్నవి, లెక్క పెట్టగా అందులో 300 వున్నాయి.

బాబాగారి లీలలు ఏమని వర్ణించను. అడగండి – మీకు ఇస్తాను అనే సామెత రుజువు అయింది. ఈ పూజలో వీరిలో భాట్టం శ్రీరామమూర్తిగారు, మాజీ మంత్రి సూరిబాబుగారు, గవర్నమెంటు ఉద్యోగి వున్నారు.

## బాబాగారి దివ్యమైన లీలలు - 2

నేను ఇక్కడ ఉండగా, ఏ పాము కాటువెయ్యలేదు. ఒకవేళ కాటువేసినా నేను బ్రతికిస్తాను. ఎలాకాటువేస్తుందో నేను చూస్తాను. - ద్వారకామాయిలో సాయి హామి.

పై హామి ప్రకారము సాయినాథుడు రెండుసార్లు నన్ను పాముకాటు నుంచి నన్ను రక్షించారు.

అది **1942** సంవత్సరము జపానీస్ వాళ్ళ విమానము ద్వారా బాంబులు మరియు సముద్రము ద్వారా దాడిచేస్తారని వైజాగ్‌కి దూరంగా ఒక మారుమూల గ్రామంలో తలదాచుకొన్నాము.

ఒకరోజు సాయంత్రము, నాభార్య ఒక **10** అంగుళాల చిన్న పాముని చూపించింది. అది గోడ ప్రక్కన పాకుతూ కనిపించింది. దానిని ఒక చెప్పుతో కొట్టాను. కాని అనుకోకుండా పైకిలేచి నా నుదుటిమీద కాటు వేయడానికి ప్రయత్నించింది. ఈ హఠాత్తు పరిణామంతో నేను బిత్తరపోయాను. అది నిటారుగా లేచి నన్ను కాటు వేయపోయింది. సాయి అనుగ్రహం వల్ల నేను తల వెనక్కి వంచాను. సాయిదయవలన అది క్రింద పడిపోయింది. నేను వెంటనే చెప్పుతో కొట్టి దానిని చంపి వేసాను.

అది కట్లపాము అని, చాలా ప్రమాధకరమైన పాము అని తర్వాత తెలిసింది. త్రాచు పాము, మనము రెచ్చగొడితే కాటువేస్తుంది. కాని ఇది, మనిషి కనబడితే కాటువేస్తుంది. విషపూరితమైనది, ఇది అరణ్యంలో వుంటుంది. కాని జనవాసంలో ఉండడం తక్కువ. మొత్తము మీద దానిని పట్టుకొని బయపడవేసాను.

నేను ఉన్న గ్రామంలో చాలా కులమత విద్వేషాలు ఉన్నాయి. హరిజనులను చాలా తక్కువగా చూస్తున్నారు. వారు గ్రామ బావిలో నుంచి నీరు తోడుకోనివ్వటం లేదు. ఇంట్లో హరిజనులను పనిమనిషిగా పెట్టుకోవడానికి వ్యతిరేకిస్తున్నారు. (ఇటువంటి వత్యసాలు, పట్టణాల్లో వుండవు) నేను గాంధీజీ భావాలు వున్న వ్యక్తిని, నేను నా భార్య గ్రామంలో పెద్ద కులస్తులుగా వున్నా, నేను బ్రాహ్మణుడినైనా ఇటువంటి చర్యలు చెయ్యడానిని చాలా తక్కువగా, హీనంగా చూస్తున్నారు. ఒక గురువారము రోజు నేను, నా భార్య ఒక కుష్ఠువ్యాధి హరిజనునికి భోజనం పెట్టాము. ఈ విధంగా ఆ గ్రామంలో వున్న కట్టుబాట్లను నేను అతిక్రమించాను. ఈవిధంగా గ్రామస్తులతో శత్రుత్వం పెరగడంవల్ల వారు మా ఇంటి ముందునుంచే కుళ్ళు కాలువ (డ్రైనేజీ) త్రవ్వి వదిలిపెట్టారు మరల ఒక మరుగుదొడ్డి నిర్మించారు. నాతల బిరుసుతనం వల్ల అందరితోను శత్రుత్వం పెంచుకొన్నాను. నామంచితనం వారికి అర్థంకాక ఉన్నప్పుడు రోములో రోమన్ లాగ బ్రతుకు అనే సామెతలు మర్చిపోవడం వల్ల ఇన్ని కష్టాలు వచ్చాయి.

**1949** స॥లో రెండవ ఉదాంతం జరిగింది. నేను విశాఖపట్నంలోని నేవిలో ఆయుధ పరీక్ష అధికారిగా నియమించబడ్డాను. బాబా దయవల్ల అదృష్టం తలుపు తట్టింది. దీనివలన నాకు ఇంట్లో బయట శత్రువులు ఎక్కువ అయ్యారు. ఈ విషయం నాకు తర్వాత తెలిసింది. ఒక

రోజు నేను దొడ్లోకి వెళ్ళాను అది ఓపెన్‌గా వుంటుంది. నేను రాళ్ళమీద కూర్చుని ఉండగా, అనుకోకుండా బాబా దయవల్ల ఏదో ప్రేరణ కలిగింది.

నేను మలము విసర్జించడానికి కూర్చునే రాళ్ళ మధ్య ఒక త్రాచుపాము పడగ విప్పి కూర్చుంది. వెంటనే నేను భయంతో బయటకు పరుగెత్తాను. మా చుట్టుప్రక్కల వాళ్ళు వచ్చి చూసేటప్పటికీ అది నా రాళ్ళ క్రింద నలిగిపోయి వుంది. అతను దానిని చంపి బయట పడివేసాడు, ఇక్కడ విషయం చాలా స్పష్టం. అది కోపంతో పైకి లేచినప్పుడు దానికి గాయము తగిలి క్రింద పడిపోయింది. సర్వాంతర్యామి అయిన బాబా తప్ప ఎవ్వరు రక్షించగలరు. ఎంతటి చీకటిలో అయిన భక్తులు విసర్జనకి వెళ్ళినప్పుడు రక్షిస్తానని బాబాగారు చెప్పిన మాట నిజమయ్యింది.

– బాబా గారికి వందనాలు.. అందరిమీద వారి కటాక్షం వుండుగాక

# బాబాగారి దివ్యమైన లీలలు - 3

నేనుండగా భయమేల... మీ యొక్క
భారమును నాపై పడివేయుడి - బాబా

నా భార్య 1943 సంవత్సరంలో విజయనగరంలో వున్నప్పుడు గర్భవతిగా ఉంది. నాకు తెలిసిన డాక్టర్లు, మిత్రులు ఉన్నా, నర్సు సలహా తీసుకుంటే సరిపోతుంది అనుకొన్నాను. ఆమెకూడ అంతాబాగానే ఉందని చెప్పింది. మమ్మల్ని ఎప్పుడూ చూసే బాబామీద భారం వేసి నిశ్చింతగా ఉన్నాము.

ఆగష్టు నెలాఖరుకు పురుడు నొప్పులు మొదలయ్యాయి. 4,5 రోజులకు అవి తీవ్రము అవసాగాయి. అప్పటిదాకా మాకు డాక్టర్ల సలహా తీసుకోవాలనిపించలేదు. ఇంక తప్పని పరిస్థితుల్లో నర్సుని పురుడు పోయడానికి పిలిచాము. 3 గంటల ప్రసవవేదన మరియు శ్రమ తరువాత ఒక మగ బిడ్డను ప్రసవించింది.

అంతా సవ్యంగా జరిగిందని ఊపిరి పీల్చుకుంటే, నర్సువచ్చి ఇంకొక బిడ్డ గర్భంలో ఉందని చెప్పి బాంబు పేల్చింది. నేను ఆశ్చర్యపోయి ఆందోళనచెందాను. ఇది నా భార్యకు నాల్గవ కాన్పు. మా వైపు కాని, నా భార్య వైపు కాని కవల పిల్లలు జన్మించలేదు. నర్సు కూడా అంతకు ముందు కవల పిల్లల గురించి చెప్పలేదు. తను ఈ నొప్పులు భరించలేనని నా భార్య రోదిస్తుంది ఇంకొక కాన్పుకి బ్రతకనని అంటుంది. నర్సు ఇంకా! ఇంకొక బిడ్డ పుట్టడానికి ఆరు గంటల సమయము పడుతుందని చెప్పింది. నేను నిమత్తరుడిని అయ్యాను. ఎందుకంటే మా ఇంట్లో మాకు సహాయము చెయ్యడానికి చుట్టప్రక్కల వాళ్లు తప్ప ఎవ్వరూ లేరు.

ఇంతలో నా భార్య నన్ను పిలిచి బాబాగారి ఊదీ ఇవ్వమని చెప్పింది. అయ్యో నేను ఎంత మూర్ఖుడిని, బాబ గారి చరిత్రలో, గాలి బువాతో నానా చందుర్కర్ కూతురికి, ఊదీ పంపించి ఆమె సుఖ ప్రసవం జరిగేటట్టు చేసారు.

వెంటనే నేను ఊదీ నర్సుకి ఇచ్చి అది నా భార్య నుదుట పెట్టమని, మరియు కడపుమీద రాయమని చెప్పాను. ఎంతో ఆశ్చర్యంగా, అద్భుతంగా ఏదో అదృశ్య హస్తం సాయం చేసినట్టుగా బిడ్డ బయటకు క్షేమంగా వచ్చింది.

బాబా గారికి మనమీద ఉన్న ప్రేమ మరియు అనురాగము, రక్షణ గురించి ఇంతకంటే ఏమి ఉదాహరణ కావాలి.

బాబాగారి కీర్తి పెరుగుగాక,
అందరికి వారి ఆశీస్సులు లభించుగాక.



**బిక్ష భంగిమలో శ్రీ షిర్డి సాయిబాబా**

## బాబా గారి దివ్యమైన లీలలు - 4

కల్పనకంటే సత్యం అసాధారణంగా కనిపిస్తుంది.

ఉపనిషత్తులు

నేను బాబాగారి మహా సమాధి చెందిన **26** సంవత్సరాల తరువాత అంటే మార్చి **1944**లో విజయనగరంలో తిరిగి జన్మించడం చూసాను.

ముఖమ్ కరోతివచలమ్

మృతముజ్జిన త్యాప్తి. - ఉపనిషత్తులు

చనిపోయిన కూడా తిరిగి వస్తాడు. మూగవాడు మాట్లాడతాడు. - బైబిల్

బిక్షపాత్రతో కఫ్నీ ధారియై మెరుస్తున్న కళ్లతో ఉన్న బాబాగారిని చూసాను. ఆయన నిజంగా నా గేటు మందునుంచున్నారు. (ఫొటోలో చూడండి)

నా పదేళ్ళ కుమారుడు చనిపోవడంతో నేను చాలా నిస్పృహ, నిరాశలో వున్నాను. ఆయన యొక్క సర్వవ్యాపకత్వము మరియు భక్తులను ఆయన బ్రతికి ఉన్నప్పుడు మరియు సమాధి చెందిన తరువాత, భక్తులను కాపాడే విధానము పైన నమ్మకము పోయింది. నా భార్యను బాబా ఫొటోను చెత్తకుప్పమీద పారివెయ్యమని చెప్పాను. ఇక్కడ ఆయన అస్థిత్వాన్ని రుజువు చెయ్యడానికి వచ్చారు.

పూర్తిగా స్పృహలో లేని నా కొడుకు నోట్లో మందు పోసినా అది బయటకు వచ్చేసింది. ఆ మందు తాగమని కేకలు వేసాను. వాడి దవడలు కదపాలని చూసాను. కాని అవి గట్టిగా వున్నాయి. మరియు నాడి కూడా కొట్టుకోవడం లేదు. నా భార్యను వంటగదినుంచి పిలిచి అసహ్యంగా తిట్టడం ప్రారంభించాను. ఆమె కళ్ళ వెంబడి నీళ్ళు పెట్టుకొని రొదించసాగింది.

నేను చాలా నిస్పృహతో భగవత్ పరమైన జ్ఞానముకోల్పోయి, అన్నం వండవా, ఆ బిచ్చగాడు వెళ్ళిపోయాడు అని ఏడుస్తున్న నా భార్యమీద అరిచాను.

రోదిస్తున్న తల్లితో ఆ విధంగా అసభ్యంగా మాట్లాడాను. మనిషి ఎంతకు దిగజారి పోతాడు అనే దానికి ఇది నిదర్శనం. కాని నా భార్యకు దృఢమైన విశ్వాసము వుంది. ఆమె ఏమి చలించలేదు. నా అరుపులకు ఏమి చలించలేదు. ఈ పవిత్ర భారతదేశంలో ఎందరో ప్రతివ్రతలు, సీత, సావిత్రి, దమయంతి, మండోదరి, నాలాయని, మరియు రేణుకాదేవి లాంటి వారు ఈ దేశంలోనే పుట్టారు.

ఈ పవిత్ర భూమి, వర్షం పడినా, ఎండకు కూడా ఒకేలాగ వుంటుంది. తన ఫలాన్ని పంచుతుంది. ఏ పరిస్థితులోనైనా స్థిరత్వంగా, చలనం లేకుండా వుండడమె గొప్పతనము. ఆమె నెమ్మదిగా వంటవండాను, వెళ్ళి పెట్టుకుని తినండి అని అంది. బాబాగారిని తిట్టినందుకు తిరిగి ఇచ్చిన జవాబు.


నాకు నలుగురు పిల్లలు. ఇద్దరు కవలలు, వారికి ఆరు నెలలు. నా మెదడు మొద్దుబారి పోయి పనిచెయ్యడం మానివేసింది. బాబా గారి గుర్చి కూడా ఆలోచించలేదు.

నేను గదిలోకి వెళ్లి అన్నం తినడానికి కూర్చున్నాను. కాని నాలో ఏదో భయము, వణుకు. నీ కొడుకు చనిపోయినా నువ్వు తింటున్నావా? అని అంతరాత్మ ప్రశ్నించింది. అది ఎంత భయంకరమో

నాకు తెలిసి వచ్చింది. తలతిప్పి వంటగదిలోంచి ముందు గదిలో వున్న మంచము వైపు చూసాను. అది కల, నిజమో తెలియడం లేదు. నేను గట్టిగా కాము చూడు ఎవరువచ్చారో చూడు అని అరిచాను. నా గొంతులో వున్న ఆత్రుత చూసి ఆమె, గేటువైపు చూసి చాలా భక్తిగా అమ్మ నాయనా! బాబావచ్చావా? అని భక్తిగా ప్రార్థించసాగింది. కరెంటు షాకు కొట్టినట్లుగా ఆమె వెంటనే లేచి ప్రార్థించసాగింది.

మా ఇంట్లో వున్న ఫొటోలో బాబా కాలుమీద కాలు వేసుకుని వున్నది. వారి సర్వవ్యాపకత వలన మేము ఒక బాబా గారి అయిదు రకాల భంగిమలు వున్న ఒక క్యాలెండర్ ఫొటో కొన్నాము. అందులో ఈ యొక్క బిక్షపాత్ర భంగిమ వుంది. అది వారే అని అర్థమయ్యింది. నేను స్పృహలోకి వచ్చాను. నేను అన్నము తిని వుంటే అది అపవిత్రము అయిపోయి వుండేది. నేను వెంటనే ఆ యొక్క అన్నము తీసుకుని వారి భిక్షపాత్రలో వేసాను. వారి యొక్క కరుణతో నిండిన కళ్ళతో నన్ను చూసి అక్కడ నుంచి వెళ్ళిపోయారు. నా నోటి వెంట మాట మాటరాలేదు. నా హృదయం ఆనందముతోను శాంతితోను నిండిపోయింది.

నేను ఇంట్లోకి అడుగుపెట్టగానే నా కొడుకు నాన్నా దాహంగా వుంది, నీళ్ళు ఇవ్వమని అడిగాడు. మానవులకు అసాధ్యమైనది. బాబా వారి వల్ల సాధ్యమైనది.
బాబా గారి కీర్తి వర్ధిల్లు గాక అందరి మీద వారి దయవుండుగాక.



**నగేష్ వి. గునాజీ**

**ఆంగ్లంలో సాయి సచ్చరిత రచయిత**

# బాబాగారి దివ్యలీలలు - 5

కల్పనకంటె సత్యం అసాధరణంగా వుంటుంది.

ఉపనిషత్తులు

## బాబాగారు మాతో భోజనం చేసి, మాతో మాట్లాడారు.

## (బాబాగారు మహాసమాధి చెందిన 26 సంవత్సరాల తర్వాత)

ఆ రోజు గురువారము, నేను అలవాటు ప్రకారము గేటు వైపు భిక్ష గురించి వచ్చే సాధువు / ఫకీరు గురించి చూస్తున్నాను. 1942 నుంచి శ్రీ కేశవయ్య జీతో పవిత్ర సంబంధము తర్వాత, ప్రతిగురువారము బాబాగారి రోజుగా, భావించసాగాను. స్వామిజీ ప్రతిగురువారము అంటే 9 గురువారాలు, ఉపవాసము వుండమని, మొదటి భోజనం ఎవరైనా మొదటిగా వచ్చే ఫకీరుకి పెట్టమని చెప్పారు. వారి నామస్మరణ చెయ్యమని చెప్పారు. ఈ విధంగా నేను సంపూర్ణ ఆరోగ్యవంతుడిని అయ్యాను. అప్పటినుంచి మధ్యాహ్నం పూట ఫకీరుకి, నేను భోజనం చేసేముందు భిక్షమేస్తున్నాను.

ఈ రోజు నాయొక్క జీవితంలో సువర్ణ అక్షరాలతో లిఖించ దగిన రోజు. ఎన్ని జన్మల తప: ఫలితంగా బాబాగారు, బిక్షపాత్రలో సజీవంగా వచ్చారు. తన మెరిసే కళ్ళతో, నాకు సాక్షాత్కారాలు ఇచ్చారు.

నా ఆశ్చర్యానికి అవధులులేవు. క్రిందటి రోజు నా కొడుకుని బ్రతికించడానికి మృత్యుంజయుడి రూపంలో వచ్చారు.

నాలోని, అహాన్ని, అజ్ఞానాన్ని తొలగించారు. భిక్ష తీసుకోమని అర్థించగా, ఈ రోజు ప్రత్యేకత ఏమిటి అని అడగగా, ఆరోజు గురువారమే అని నా ఉపవాస దీక్ష గురించి చెప్పగా ఒక గురువారమే ఎందుకు చేస్తున్నారని అడిగారు.

నేను ఎంత చదువుకొన్నా వారి మాటల్లోని అర్థం ప్రతిరోజు ఎందుకు చెయ్యకూడదని అర్థం అయ్యింది. అన్యాపదేశంగా ఆదేశించినట్లు అయ్యింది.

నేను సగౌరవంగా వారిని ఆహ్వానించి, కూర్చోబెట్టి, నా భార్యాకు వడ్డన సిద్ధం చెయ్యమని చెప్పాను. హారతి, అవి అయ్యే దాక అతిధిని కూర్చుబెట్టడం భావ్యం కాదు అని చెప్పాను. (అతిధి భగవంతుడు సమానము కనుక) ఎందుకంటే వారు సాక్షాత్తు బాబాయే కనుక. నా సహ ధర్మాచారిణి అదృష్టం ఏమిని చెప్పను. ఎన్నో జన్మల ఫలితంగా ఆమెకు, సాక్షాత్తు సృష్టి కారకుడైన బాబాకు అన్నము పెట్టే అవకాశము లభించింది. ఆమె పూర్వజన్మ ఫలితంగా ఇటువంటి అదృష్టం లభించింది. ఎవ్వరి మనస్సు, కరుణ, శాంతి దయతో నిండి వుంటుందో అటువంటి వారిని భగవంతుడు కరుణిస్తాడు. వారికి స్వర్గప్రాప్తి కలిగిస్తాడు.

నా ముందు బాబా గారు భోజనం చేస్తుండగా నా మనస్సు మూర్ఖత్వంతో నిండిన ప్రశ్నలతో నిండిపోయింది. ఇది మార్చి 1944 విజయనగరంలో జరిగింది. వారి సమాధి తరువాత కూడా తమ సర్వ వ్యాపకతను ఎప్పటికప్పుడు ప్రదర్శిస్తూ వస్తున్నారు. బాబాగారు తప్ప ఎవ్వరు చెయ్యగలరు.

మనము ఎంత మూర్ఖులము, భగవంతుడు ఎదురుగా ప్రత్యక్షమయినా మనము గుర్తించలేవి

అజ్ఞానంలో వున్నాము. ఎంత తపస్సు చేసిన మునులు కూడా ఈ విషయంలో తప్పు చేస్తున్నారు.

నా మనస్సులోని సందేహాన్ని వివృత్తి చేస్తూ సాయినాథుడు, రైల్వేస్టేషను వద్ద వున్న సుబ్రహ్మణ్యస్వామి గుడిలో వున్నానని చెప్పారు. వారు ఎంతో మంది భక్తులకు విగ్రహ రూపంలోను, దృశ్యరూపంలోను, పూజలోను తను వున్నానని రుజువు చేస్తూ వచ్చారు. వారిని గేటు దాక సాగనంపి వచ్చాను. వారు సర్వాంతర్యామి, నేను ఈ విషయములో అజ్ఞానిని.

ఇక్కడ నేను చెప్పదలుచుకొన్నది ఏమిటంటే నేను బాబాగారు తెలుగులో మాట్లాడుకున్నాము. హేమాద్రిపంత్ రచనలో కూడా బాబాగారు రాత్రివేళలో ఏదో తెలియని బాషలో అదృశ్యవ్యక్తులతో మాట్లాడేవారు అని రాసారు.

ఒక నెల తరువాత బాబా గారు చెప్పిన గుడి నేను భోజనం చేస్తూనప్పుడు నా మనస్సులో మెదిలింది. నా కొడుకుని తీసుకొని గుడికి పరుగెత్తు కొని వెళ్ళాను ఆ గుడికి. ఆ గుడి కొంత మంది సాధువులకు నిలయం. పుణ్యక్షేత్రాలు తిరిగి సాధువులు అక్కడ విశ్రాంతి తీసుకుంటారు. నేను అక్కడ ఒకరిని అడిగాను. కాని అటువంటి పోలికలు వున్న ఫకీరు లేరని చెప్పారు. మరల జ్ఞాపకం చేసుకోమని చెప్పాను.

ఆ ఫకీరు నెల కింద మా ఇంట్లో భోజనం చేసారని ఇక్కడ వుంటారని చెప్పగ, ఆ వ్యక్తి మొత్తబడి అటువంటి వారు ఎవ్వరులేరని చెప్పాడు. నేను చాలా నిస్పృహకు లోనయ్యాను. నా కళ్ల వెంట నీళ్ళు వచ్చాయి.

నేను చివరిగా సుబ్రహ్మణ్య స్వామిని బాబాగారి గురించి ప్రార్థిద్దామని స్వామి దగ్గరకు వెళ్లాను. ఎందుకంటే వారిలో కూడా బాబా వున్నారు కదా. నేను లోపల ప్రదక్షిణలు చేస్తుండగా అద్దంలో చూస్తుండగా గుడిలో వున్న ప్రాంగణంలో తిరుగుతుండగా నా ఆశ్చర్యానికి అవధులు లేకుండా పోయింది. ఎందుకంటే భిక్షపాత్రలో వున్న బాబా ఫోటో కనిపించింది. ఒక రోజు మృత్యుంజయుడిగా మరొక రోజు దైవ అతిథిగా వచ్చిన బాబాయే ఇక్కడ వున్నారు. నేను సర్వంతర్యామిని అన్న బాబా మాటలు గుర్తుకు వచ్చాయి. నా కళ్ల వెంబడి నీళ్లు వచ్చాయి. కొన్ని సంవత్సరాల క్రితం, శ్రీ సి. రంగయ్య నాయుడు గారు, డి. దుర్గయ్య నాయుడి గారి మీద గౌరవంతో ఇక్కడ ఈ ఫొటో పెట్టారని చెప్పారు. షిర్డి సంస్థానంలో దుర్గయ్యానాయుడు గారికి మంచి పేరు వుంది.

నా మీద బాబాగారి దయా వర్షం కురిపించి ప్రతి జీవిలోను వున్నానని అయిన నిరూపించారు. భర్త పరాధీనుణ్ణి అని అందరి కోర్కెలు తీర్చడానికి సిద్ధంగా వున్నాననే అభయ ప్రదాత బాబా. వారి యొక్క ఆశీర్వాదము పొందినవారు ధన్యులు.

మనిషికి ఆశకలుకి దూరంగా

క్రింద పడిపోతాననే భయం లేకుండా వున్నప్పుడు భగవంతుడు వాడు ఎక్కడ వున్నా రక్షిస్తాడు.

సర్ హెన్రీ రాసన్

– బాబాగారి కీర్తి వర్ధిల్లు గాకా.. వారిదయ అందరిమీద వుండుగాక.

# బాబాగారి దివ్యలీలలు - 6

సత్యం కల్పనకంటె శాశ్వతంగా వుంటుంది.

మూగవాడు పలుకుతాడు - మరణించినవాడు తిరిగి బ్రతుకుతాడు

- బైబిలు

మూగ బాలుడికి, బాబాగారు, నల్లకుక్క రూపంలో వచ్చి, వాక్కు ప్రసాదించుట

మాకు పుట్టిన ఒక బాబుకి, పుట్టి మూగవాడుగా పుట్టాడు. అతను పెరిగిన కొద్ది మాటలు రాలేకపోవడంతో వాడు మూగవాడు అనే విషయం దృవీకరించబడింది. వాడు మూగ బాష, చేతల ద్వారా అన్ని విషయాలు చూపించడం మాకు బాధాకరమైంది. కాని వాడిలో ఏ చింతాలేదు. నేను ఆడదానిలా కన్నీరు కార్చడం తప్ప ఏమీ చేయలేకపోయాను. కాని నా భార్యా కమలకి బాబాగారి మీద ధృడ విశ్వాసంతో, నమ్మకంతోను, బాబుకి మాటలు వస్తాయని అంది. వారు షిర్డీలో వెలిగించిన ధుని ద్వారా వచ్చిన ఊదీ అనేక అత్భుతాలు చేసింది, ఎంతో మందికి స్వస్థత చేకూర్చింది మరియు మానసిక రుగ్మతలు తగ్గించింది. తన కాన్పు ప్రసవ సమయంలో నర్సు, బాబాగారి ఊదితో ఎలా రక్షించారో తనకు తెలుసును, మరల నాకొడుకుకి, బిక్షపాత్రలో వచ్చి చనిపోయిన నా కొడుకుకి పునర్జన్మ ఇచ్చారు. రెండవ పిల్లకి 6 గంటల సమయం పడుతుంది అన్నప్పుడు, వారు 42 సంవత్సరాలు వచ్చిన నాకు కేంద్ర ప్రభుత్వములో ఉద్యోగం రావడం, నేను కష్టం నుంచి బయటపడడం, ఎంతోమంది ఈర్ష్య అసూయల మధ్య నుంచి, నన్ను కాపాడారు. అలాగే నాపిల్లల్ని కష్టాల నుంచి రక్షించారు.

నేను స్వతహాగా స్త్రీ యొక్క  సిగ్గు బిడియం వున్న వ్యక్తిని మరియు సంశయాత్మకుడిని, వారియొక్క దీవెనలతో ఎన్నో కష్టానుంచి గట్టెక్కాను.

నా బాలుడి విషయంలో  నేను పూర్వజన్మలో నేను జేసిన పాపం వలన ఇలాజరింగిందని అనుకొన్నాను. బైబిలులో, చెప్పినట్లు మూగ వాడు మాట్లాడుతాడు చనిపోయిన వాడు బ్రతికి వస్తాడు అనే విషయంలో నాకు ధృడ విశ్వాసం వుంది. బాబాగారు నా కష్ట కాలంలో ఆదుకుంటారని నాకు ధృడ విశ్వాసం, నమ్మకం. నేను వారితో ఆధ్యాత్మికంగా బంధాన్ని పెనవేసుకొన్నాను.

రాబర్ట్ సాతె. చెప్పినట్లు
భగవంతుడి పేరు తలుచుకుంటే
కన్నీళ్ళు వస్తున్నాయి. కష్టాల్లో
సుఖాల్లో వారు నన్ను ఆదుకుంటారు
వారికి నేను సదా ఋణపడివున్నాను.

(వారిని - అతడుగా మార్చినందుకు రా బర్డో సాతె గారికి క్షమాపణలతో)

భక్తి విషయములో మనము సిగ్గు, మెహమాటపడడం వదిలి వారిని ఆశ్రయించాలి. సర్వస్యశణాగతుడు అవ్వాలి. ద్రౌపదిని వస్త్రాపహారణము నుంచి శ్రీకృష్ణుడు రక్షించినట్లు. వారి

పాదాల వద్ద మనము శిరస్సువుంచితే మన జీవితము ఆనందమయముగా వుంటుంది.

మా బాబు జీవితాంతము ఇలా మూగవాడిగా వుండాల్సిందేనా, అని చింత పడసాగాము. కాని నా భార్యకు మాత్రము బాబుకు మాటలు వస్తాయని బాబాగారి మీద అమితంగా విశ్వాసము వుంది. సూత్రధారియైన బాబా యొక్క లీలలు నాకు పూర్తిగా అర్థం అవ్వటం లేదు. కాని నేను నాకు లభించినదానితో తృప్తిగా వున్నాను. ఒక గణిత శాస్త్రవేత్త చెప్పినట్టు **'K'** అనేది స్థిరత్వము కలదు.

అంటే బాధలు, కష్టాలు, అనేవి **'K'**. వారు గొప్పవారైనా, బీదవారైన, ఫకీరు అయినా, ఆడ, మొగ, పిల్లలు అనే తేడాలు లేకుండా.

ఇప్పుడు బాబాగారు, ఎడారిలాగ వున్నా నాజీవితంలోకి, వసంతం ఎలా నింపారో చూడండి. మా మూగ అ బ్బాయికి, **6** ఏళ్ళు వచ్చాక, ఇల్లు మారాము. ఒక గొర్రెపిల్ల, యజమాని వీపుమీద ఎలా కూర్చుంటుందో అలా వీడు పెరుగుతున్నాడు. నేను మా అబ్బాయి చెయ్యి పట్టుకొన్నాను. కుడిచేతిలో బాబాగారి చిత్రపటంలో కొత్త ఇంట్లోకి అడుగుపెడుతుండగా ఒక నల్ల కుక్కవచ్చి వాడిని నాకింది, బాబాగారి లీలల్లో నల్ల కుక్క పాత్ర గురించి అప్పుడు నాకు తట్టింది. అలా వాడిని ఓదార్చే క్రమంలో వాడు మాట్లాడుతున్న విషయము గ్రహించలేకపోయాను. మా వాళ్ళు కూడా ప్రక్కనే వున్నారు. గృహప్రవేశం విషయంలో సాంప్రదాయంగా స్వామి వారికి పాలల్లో చక్కెర కలిపి బాబాగారికి నైవేద్యంగా సమర్పించాము. మేము ప్రసాదము తీసుకొంటుండుగా మా అబ్బాయి మాట్లాడడం ప్రారంభించాడు. చెల్లెల్ని, తమ్ముడిని అన్నయ్యని చుట్టాలుని పేరు పేరున పలక సాగాడు. అందరి దూరపు చుట్టాల్ని, ఈ అయిదేళ్ళ బాలుడు ఒక గంటలో అనర్గళంలో చెప్పసాగాడు. దానితో మా ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఇది మాటలకు అందనిది. నారక్తము, ఆనందంతో ఉప్పొంగింది, రక్తపునాళంతో రక్తము మాట్లాడింది. ఎందుకంటే మాటలు మూగపోయాయి.

– బాబాగారి కీర్తి, ప్రేమ, వర్ధిల్లు గాక.. వారి ఆశీస్సులు అందరికీ ఉండుగాక.

# బాబాగారి దివ్యలీలలు - 7

కల్పనకంటె సత్యం ఎల్లప్పుడు శాశ్వతమైనది

ఉపనిషత్తులు

మీరు అడగండి ఇవ్వబడుతుంది.

బైబిల్

రెండవ యుద్ధకాలంలో నేను, విశాఖపట్నంలో నేవీ హెడ్ఆఫీసులో ఒక సివిల్ ఆఫీసర్గా నియమితుడను అయ్యాను. ఇక్కడ జపాన్ వారి మీద యుద్ధానికి అవసరమైన మందుగుండు సామాగ్రి సరఫరా చేయబడుతుంది. నేను మొదటిసారిగా మిలటరీలో పని చేయడము. ఎందుకంటే ఇక్కడ చిన్నతప్పు కూడా తీవ్రంగా పరిగణించబడుతుంది. ఇంత వరకు నేను ప్రైవేటు ఉద్యోగాలు చేసాను. ఒకసారి నేను అనుకోకుండా విపత్కర పరిస్థితులో పడ్డాను.

నాకు ఇంకొక బ్రిటీష్ మిలటరీ ఆఫీసరుకి సైనికులకు జీతాలు ఇచ్చే బాధ్యత ఇవ్వబడినది. జీతాలు ఇచ్చిన వెంటనే లెడ్జర్ రాసి పెద్ద ఆఫీసరు సంతకం తీసుకోవాలి. నేను అన్ని జాగ్రత్తగా వ్రాసి సంతకాలు మరుచటి రోజు తీసుకుందామని సాయంకాలము ఇంటికి వెళ్ళాను. వాటి భద్రత మీద అనుమానం లేదు. ఎందుకంటే యుద్ధ సమయం కనుక చాల సెక్యూరిటీ వుంది. కాని మరుచటి రోజు బీరువా తీసి చూసేటప్పటికి జీతాల పుస్తకం లేదు.

మేజర్ జి. విలియన్ నా మీద నమ్మకంతో ఈ పని ఇచ్చారు. అతనుముక్కొపి. కోపము వచ్చిందంటే వెంటనే సస్పెండ్ చేస్తారు. ఇది చాలా మంది విషయంలో జరిగింది. నా ముందు పని చేసిన ఉద్యోగి కూడా సస్పెండ్ అయ్యాడు. ఇది ఎవరో నన్ను ఇబ్బంది పెట్టడానికి చేసిన పనిలా అనిపించింది. నేను వెంటనే నా రక్షకుడు సాయినాథుని ప్రార్థించాను.

బాబాగారిని ప్రార్థిస్తూ ఫైల్స్ అన్ని తిరగేసి మరల 20 బీరువాలు చూసాను. కాని నిరాశతో కృంగిపోయాను.

నేను బాబాతో చెప్పిన, ఉపయోగంలేదు పైగా నన్ను సస్పెండ్ చేస్తారు. బాబాగారిని ప్రార్థించాను. ఏదో ఆశ తళుక్కుమని మెరిసింది. మరల నేను జీతాల పుస్తకం పెట్టిన బీరువాను మరల వెతక సాగాను. నా ఆశ్చర్యానికి అంతు లేదు. నేను పెట్టినచోటనే ఆ పుస్తకం దొరికింది. ఎవ్వరూ కూడా సీట్లో నుంచి కదల్లేదు. నా ఆశ్చర్యానికి అవధులు లేవు. ఇది బాబాగారి చమత్కారమే వర్ణించడానికి మాటలు లేవు.

అడగండి ఇవ్వబడుతుంది.

- బాబాగారి కీర్తి వర్థిల్లుగాక - వారి దయ

అందరిమీద వుండుగాక.



ఐదు విభిన్న భంగిమలలో శ్రీ షిర్డి సాయిబాబా

## బాబాగారి దివ్యలీలలు – 8

నేను వుండగా భయమేల – మీ బరువు నామీద
వెయ్యండి మరియు నేను దానిని మోస్తాను
– బాబా

మనకు అంతా విధి ప్రకారము జరుగుతుంది. మన విధి వ్రాత ప్రకారము జరుగుతాయని నమ్మే తాత్వికత్త్వవేత్తను నేను. అది మనల్ని తీర్చి దిద్దుతుంది. యుద్ధ సమయంలో మేము అందరము ఉద్యోగాల్లో కుదిరాము. యుద్ధము అయిపోయిన తరువాత కొన్ని యూనిట్లు మూతపడ్డాయి. మాకు ఉద్యోగం పోతుందని భయం పట్టుకుంది. బాబాగారి వచనాల మీద నమ్మకం " నేనుండగా భయమేల" అని. కొత్తగా ఆశలు చిగురుస్తున్నాయి. నా బరువు బాధ్యతలు స్వామి తీసుకున్నారు. నా భక్తుల ఇంట లేమి పొడసూపదు అన్న వచనం నిజం చేస్తారు. ఒకరోజు ఉదయము భూరివాలా అనే ఆఫీసరు నాకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగా పర్మనెంటు నియామక ఉత్తర్వులు వచ్చాయా అని అడిగారు. నేను లేదని చెప్పగా, వారు నా పేరు సిఫార్సు చేస్తూ, పై ఆఫీసుకి ఉత్తరం రాసారు. అంతేకాక వారిని తరచుగా ఫోనులో సంప్రదించసాగాను. జూలై 1948లో నేను పనిచేస్తున్న యూనిట్ మూసివేయడంతో నేను తొలగించబడ్డాను. బాబాగారి మీద విశ్వాసము వుంచితే ఆయనే అన్ని చూసూకొంటారు.

నెలలు గడిచిపోయినా ఢిల్లీ నుంచి ఉత్తర్వులు రాలేదు. నేను ఇంట్లో ఒక్కొక్క సామాను అమ్మసాగాను. ముందుగా ఫర్నీచరు తరువాత బంగారము, కుటుంబ పోషణ కోసము అమ్మసాగాను. చివరకు మా ఆవిడ మెడలో నెక్లెస్ మిగిలింది. ఇది డిసెంబర్ 48 దాకా కొనసాగింది.

నేను పై ఆఫీసు వారిని సంప్రదించసాగాను. కాని నాకు వేరే ఉద్యోగము చేద్దామనే ఆలోచనరాలేదు. ఈ లోగా నెత్తిమీద పిడుగుపడినట్లు నిజామ్ గవర్నమెంటు మీద హైదరాబాద్ ఏక్షన్ మొదలయ్యింది. మొత్తము ఆర్మీ అంతా హైదరాబాద్ తరలించబడి ఒక రాత్రిలో విజయము సాధించారు. అంతే నా ఆశలు ఆడియాశలు అయ్యాయి.

నేను బాబా గారి ముందు కూర్చుని ఏడవసాగాను. నా భార్యకు బాబాగారి యందు అమితమైన విశ్వాసము నా భార్య నన్ను ఓదారుస్తూ తన మెడలో ఉన్న నెక్లెస్ తీసి బయటపడవేసి ఇది తీసుకుని వెళ్ళి అమ్మి వేయండి. బాబాగారిని అన్ని తీసుకొని వెళ్ళిపొమ్మని చెప్పింది.

నాకు నోట మాట రాలేదు. గత్యంతరం లేక ఒక ఉదయం లేచి దొంగవలె ఆ నెక్లెస్ తీసుకొని వెళ్ళి అమ్మివేసాను. ఇది జరిగిన వారం తరువాత నా విద్యార్థి అయిన కృష్ణ స్వామి ద్వారా రాయల్ ఇండియన్ నేవీలో హయ్యర్ గ్రేడ్ అసిస్టెంట్‌గా పర్మనెంట్ ఆర్డర్లు వచ్చాయి.

నాకు 40 సంవత్సరాలు. ఆ వయస్సు వారికి నాకు తెలిసి మొదటి మరియు ఆఖరిసారిగా అటువంటి సడలింపు ఉత్తర్వులు రావడము. అప్పటికి నేవీలో అందరూ బ్రిటిష్ అధికారులు ఉన్నారు. వారు నా కేసును చాలా గట్టిగా రికమెండ్ చేసారు. చివరిగా బాబా తనదైన శైలిలో తన యొక్క మాటను నిలబెట్టుకొన్నారు.

– బాబాగారి కీర్తి వర్ధిల్లు గాక అందరికి శుభము కలుగుగాక.

# బాబాగారి దివ్యలీలలు - 9

బాబాగారి రథచక్రాలు - తిరుగలి నెమ్మదిగా

తిరిగినా - కూడా ఖచ్చితత్వం తప్పకుండా వుంటుంది.

ఇంతకు ముందు చెప్పినట్లు నాకు 40 సంవత్సరాల వయస్సులో పర్మనెంట్ ఉద్యోగం వచ్చింది. నాకు 'ఎ' గ్రేడ్ అసిస్టెంట్‌గా రాయల్ఇండియన్ ఆర్మీలో 1948 డిసెంబర్‌లో ఉద్యోగం వచ్చింది. బాబా దయవలన, భారతప్రభుత్వము జారీ చేసిన మొదటి మరియు చివరి ఉత్తర్వులు. నాపై ఈర్ష్యతో నా సహ ఉద్యోగులు ఈ ఉత్తర్వులు పై ఆఫీసుకి నేషనల్ హెడ్‌క్వార్టర్స్ వారికి నాపై ఫిర్యాదు చేయగా నన్ను క్రింది స్థాయి గుమస్తాగా పని చెయ్యమని ఆర్డరు వచ్చింది. బ్రూకర్‌గారు ఎవరైతే నన్ను రికమెండ్ చేసారో వారు ఈ ఉత్తర్వులు చూపించారు. నేను నిరాశ నిస్పృహలకు లోనయ్యా. ఎందుకంటే ఆ జీతంతో నేను బతకడం కష్టం. నా పొట్టమీద మావాళ్ళ కొట్టారు. నేను తిరిగి అప్పీలు పెట్టుకొనుటకు వారు అంగీకరించారు. ఆ ఉత్తర్వులు నేను అంగీకరించలేదు.

బాబా ఎందుకు ఇలా చేస్తున్నారో అర్థం కాలేదు. ప్రశాంతమైన జీవితానికి వారిని అనుసరించడమో శరణ్యం అని తర్వాత భావించాను. నేను చాలా నిస్పృహతతో నాభార్య కమల వారించినా బాబాగారి ఫోటోను పిడికిలితో గుద్దగా గాజు వల్ల నా చేతికి గాయము అయ్యింది. నేను మాపై ఆఫీసు వారికి చాలా గట్టిగా ఉత్తరం రాసాను. అనాలోచితమైన ఈ చర్య వలన నేను చాలా బాధలు పడవలసి వస్తుందని, ఇది అసమర్థ చర్య అని రాసాను.

బ్రూకర్‌గారు ఈ ఉత్తరం చదివిన వెంటనే వారి ముఖము కందగడ్డలా మారింది. వారిని పై అధికారులకు పంపించమని వేడుకొన్నాను. ఎందుకంటే ఇంకా బ్రిటిష్ వారు పై అధికారులుగా ఉన్నారు. కాబట్టి వీరి మాటకు విలువ వుంటుంది. నా పొట్టమీద దెబ్బకొట్టారని చెప్పాను. వారు వెంటనే శాంతించి నా కాంట్రాక్టు ఇంకా సంవత్సరము ఉంది. అది పోయినా ఫర్వాలేదు, నీకు న్యాయము జరగాలి అని అన్నారు. నా అప్పీలు పంపించారు. ఒక వారము తిరగకుండానే నాకు, అంతకు ముందు ఇచ్చిన ఉత్తర్వులు రద్దు చేస్తూ నాకు జరిగిన అసౌకర్యానికి చింతిస్తూ జవాబు వచ్చింది.

కొద్దికాలములోనే నావల్ డిపార్టుమెంట్‌లో డైరెక్టర్ నావల్ ఆర్మమెంట్‌లో కొత్త టెక్నికల్ డిపార్ట్‌మెంట్ ఏర్పడింది. బ్రూకర్ గారు రాబోయే ప్రమాదాన్ని పసిగట్టి నన్ను ఈ ఉద్యోగానికి సిఫార్సు చేసారు. అంతా బాబా దయతో జరిగింది. జీతము ఎక్కువే. బాబాగారు ఈ పరిపాలనా పరమైన అడ్డంకుని అన్ని తొలగించి నాకు ఈ కొత్త ఉద్యోగం ఇప్పించారు. బాబాగారే అడ్డంకుల్ని సరిచేసి నన్ను సరియైన గమ్యస్థానానికి చేర్చారు. మనిషి తనకు తానే అడ్డంకుల్ని సృష్టించుకొని భగవంతుడు చేసే మంచి పనులకు అడ్డుపడుతుంటాడు. నాకు ఈ నిజం చాలాకాలము తర్వాత తెలుసుకొన్నాను. అల్లరి పిల్లవాడిని తండ్రిదారిలో పెట్టినట్లు నన్ను దారిలో పెట్టి నువ్వు ఎక్కడ ఉన్నావో అక్కడ తృప్తిగా వుండు అనే సందేశాలు ఇచ్చారు. ఎవరైనా సరే ఎప్పుడు ఆనందంగా వుండాలంటే

దేవున్ని నిత్యము ప్రార్థించు
వారి దయ కోసము, కాని కోరికల గురించి కాదు
ఆ రోజు చక్కగా జరిగిపోవాలని
ఒక మంచిదైన పుస్తకం, మంచి స్నేహితుడితో
గడిచిపోవాలని
అటువంటి వానికి క్రింద పడి పోతాననే
భయము వుండదు. అటువంటి
వాడిని భగవంతుడు ఈ భూమి మీద
ఎక్కడ ఉన్నా రక్షిస్తాడు.
ఎహ్యాపీ వారియర్ సర్ హెన్రీ వాటన్

## బాబాగారి దివ్యలీలలు - 10

### బాబాగారి ఆశ్చర్యకరమైన లీలలో
### భారతి ప్రభుత్వం వారి, నిర్ణయాణ్ణి
### భక్తునికి అనుగుణంగా మార్చిన విధానము

**1949** వ సంవత్సరములో నన్ను అనూహ్యరీతిలో ఆమూనేషన్ ఆఫీసరుగా నన్ను ఎన్నో సవాళ్ళ మధ్య ఎంపిక చేసారు. నాకు **43** సంవత్సరములు. కాని గవర్నమెంట్ రూల్స్ ప్రకాము అర్హత లేదు. మరియు తుపాకీ అంటే తెలియని నన్ను ఆయుధాగార శాలలో నన్ను సూపర్ వైజర్‌గా నియమించం బాబాగారి లీల.

ఈ ఉద్యోగంలో అందరికి శిక్షణ నిమిత్తము యు.కె. పంపిస్తున్నారు. కాని ఆరోగ్యరీత్యా నేను దీనికి వ్యతిరేకము. బాబాగారు అశక్తుడైన నన్ను ఈ ఉద్యోగంలో కూర్చోబెట్టారు. విదేశాలకు వెళ్ళే ఆసక్తి లేదని సర్వాంతర్యామి అయిన బాబాగారికి తెలుసు. సెయింట్ అగస్టీన్ మాటల్లో మనము చూడని దానిని నమ్మడమే విశ్వాసము. దానియొక్క ప్రతిఫలమా, నీవు నమ్మినది నీకు వస్తుంది. రెండు సంవత్సరాలు గడిచిపోయాయి. మోర్డీ అనే టెక్నికల్ అసిస్టెంట్ యూకే పంపబడ్డాడు. ఆ ఖాళీ స్థానంలో నాపేరు, బ్రిటీష్ వారైన స్మిత్‌గారు సిఫార్సు చేశారు.

మేజర్ ప్రీస్టులీ గవర్నమెంట్ నుంచి ఆర్డర్లు తీసుకొని **4** గురిని ట్రైనింగ్ నిమిత్తము యు.కె. పంపడానికి అనుమతి తీసుకొన్నారు. మా పాస్‌పోర్టులు కూడా వచ్చాయి. స్మిత్ గారు ఆనందములో నన్ను అభినందించబోగా నాకు ఇష్టం లేదని చెప్పాను. నాకు ఇష్టం లేకపోయినా మీరు నన్ను యు.కె. పంపించడానికి సిఫార్సు చేశారు. నేను వెళ్ళలేను అని చెప్పాను. నీవు నిధానంగా ఆలోచించుకో, ఇప్పుడు కారులో ఇంటికి వెళ్ళు అని చెప్పగా నేను **2** సంవత్సరాల క్రితమే నిర్ణయించుకొన్నాను అని చెప్పాను. నేను ఈ విధంగా చెప్పగా మనస్సుకు ఊరట లభించింది. కాని ఉద్యోగం పోతుందని భయము పట్టుకుంది. ఏదైనా బాబా గారు ఉన్నారనే ధైర్యము వుంది.

మరుసటిరోజు స్మిత్ గారి అధికారి అయిన మేజర్ ప్రీస్టులే గారికి నా అశక్తతను వెల్లడిస్తూ నాకు ఉద్యోగ హానిలేకుండా చూడమని చెప్పాను. అదంతా బాబాగారికి తెలసును. అంతావారే నడిపిస్తారని నా నమ్మకము.

మేజర్ ప్రీస్టులే గారికి చాలా కోపము వచ్చి, నీ సమర్థతను చూసి నీకు ఈ ట్రైనింగ్‌కి పంపిస్తున్నాను నీవు ఇలా చెయ్యడం క్రమశిక్షణ రాహిత్యం కింద వస్తుంది. మీరు ఇప్పుడు వెళ్ళకపోతే, వేరేచోట ఉద్యోగం చూసుకోండి అని రాసారు. నేను చాలా ఆనందపడ్డాను.

ఇంటికి వెళ్ళి బాబాగారి ఫోటోముందు ఏడుస్తూ కూర్చున్నాను. నా భార్య కమల, ఆమెకు బాబాగారంటే అమితమైన విశ్వాసము, ధృఢమైన భక్తి, ఆవిడవచ్చి, ఎందుకు భాధపడతారు, బాబాగారు ఉండగా భయమెందుకు అన్నది. ప్రీస్టులె గారి ఉత్తరం గురించి చెప్పగా ఆమె దృఢంగా బాబాగారు ఉండగా భయమెందుకు? ప్రీస్టులె ఎవరు అని ఆమె అంది. బాబాగారి దయకు ప్రీస్టులె తన ఉత్తర్వులు మార్చుకుంటారు అంది. అహ్మద్‌నగర్ డ్రిస్టిక్ట్ జడ్జీగారు ఇంగ్లీష్‌వారు.

బాబాగారి ప్రభావం వల్ల తన ఆర్డరుని చింపివేసి కొత్త ఆర్డరులో దొంగతనంగా ఇరికించబడిన ఇద్దరు భక్తులని విడిపించలేదా, బాబాగారు తలుచుకుంటే భూమి మీద ఏశక్తి ఆపలేదు అని అన్నది. నాభార్య మాటల్లో కొత్త ఉత్సాహం వచ్చింది. ఎందుకంటే, నా చనిపోయినబిడ్డని బ్రతికించారు మరియు గురువారముపూట భిక్షపాత్రలో వచ్చి భిక్ష తీసుకున్నారు. అదేవిధంగా మూగవాడైన మా అబ్బాయికి మాటలు ఇప్పించారు. ఆవిడ అంటే బాబా గారికి నాకంటె కూడా ఎక్కువ అభిమానము (నేను అనుమాన వ్యక్తిని)

కొత్త ఉత్సాహంతో నేను మరుసటి రోజు ఆఫీస్‌కి వెళ్ళగానే బంట్రోతు వచ్చి మీకు టెలిగ్రామ్ ఉందని చెప్పాడు. అందులో మేజర్ ప్రీస్టులె గారు రామస్వామికి రాసిన మొదటి ఉత్తరాన్ని ఉప సంహరించుకొంటున్నాను. నేను ఇప్పటికే విమానంలో బయలుదేరి వస్తున్నానని సారాంశం. నా భార్య నమ్మకము నిజమైంది. స్మిత్ గారు రాగానే ఆ ఉత్తరం అందించారు. ఇది చాలా ఆనందకరమైన విషయము అని అన్నారు. నిన్ను ఒప్పించడానికి వచ్చాను. నీవు ఒప్పుకోకపోతే నేను నిరాశకు లోను అవుతాను అని అన్నారు. స్మిత్ గారు రాగానే రామస్వామి ఎక్కడ అని అడిగారు. 6 అడుగుల ఎత్తులో స్పురద్రూపిలా వుంటారు. నేనే అని ఒణికిపోతూ చెప్పాను. నేను ఇక్కడకు ఎందుకు వచ్చాను, తెలుసునా అని అడగగా నాకు తెలియదు కాని, కొంతఅవగాహన ఉంది అని అన్నాను. వారికి కోపమువచ్చి నీకు ఈ విషయం తెలియనప్పుడు నీవు ఎలా ఊహించగవు అని అన్నారు. ఏదో తెలియని రహస్యమైన వింత జరిగింది, అందుకనే వచ్చాను అని అన్నారు.

ఈ రహస్యమైన వింత అని వినగానే ఇది బాబాగారు తప్పకుండా తనచర్య ప్రారంభించారు అని ఆలోచించాను. నేను రెండు సంవత్సరాలుగా మిమ్మల్ని పంపించడానికి ఎంతో కష్టపడ్డాను. నేను నీకు ఉత్తరం పంపిన వెంటనే ఆర్థిక శాఖ మంత్రిత్వ శాఖ వారి వద్దనుంచి 25% కోత విధించడమైనది కాబట్టి ముగ్గురికి అనుమతి మాత్రమే ఇవ్వడమైనది అని చెప్పారు. కాని ఉత్తర్వులు 4 గురికి పంపడానికి ఉత్తర్వులు ఉన్నాయి కాని ఇప్పుడు మాత్రము ముగ్గురిని మాత్రమే నేను పంపించగలను. అందువలన నిన్ను నేను ముట్టుకోవడం లేదు.

ఈ విషయమై నాకు ఏమి అర్థం కావటము లేదు అని అన్నారు.

అయ్యా జరిగిన వింత, నేను భగవంతున్ని ప్రారంభించడం వల్ల జరిగింది. అది జరగకపోవడమే ఒక వింత. అయ్యా, నాకు దిశనిర్దేశము చేసేది మీరుకాదు. నాకు దిశ నిర్దేశము చేసేవారు వేరే ఉన్నారు అని వినమంగ్రా అన్నాను. వెంటనే ప్రీస్టులే గారు వచ్చి నా భుజాన్ని పట్టుకొని నా కళ్ళలోకి చూస్తూ మిస్టర్ రామస్వామి ఇలా మాట్లాడటానికి నీకు ఎంత ధైర్యం అని అన్నారు.

అయ్యా బాబా గారి మీద గల ధృడ విశ్వాసము నన్ను ఇలా పలికించింది కాని అగౌరవము కాదు. అందువల్లే మీ కళ్ళల్లోకి చూసి మాట్లాడగలుగుతున్నాను అని చెప్పాను. ఇవి తరతరాలుగా నా రక్తంలో ప్రవహిస్తున్న విశ్వాసం అంకితభక్తి అని చెప్పాను.

అతను నా భుజం పట్టుకొని భగవంతుని మీద నాకు విశ్వాసం లేదా అని అన్నారు.

అయ్యా ఒక బ్రిటీష్ వాడిగా నా యొక్క విశ్వాసాన్ని అర్థం చేసుకులేదు. మీరు భగవంతుని మీద నమ్మకం వుంచుతారు. తరువాత వదిలేస్తారు. నా మనస్సు ఖాళీగా వుంటుంది. నేను అలా కాదు నేను మనసా వాచ కర్మణా, వారిని నమ్మినాను, అదే విధంగా వారు సర్వవేళలా నన్ను రక్షిస్తారు అని అన్నాను.

అకస్మాత్తుగా చల్లబడి ప్రీస్టులే గారు నా భుజం మీద చెయ్యి వేసి నీ నిజాయితిని మెచ్చుకుంటున్నాను. ప్రస్తుతానికి అంతా ఒకే అయినా ఈ రోజు నేను ఢిల్లీ వెళ్లి మినిస్టర్ గారిని కలిసి నలుగురికి పర్మిషన్ ఇవ్వమని ఆ కొత్త ఉత్తర్వులు ఉపసంహరించుకొనమని కోరతాను. అప్పుడు నీవు వెళ్లవలసి వుంటుంది అని అన్నారు.

అలాగే అయ్యా! మీరు ఈ విషయంలో కృతకృత్యులు అయితే మీ మీద ఎటువంటి ద్వేషం ఉండదు. భగవంతుడు మిమ్మల్ని ఆశీర్వదించుగాక అని అన్నాను.

అమితమైన విశ్వాసము వున్న వ్యక్తివి నువ్వు అని వీడ్కోలు చెప్పి వెళ్లిపోయారు. వారంటే నాకు ఎనలేని గౌరవము, కృతజ్ఞత కలిగాయి.

బాబా గారు ఈ సమస్యను ఎంత చక్కగా పరిష్కరించారు తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ప్రీస్టులే గారు ఢిల్లీ వెళ్ళగానే ఏదో అంతుచిక్కని వ్యాధితో చిక్కుకున్నారు. వెంటనే వారిని యుకెకి విమానంలో పంపించివేసారు. వారికి త్వరలోనే స్వస్థత చేకూరందని విని ఆనందించాము. అలాగే వారు యుకెలోని స్థిరపడి తమ కాంట్రాక్ట్‌ను కూడా రద్దు చేసుకున్నారు.

నావల్ ఆర్మమెంటు ఆఫీసర్ల కమిటీ నా పని యొక్క సమర్థతను చూసి నావల్ హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉండాలని సిఫార్సు చేసారు. మరియు శిక్షణ కూడా అవసరము లేదని చెప్పారు. ఒక పెద్ద తుఫాను లాంటిది బాబాగారి దయవలన ఉషోదయ కిరణాలలో మంచుకరిగినట్లు కరిగిపోయింది.

– బాబాగారి కీర్తి వర్ధిల్లు గాక – అందరికి వారి ఆశ్వీరాదము లభించుగాక.

# బాబాగారి దివ్యలీలలు – 11

## బాబాగారి భక్తి పరాధీనుడు

మనము సంపూర్ణమైన విశ్వాసము సాయినాథుని మీద వుంచితే వారు మనము ఎన్ని కష్టాలలో వున్న గట్టెక్కిస్తారు. మనతప్పులను మనము ధైర్యంగా ఎదుర్కొన్నప్పుడు చెప్పినప్పుడు పశ్చాత్తాపం పడినప్పుడు మనల్ని ఒక కవచంలా కాపాడుతారు.

ఆయుధాల ఫ్యాక్టరీలో కమారియాలో నేను ఎగ్జామినర్ ఇన్‌చార్జిగా వున్నప్పుడు ప్రతి విషయంలోను అతిసూక్ష్మమైన ప్రణాళిక మరియు నిబద్ధత కావాల్సి వుంటుంది. మేము ఇండియాలో తయారు చేస్తుండడం వలన, బ్రిటీష్ ఆర్మీ వారి వద్ద నుంచి బ్లూప్రింట్ మరియు అనుమతి తప్పనిసరి. అదిఒక షెడ్యూలు ప్రకారము తయారు చేయబడుతాయి. మాపై అధికారి లెఫ్టినెంట్ కమాండరు రోడ్నీటాడ్ గారు ఇంగ్లాండ్‌లో శిక్షణ పొంది వచ్చారు మరియు ఈ యొక్క విషయంలో నిష్ణానితులు. నేను వారి దగ్గర పనిచెయ్యడం నా అదృష్టంగా భావించాను. మొత్తము పని అంతా నాకు వదిలిపెట్టారు. ఎందుకంటే నా మీద అంత నమ్మకం. నేను షెడ్యూల్ ప్రకారం కొన్ని గేజులు కావాలని లిస్ట్ తయారు చేశాను. ఎందుకంటే అవి ప్రత్యేకమైన స్టీలుతో తయారు చేయబడతాయి. అవి ఇంగ్లాండ్‌లోనే తయారుచేయబడుతాయి ఎందుకంటే అంత పరిజ్ఞానము మనకులేదు. నా లిస్టు ఎవ్వరూ తనిఖీ చేయలేదు. అందులో తప్పులు కనిపెట్టకుండానే పై వాళ్ళు ఆ లిస్టు ఆమోదించారు.

ఎవ్వరూ ఆతప్పును కనిపెట్టలేదు. నేను నిద్రలేని రాత్రులు గడిపాను. నా తప్పువల్ల కొన్ని లక్షల రూపాయలు నష్టం గవర్నమెంట్‌కి వస్తుంది. ఈ తప్పిదం మా పై నేవల్ ఆపీసర్లు వచ్చాక తెలిసింది వారు రికార్డులు తిరగేసి అన్ని గేజులు అనవసరంగా ఆర్డరు ఇచ్చి గవర్నమెంట్‌కి లక్షల్లో నష్టం వచ్చిందని నాపై ఆఫీసర్‌తో అన్నారు. నా నిర్లక్ష్యంవల్ల ఆ నష్టం వచ్చిందని తేల్చారు. మా ఆఫీసరు ఏమి చెప్పలేకపోయారు.

పక్కగదిలో వుండి అన్నివింటున్నా నాకు మతిపోయింది. నేను చేసిన తప్పుకు నన్ను టార్గెట్ చేయకుండా మాపై అధికారిని అంటున్నారు. (బాబాగారిని తలుచుకొన్నాను నేను) ధైర్యం నిజాయితీ అనేది నిత్యం వుండాలి గాని సమయం వచ్చినప్పుడు కాదు. నేను ధైర్యంకూడ దీసుకొని తలుపుతట్టి లోపలకు వారి పర్మీషన్‌తో వెళ్ళాను. అసహనంగా కోపంతో నేవల్ ఆఫీసర్ ఏమికావాలని అడిగారు. అసహనంగా ఏంటి చెప్పు అని అన్నారు. ఆ తప్పంతా నాదేనని చెప్పాను. ఆఫీసరు బాధ్యత ఏమిలేదని చెప్పాను.

ఆయన క్షణకాలము నిశ్చేష్టుడయ్యి ఇక్కడ ఆఫీస్ నడుపుతున్నది, రోడ్నీయా లేక నువ్వా అని అడిగారు. అయ్య, మీరు నామీద నమ్మకంతో ఈ పని నామీద పెట్టారు. ఇట్లాంటి తప్పు నావల్ల జరిగినందుకు మొదటిసారి పశ్చతాపపడుతున్నాను అని చెప్పాను.

ఇదంతా విని, ఆ ఆఫీసరు యొక్క మానసిక పరిస్థితి మారిపోయింది అనుహ్యామైన పరిణామాలకు నిరుత్తరుడై కుర్చి లాక్కొని నన్ను కూర్చోమన్నారు.

ఈ పరిస్థితికి నువ్వు మూల కారణమని ఒప్పుకుంటున్నావా? ఎలా జరిగిందో చెప్పు అని అన్నారు. అంతా నా అజ్ఞానం అని చెప్పాను. నేను నా తప్పుకు క్షమాపణలు కోరడంలేదు అని నేను ఎంత వెధవనో నాకు తెలిసింది. నేను పూర్తి విశ్వాసంతోను, నమ్మకంతోను పనిచేశాను కాని తప్పు జరిగింది. ఇటువంటి నేరపూరితమైన తప్పుకు తగిన శిక్ష విధించండి అని వేడుకొన్నాను.

కాసేపు నిశ్శబ్ధం రాజ్యమేలింది. ఒకే రామస్వామి జరిగిన తప్పు జరిగిపోయింది. నిన్ను ఏమిచెయ్యాలో నాకు తెలియదు, కాని తప్పును చాలా నిజాయితీగా ఒప్పుకున్నారు. అటువంటిది నిష్పక్షపాతంతో ఒప్పుకున్నారు. ఈ యొక్క నిర్భయత్వం నాకు నచ్చింది. నేను కుర్రవయస్సులో చాలా తప్పులు చేశాను. మా బాస్ నా వైపు తిరిగి ఇప్పుడు మనము చెయ్యగలిగేది ఏమి లేదు. అంతే మరిచిపోవడం తప్ప. ప్రభుత్వానికి కొన్ని లక్షల నష్టం పెద్ద లెక్కలోనిది కాదు. నేను ఈ నష్టాన్ని, రద్దుచేయమని గవర్నమెంట్ వారికి రాస్తాను అని అన్నారు. రామస్వామిగారు మీరు వెళ్ళవచ్చు, చాలా కృతజ్ఞులు అని ముగించారు.

నా కళ్ళ వెంబడి నీళ్ళు సుడులు తిరిగాయి. ఆఖరి నిమిషంలో బాబాగారు నా పరిస్థితిని చక్కదిద్దారు. నా యొక్క ఉద్యోగనీతిని నిలబెట్టారు.

– బాబాగారి కీర్తి వర్ధిల్లుగాక – అందరికి జయము లభించుగాక.

# బాబాగారి దివ్యలీలలు - 12

ఒక శ్వాస ఒకరిని తయారు చేస్తుంది
ఎందుకంటే ఒక శ్వాస తయారుచేయబడుతుంది
- గోల్డ్‌స్మిత్

లెఫ్టినెంట్ కమాండర్ లూడ్ మరియు నేను చేసిన తప్పులను, మేం ఇద్దరం చేసిన తప్పులను నేను ఒక్కడినే ఎలా ఒప్పుకున్నాను అనే విషయంలో కమెండర్ రావు గారి యొక్క ప్రశంసలు ఇద్దరము ఎలా పొందామో ఇంతకు ముందు వివరించాను. మాబాస్, తనరూముకి పిలిచి, తన తప్పును నేను అలా మీదవేసుకున్నందుకు బాధపడ్డాడు. కాని అది నా నిజాయితికి ఋజువు అని చెప్పాను. కాని నన్ను పిలిపించిన కారణం ఏమిటంటే రావుగారు ప్రమోషన్‌మీద తన స్టాఫ్‌గా తీసుకోవాలని నిర్ణయించుకొన్నారని చెస్తారు. తనకు ఇష్టమైతేనే. నాకు తెలియకుండా చెయ్యలేనని అని అన్నారు. ఎందుకంటే యు.కె. వెళ్ళడానికి నేను నిరాకరించాను. అలాగే ప్రమోషన్ మీద వేరేచోటుకి వెళ్ళడానికి కూడ నిరాకరించాను అందువల్ల వీరు నన్ను సంప్రదించారు.

ఇంతకుముందు కమెండర్ రావు గారు నేను పనిచేసే యూనిట్‌కి వచ్చారు. మరుసటిరోజు వెళ్ళుతుండగా కూడా నాప్రమోషన్ గురించి మాట్లాడలేదు. మరుసటిరోజు ఉదయము నా గుమ్మం ముందు చప్పుడు కాగా, నేను వెళ్ళే సరికి ఆరడుగుల మనిషి నేవీ యూనిఫాంలో వారి పదవికి గుర్తుగా ర్యాంక్ చిహ్నాలతో మా గమ్మము ముందు నిల్చుని వున్నారు. అది **1956** సంవత్సరము వారిని లోపలికి ఆహ్వానించి కాఫీ ఇచ్చాను. నేను, వారు బాబాగారు భిక్షపాత్రలో ఉన్న ఫొటోముందు నుంచున్నాము. (భిక్షపాత్రలో బాబాగారు నాబిడ్డను బ్రతికించారు.) తను తన స్వంత విషయాలమీద సలహా గురించి వచ్చానని చెప్పారు. నేను స్కూటరు లేకుండా ఎలా వున్నానని మిలటరీ కోటాలో స్కూటరు మరియు లోను ఇప్పిస్తానని అన్నారు. అప్పటికీ **1950**లో నేను గౌరవనీయమైన స్థితిలో వున్నాను. బాబాగారు ఇవ్వదలుచుకుంటే ఏరూపములోనైనా ఇస్తారు అని అనిపించింది. ఇది బాబాగారు పెట్టిన పరీక్ష కాదుకదా అని అనిపించింది. నేను ఇలా సాధారణ జీవితానికి అలవాటు పడ్డానని చెప్పాను. నడిచివెళతానని చెప్పాను. కలకత్తాలోని కొసిపూర్‌లోని నావల్ ఆర్నమెంట్‌లో ప్రమోషన్ మీద సీనియర్ ఇన్‌స్పెక్టర్‌గా తీసుకోవాలని చెప్పారు. ఒక పెద్ద ఆఫీసర్ నాలాంటి చిన్న వాడి వద్దకు వచ్చి, ఒక గొప్ప అవకాశము ఇవ్వడము బాబాగారి దయ కాక మరేమిటి. ఇది విని నా కళ్ళ వెంబడి నీళ్ళు వచ్చాయి. నేను స్వతహాగా స్త్రీ స్వభావము కలవాడిని.

ఆ ఆఫీసర్ నావంక చూసి, క్షమించండి రామస్వామిగారు అని అన్నారు. మీరు ప్రమోషన్ వద్దంటున్నారు. అదేమిలేదండి, నాకు ప్రమోషన్ కాని, ఏ విషయములో కాని, నాకు ఏమి కావాలో తెలియదు. బాబాగారు నాకు ఏమికావాలో అది ఇస్తారు అని చెప్పాను. నాకు ప్రమోషన్ ఇచ్చి మీకు చెడ్డపేరు తెచ్చుకోవద్దు. ఎవరికో వచ్చే పదవిని నా గురించి పోగొట్టవద్దు అని చెప్పాను. బాబాగారు నాకు అంతరాత్మగా చెప్పారు. ఇది బాబాగారు పెట్టిన పరీక్ష కాదు కదా అని అనిపించింది. కలకత్తా నాకు వద్దు. ప్రమోషన్ ఇచ్చినా ఇవ్వకపోయినా అని అనుకొన్నాను.

నేను ఎందుకుచెబుతున్నానంటే కలకత్తాలో ఇల్లు దొరకడం కష్టం. ముందు నీకు ఒక బంగళా చూస్తాను దయచేసి, ఈ సామాను ఇక్కడ వదిలిపెట్టి కలకత్తా నాతో రా అని చెప్పారు. బాబాగారి మీద సంపూర్ణ విశ్వాసం వుంది. వారు నాకు కావలసింది, రావలసింది ఇస్తారు. కావలసినది అల్లా సహనము నాకు ఉన్నా దానితో తృప్తిగా వుంది అని చెప్పాను.

నా చేతులు పట్టుకొని నాకు చాలా ఆనందంగా, తృప్తిగా వుంది అని ఆ ఆఫీసరు అన్నారు. నువ్వు చెప్పింది సరైనది అది బాబాగారికి వదిలిపెడదాము. నువ్వు ఎలాంటి వాడివో నాకు తెలుసును. నా తప్పు నాకు తెలిసింది. నీకు జీవితం మీద వున్న ధోరణి తెలిసింది అని అన్నారు. తనలోని ఉప్పొంగి వస్తున్న బాధను అణుచుకుంటూ నీలాగా నేను కూడా తృప్తిగా వుండాలని అనుకుంటున్నాను. కాని నా జీవితము చాలా దుర్భరంగా వుంది అని అన్నారు.

మా ఇద్దరి మధ్య అంతరాలు అంటే హోదా కాని సామాజిక దూరాలు మరిచిపోయి అతన్ని కౌగిలించుకొన్నాను. (వారు తంజావూరు రాజు వంశస్థులు). ఒక సోదరుణ్ణి కౌగిలించుకున్నట్లు వారిని హత్తుకున్నాను. వారికి ఆస్తి, అంతస్తు అన్ని వున్నాయి కాని జీవితంలో ఆనందము దూరమయ్యింది. అతను తన ఇంట్లోని భార్యతో విడాకుల విషయంలో కోర్టులో వాజ్యం జరుగుతుందని మరియు పై అధికారులు అతన్ని ఇబ్బంది పెడుతున్నారని విన్నాను. బాబాగారి ఆశీర్వదము వల్ల నాకు అటువంటి జీవితము కాక సంతృప్తికరమైన జీవితము దొరికింది. నేను చాలా ధైర్యంగా వారితో అయ్యా ఈ రోజు నుంచి బాబాగారు మీ జీవితంలో ప్రవేశించారు. అందువల్ల మీ బాధలు తొలగిపోతాయి. వారిమీద విశ్వాసం వుంచండి అని అన్నాను. అంతా మంచి జరుగుతుందని చెప్పాను. నేను పెద్దవాడిని అవడం వలన వారిని హృదయపూర్వకంగా ఆశీర్వదించాను. అతను కోలుకొని తృప్తితో తను త్వరలోనే నేవీని వదిలిపెట్టి వెళ్ళిపోతానని అందుకనే ప్రమోషన్ ఇద్దామని అనుకొన్నానని చెప్పారు. బాబాగారు తనని చూసుకొంటారు కాబట్టి వారికి ఏవిధమైన సందేహం లేదు. బాబాగారిని మనస్సులోనే ప్రార్థించాను, ఎందుకంటే అటువంటి గొప్పవ్యక్తిని నాకు పరిచయం చేసినందుకు. అతను వెళ్ళిపోతూ, నీకు సర్వీసులో ఏమైన సమస్యలు వుంటే చెప్పు. సంకోచపడకుండా – నేను తప్పకతీరుస్తాను అని అన్నారు. ఒకవేళ సర్వీసు పొడిగించలేకపోయినా సరే – నన్ను సంప్రదించు అని అన్నారు.

బాబాగారి ఆశీస్సులతో రావుగారి జీవితం ఆనందమైంది. అతను మహారాష్ట్ర అమ్మాయిని పెళ్ళి చేసుకున్నారు. ఓర్లికాన్స్ అనే స్వీడన్ కంపెనీలో టెక్నికల్ అడ్వాయిజర్‌గా అయిదు అంకెల జీతంతో స్థిరపడ్డారు. ప్రమోషన్ అనుకోకుండా వచ్చింది. అలాగే నా సర్వీసు కూడా **5** సంవత్సరాలు పొడిగించబడింది.

నేను చేసిందిల్లా శ్రమపడడం మరియు ఫలితం గురించే ఎదురుచూడడం – భగవంతున్ని ఎప్పుడు నేను హృదయంతో ప్రార్థిస్తు వస్తున్నాను.

– బాబాగారి కీర్తి వర్ధిల్లుగాక – వారిదయ అందరిమీద వుండుగాక

## బాబాగారి దివ్యలీలలు - 13

అత్యవసర సమయంలో భక్తునికి, బాబాగారు ముందస్తు బెయిలు ఎలా మంజూరు చేసారో చూడండి.

ఈ సన్నివేశము 1957 - 58 మధ్య చలికాలంలో జరిగింది. నా మిత్రుడు A.K. కొయిలేకర్ వయస్సు 40 సంవత్సరాలు. నాతో పాటు కమోరియాలోని జబల్‌పూర్‌లోని ఆయుధఫ్యాక్టరీలో ఫోర్‌మేన్‌గా పనిచేస్తున్నారు. అతను పునాకి చెందిన జీవిత బ్రాహ్మణుడు మరియు అతని జీవిత లక్ష్యము తండ్రికి సేవచేయడమే. ఎవరిమీద వదిలిపెట్టే ఉద్దేశము లేదు. వారి పైఅధికారి ముక్కోపి అయిన లెప్టినెంట్‌కల్నల్ ఆయనను 18 నెలలు శిక్షణ నిమిత్తము పూనెలోని కిర్కికి వెళ్ళమన్నారు.

ఇది అతని నెత్తిమీద పిడిగులా పడింది. ఎందుకంటే ఈ ట్రైనింగుకి వెళ్ళకపోతే, తన ప్రమోషన్ ఆగిపోతుంది మరల తండ్రికి దూరంగా ఉండడంలాంటి సంధిగ్ధంలోపడ్డాడు. అందువలన తండ్రిని అటుఇటు తిప్పడం కుదరదు. అందువలన తన పై అధికారులకు తనను కారుణ్యా కారాణాలతో కిర్కి బదిలీ చెయ్యమని చెప్పాడు. నా సలహా మరియు ఓదార్పు గురించి వచ్చాడు. ఎందుకంటే నా కష్టకాలంలో బాబాగారు నన్ను ఎలా రక్షించారో అతనికి తెలుసు. బాబాగారి ప్రేరణవల్ల వచ్చాడని తెలసు. మనము మనసారా బాబాగారిని ప్రార్థిస్తే వారే మనకు రక్షణ ఇచ్చేస్తారు. అందువలన బాబా గారిని ప్రార్థించమని చెప్పాను. మరియు వారు దత్తావతారులు.

వారి కుటుంబసభ్యులు అందరూ దత్తుణ్ణి ప్రార్థిస్తారు. అందువలన ఇతను బాబా గారిని ప్రార్థించసాగాడు. కోయిలేకర్ విషయంలో ఏమి అడ్డంకాలు వండవని నా అంతరాత్మ చెబుతుంది. ఎందుకంటే బాబాగారి దయవల్ల నేను అనుకోని ఎన్నో సంఘటనలు ఎదుర్కొన్నాను. అనుకోనివి, ఆశ వదిలిపెట్టిన సంఘటనలు వారిదయవల్ల జరిగాయి. అంతేశుభ మీ చివర్లో జరిగింది. నా మిత్రుడు ఒకవారము తరువాత దిగాలుతో వచ్చి తన అప్పీలు కాన్సిల్ అయిందని ట్రైనింగ్‌కి వెళ్ళాలని చెప్పాడు. టి.ఎ. తీసుకొని వెంటనే వెళ్ళమని ఆఫీసర్ చెప్పారు. బాబాగారు ఏమి చెయ్యలేదని నిస్పృహచెందాడు. నేను నిస్పృహ చెందవద్దని బాబాగారు ఆశలు అన్ని వదిలివేశాక ఆఖరినిమిషంలో సహాయం చేస్తారని చెప్పాను. అతడు ఆశతో ఇంటికి వెళ్ళిపోయాడు.

రెండువారాల తరువాత పని ఒత్తిడిలో నేను ఈసంఘటన మర్చిపోయాను. నేను కోయిలేకర్ ఆఫీసుకు ఫోన్ చెయ్యగా, అతను క్షమాపణలు చెబుతూ, నన్ను కలుసుకోవడానికి వస్తానని చెప్పాడు. అర్జంటు పనిమీద నన్ను కలవలేక పోయానని క్షమాపణ కోరాడు.

వారు చెప్పిన గడువులోగా అతను T.A. డబ్బులు తీసుకొని మొత్తము కుటుంబంతో షిర్డీ బయలుదేరడానికి సిద్ధమవగా ముందు రోజు సాయంత్రము వారి ఆఫీసు నుంచి అతని ఆర్డరు రద్దుచేస్తూ ఉత్తరం వచ్చింది. బాబాగారి కృపకు ఆయనకు మాటలు రాలేదు. అసలైన సంఘటన ఒకరోజు ఉదయం 11.00 కి కుయిలేకర్ భోజనానికి కూర్చుండగా ఒక ఫకీరు బిక్షకు వచ్చి గుమ్మం ముందు నిలుచున్నాడు. వారికి నాణెములు ఇవ్వగా, వద్దు అన్నం పెట్టమనగా వండిన

ఆహారము వెంటనే వారికి ఇచ్చారు. ఆ సాధువు ఒకవిభూది పాకెట్ ఇచ్చి, దత్తుడి ముందు పెట్టి హారతి అయ్యాక దీనిని తెరవమని చెప్పాడు. వారు హారతి అయ్యాక ఆ పాకెట్ ఇప్పగా 5 చిన్నశంఖాలు పడి వారిని ఆశ్చర్యానికి గురిచేశాయి. కోయిలేకర్ వీధిలోనికి చూడగా ఆ ఫకీరు కనబడలేదు. అది బాబావారు తప్ప వేరే వారు కాదని వారికి అర్ధమయింది. ఆ అయిదురోజులు శంఖువులు, పూజలో పెట్టుకొని పూజించ సాగారు.

– బాబాగారి కీర్తి వర్ధిల్లు గాక – వారి దయ అందరిమీద వుండుగాక

# బాబాగారి దివ్యలీలలు - 14

బాబాగారికి ప్రకృతిమీద ఆధిపత్యము

"ఒక పరిమితి దాటి నీకు పరీక్షపెట్టను"

బైబిల్

నాకు ఆరోగ్యము సరిగా ఉండదు. ఇది ఒక రకంగా మంచిది అయ్యింది ఎందుకంటే, నేను ఎప్పుడు వారిని స్మరించుకొని నా ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నాను. చలి, ఎండ కూడా భరించలేను. అందువలన అతిశీతల మరియు వేడి ప్రవేశంలో ఈ కారణంగా పని చెయ్యడానికి ప్రమోషన్ కూడా వదులుకొన్నాను. నేను యూకే వెళ్ళలేదు. ఫిబ్రవరి/1955 జబలపూర్ ప్రమోషన్‌మీద బదలీ చేశారు.

ఈసారి అందరి అంచనాల ప్రకారము, జబలపూర్ వెళ్ళడానికి నిశ్చయించుకోలేదు. తర్వాత ఆలోచించి తీర్మానించుకొన్నాను. ఇది నామంచి కొరకే బాబాగారు చేసారని నాకు తెలుసు. మా నేవీ హెడ్ క్వార్టర్స్ నుంచి టెలిగ్రాములు వచ్చాయి. వెంటనే వెళ్లి జాయిన్ అవ్వాలని లేకపోతే తీవ్ర పరిణామాలు వస్తాయని, కాని నేను నిశ్చింతగా వున్నాను. మా ఆఫీసులో దాస్‌బాబు అనే బెంగాలీ గుమస్తా వున్నారు. అతను నేను మాట్లాడుకోవడం తక్కువ. అతను ఒక రోజు అది ఏప్రిల్ నెల, నా దగ్గరకు వచ్చి, దేవుడిమీద నమ్మకం ఎందుకు, మీరు ప్రమోషన్ తీసుకొని ఎందుకు వెళ్ళకూడదు అని అన్నారు. అది నా హృదయము మీద బాగా పనిచేసింది.

తేమలోవున్నా, చెత్తలో వున్నా పెద్ద చెట్టు వేళ్ళు రాళ్లని కూడా చీల్చుకొని వేళ్ళు వస్తాయి. అవే రాళ్ళు గునపానికి సుత్తికి లొంగవు. బాబాగారు చెప్పినట్లే అనుకొన్నాను. నా మిత్రుల ఊహలకు, కుట్రలకు భిన్నంగా నేను, మే 2న జబల్‌పూర్ బయలుదేరాను. అది మూడునెలలుగా నాగురించి మా పై అధికారులు ఖాళీగా పెట్టారు. బాబాగారు తలుచుకుంటే కానిది ఏముంది. భూమి మీద ఏశక్తి మనల్ని ఆపలేదు.

మరుసటిరోజు మధ్యాహ్నం రాయపూర్ బయలుదేరాను. మంచి ఎండా కాలము నా నిర్ణయానికి నేను బాధపడ్డాను. భక్తపరాధీనుడైనా, బాబాగారి ఆజ్ఞ పాటించనందుకు శిక్షపడింది, అనుకున్నాను. సాయంత్రము 4 గంటలకు మంచి ఎండలో గోండియా చేసుకొన్నాను. 6 గంటలకు, నేను నిస్సత్తువుగా జబల్‌పూర్ వెళ్ళి నేరోగేజు ట్రెయిన్‌లో కూర్చున్నాను. నేను బాబాగారిని ప్రార్థిస్తూ కూర్చున్నాను. నా ఆశ్చర్యానికి అంతులేకుండా పోయింది, ఎందుకంటే ఒకసారిగా ఆకాశం మబ్బులతో నిండి, వర్షంపడి, వాతావరణం చల్లబడింది. నామనస్సుకు, ఎయిర్‌కండీషన్‌లో ఉన్నట్లు చల్లగా తగిలింది. నా తలని కిటికీలోనుంచి బైటికి పెట్టి ద్వారకామాయిలాగా చల్లని వర్షపు జల్లులు ఆస్వాదించసాగాను. ఫస్టుక్లాసులో ప్రక్కన కూర్చున్న ప్రయాణికుడిని ఏవూరు అనిఅడగగా, 20 ఏళ్ళ బట్టి ఇక్కడ వ్యాపారం చేసుకుంటున్నానని చెప్పాడు. మే నెలలో ఇక్కడ ఎప్పుడైనా వర్షం కురిసిందా అని అడగగా, నా ఇరవై వేళ్ళలో ఎప్పుడూ చూడలేదని చెప్పాడు. ఇది బాబాగారి అనుగ్రహము కాకా మరి ఏమై ఉంటుందని అని అనుకొన్నాను. (నాది ఆడవారి మనస్తత్వము).

జులై, మే నెలలో ఎండలు ఎక్కువ. నేను సముద్రపు ఒడ్డు నుంచి వచ్చినవాడిని. అది **1960**, చాలా ఎండగా వుంది. నాకు శస్త్రచికిత్స జరిగిన తరువాత, ఎండలు తట్టుకోవడం కష్టంగా వుంది. అంతకుముందు ప్రతి సంవత్సరము సెలవులలో బయటకు వెళ్ళే వాడిని కాని ఈసారి పని ఒత్తిడివల్ల కుదరలేదు. నాకు చాలా తాత్కాలికంగా ఒక ఇల్లు ఇచ్చారు. అక్కడ మరుగుదొడ్డి బయటవుంటుంది. ఆరోజు వేడి చాలా ఎక్కువగా వుంది. ఎయిర్‌కండిషన్ ఆఫీసులోంచి బయటకు చూస్తూ, ఆ ఎండ వేడికి భయపడి లోపలే వుండిపోయాను.

నేను సందిగ్ధ అవస్థలో వున్నప్పుడు ఎప్పుడు, బాబాగారిని ప్రార్థిస్తాను. అలానే ఈసారికూడా బాబాగారినే ప్రార్థించాను. అకస్మాత్తుగా ఆకాశం మేఘావృతం అయి వాతావారణం చల్లబడిపోయింది. నేను బయటకు వచ్చి, ఆ వర్షపు జల్లుల్లో తడిసిపోయాను. బాబాగారు తన భక్తులను కరుణతో ఎప్పుడు రక్షిస్తాడనడానికి ఇది ఒక ఉదాహరణ.

– బాబాగారి కీర్తి వర్ధిల్లు గాక – వారి దయ అందరిమీద వుండుగాక

## బాబాగారి దివ్యలీలలు - 15

నాలానే మీరుకూడా బాబాగారిని నమ్మితే
వారు ఈసృష్టికి మూలకారకుడు అని విశ్వసిస్తారు.
- మెహర్ బాబా

ఈక్రింది సంఘటనతో, మెహర్‌బాబా, బాబా గురించి చెప్పిన మాటలు మరింత ధ్రువపడతాయి. సృష్టించేది, నడిపించేది, కర్త, కర్మ అంతా ఆయనే. ఈ మధ్య అణు సంబంధమైన సైన్సులో కూడా, ఒక ఆలోచనద్వారా ఈ సృష్టి అంతా సక్రమముగా సృష్టించబడుతుందని ధృవపరిచింది. బైబిల్‌లో కూడా ఇలాగే వుంది. కాంతిరావాలి అనగానే కాంతి వచ్చింది. స్వయం సంకల్ప సమసిద్ధి అని ఉపనిషత్తులో వుంది. అంటే భగవంతుని ఆదేశాల ప్రకారాము మన సృష్టి జరుగుతుంది. బాబాగారు సజీవులుగా వున్నప్పుడు మరల సమాధి తరువాత కూడా చాలా ఉ దంతాలు చూపించారు. వారికి పంచభూతాల మీద ఆధిపత్యం వుంది.

మా పెద్దబ్బాయి సత్యనారాయణసాయి మధ్యప్రదేశ్ రేవాలో, **APS**, యునివర్సిటిలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. వారి వివాహము **1981** - ఏప్రిల్ **5**న ఒరిస్సాలోని రాయగడలో జరిగింది. ఆ నెల **7**న మా కుటుంబ సభ్యులతో పెళ్ళయ్యాక, రేవాకి, రాయిగడ మీదగా ఉదయము ప్యాసింజర్‌లో వాల్తేరు నుంచి బయలుదేరాము.

ప్యాసింజర్ ట్రెయిన్‌లో ప్రయాణం ఎంతకష్టమో తెలిసి వచ్చింది. సాధారణంగా తెలిసినవారు ఎవ్వరు ఆ ప్యాసింజర్‌లో ప్రయాణం చెయ్యరు. అది ఒక గిరిజన ప్రాంతము గుండా వెలుతుంది. అక్కడవున్న గిరిజనులకు తమ ఉత్పత్తులను బయట ప్రాంతాలకు తీసుకువెళ్లడానికి, దళారులు లేకుండా గిరిజనులు తామే నేరుగా ఉత్పత్తులను అమ్ముకుంటారు.

అది ఎండాకాలము వలన ఎక్కడ చూసినా మామిడికాయలు, పనసకాయలు కనబడ్డాయి. ట్రెయిన్ ఆగిన ప్రతిచోట వాళ్ళు చాలా బరువులను తీసుకొనివచ్చి, గుమ్మంలోంచి కిటికిలోంచి లోపలకు వేసేస్తున్నారు. రైల్వేవాళ్ళు ఎవ్వరూ ఆపటంలేదు అందువలన కపార్టుమెంట్ మొత్తము, కిక్కిరిసిపోయివుంది. నేను బాత్‌రూమ్ వెళ్ళడానికి కూడా స్థలము లేదు. **12** గంటలు నరకయాతన, అనుభవిస్తూ రాయపూర్ చేరేదాకా ప్రయాణము చేస్తున్నాము.

అకస్మాత్తుగా, తెలియని విధంగా కపార్టుమెంట్ అంతా పొగలుతో నిండివుంది. నాభార్య మరియు చిన్నకొడుకు పైకిచూస్తూ పైనవున్న ఫ్యాన్ నుంచి పొగవస్తుందని చెప్పారు. అక్కడ షార్టు సర్క్యూట్ రావడంవల్ల పొగవస్తుంది. ముందు చాలా ప్రమాదము అని భావించి మా అబ్బాయి సత్యనారాయణ చెయిన్ లాగాడు కాని ట్రెయిన్ ఆగలేదు. మేము భయపడ్డాము. ఇటువంటి విపత్కర పరిస్థితులలో కూడా ఆ గిరిజనులు, బొమ్మల్లాగ కూర్చున్నారు. వారిలో అణుమాత్రమైన భయము, ఆందోళన లేదు. బాబాగారు చెప్పినట్లు భారం నాపై పడవేయండి నేను చూసుకుంటాను అని అన్నారు. అలాగే వారి భారము దేవుడి మీద వేసారు. వారిని చూసి

నాకు నాకు చాలా సిగ్గు అనిపించింది. ఎందుకంటే వారి నమ్మకం ముందు నేను ఓడిపాయాను.

ఒక స్టేషనులో ట్రెయిన్ ఆగినప్పుడు గార్డు అటువైపు వెలుతుండగా, వారికి ఆప్రమాదము గురించి చెప్పగా చాలా నిర్లక్ష్యంగా, పోతేపోని అని జవాబిచ్చారు. వాడు త్రాగిన మత్తులో వున్నాడు. భగవంతుణ్ణి ప్రార్థించడం తప్ప మాకు గత్యంతరం లేదు డా॥ అలెక్సిస్ కారెల్ చెప్పినట్లుగా అణువును మించినది, భగవంతుని యొక్క ప్రార్థన.

అది మనస్ఫూర్తిగా చేస్తే ఈయొక్క ప్రపంచాన్ని నడిపించే డైనమోకి మీకు అనుసంధానం కుదురుతుంది.

భక్తపరాధీనుడైన బాబా మనల్ని ఆఖరి క్షణంలో రక్షించడానికి వచ్చారు. అకస్మాత్తుగా ఆ వాతావరణం చల్లబడి వర్షం కురవసాగింది. దానితో మా కపార్ట్‌మెంట్ ఒక్కసారి చల్లబడిపోయింది, కపార్ట్‌మెంట్ సగం నీళ్ళతో నిండింది, దీనితో, ఆ యొక్క పొగ తీవ్రత తగ్గిపోవడమే కాగ, ఆ ప్రమాదం కూడా తగ్గిపోయింది.

– బాబాగారి కీర్తి వర్ధిల్లు గాక – అందరికి జయము కలుగుగాక.

## బాబాగారి దివ్యలీలలు - 16

### నేను మొదటిసారి షిర్డీ వెళ్ళినప్పుడు జరిగిన బాబాగారి లీల

**1955**లో నాకు **18** వారాల శిక్షణ నిమిత్తము కిర్కిలోని ఆయుధ ఫ్యాక్టరీకి పంపించారు అప్పుడు నేను విశాఖపట్నంలో రీడింగ్ ఎగ్జామినర్‌గా పనిచేస్తున్నాను. బాబాగారి దయవలన నాకు తల బిరుసు ఉన్న, మా వాళ్ళు సర్దుకుపోతున్నారు. మమ్మల్ని ఇద్దరిని గెస్టు అభ్యర్థులుగా నేవీ నుంచి పంపించారు. అందువలన నాకు తరువాత ఏమి బలవంతం చెయ్యలేదు.

పూనేలోని కిర్కి షిర్డీకి దగ్గరగా వుంటుంది. అందువలన శిక్షణలో బాబాగారి ప్రమేయం వుందని ఆలోచించాను. ఆయనఅంటే బాబాగారు **1942**లో నా జీవితంలో ప్రవేశించినప్పటినుండి నేను షిర్డీకి వెళ్ళలేదు. నరసింహస్వామి చెప్పినట్లు మనము ఏమిచేస్తున్నా బాబాగారు మనతోనే వుంటారు. అది **1944,** మార్చిలో బిక్షపాత్రలో వచ్చి మా బిడ్డను రక్షించి తన యొక్క ఉదారత్వాన్ని సర్వవ్యాపకతను చాటుకొన్నారు.

నేను షిర్డీ వెళ్ళే విషయం వారిచేతులోనే వుంది మనము నిమిత్తమాత్రులము. షిర్డీకి వెళ్ళేందుకు నేను కొంత డబ్బులు దాచాను. నా ప్రమేయం లేకుండానే వారు నన్ను షిర్డీ తీసుకెళ్తున్నారు. మా తర్వాత ఎవ్వరిని ట్రైనింగ్ నిమిత్తము పూనె పంపలేదు. ఇది నా మనస్సులోకి రాగానే, నేను పూనె వెళ్ళడానికి సమ్మతించాను. నేను షిర్డీకి వెళ్ళాలనే ఉత్సాహం మా ఆఫీసరుకు కోపం తెప్పించింది. చాలా బ్రాంచీల నుంచి, తెలివైనవారు శిక్షణనిమిత్తము వచ్చారు. దీపావళికి వచ్చే రెండు రోజుల సెలవులలో షిర్డీ వెళ్ళాలని నిర్ణయించుకొన్నాను, నామిత్రులు అందరికి బాబాగారి గురించి చెప్పాను. శ్రీసోను మరియు శ్రీ చౌదరి వీరు కాన్పురు మరియు కట్నీ నుంచి వచ్చారు. వారు నేను చెప్పేది నిజమా అని అడిగారు. ఒకరికి ప్రేమించిన అమ్మాయితో పెళ్ళి కావాలని, ఇంకొకరు భార్య సుఖ ప్రసవం కావాలని కోరుకున్నారు. వారి కోరికలు నెరవేరుతాయని నేను హామీ ఇచ్చాను. తిరుగు ప్రయాణంలో మంచి శుభవార్తవింటారని చెప్పాను. మేము ముగ్గురము **1955** సం॥ దీపావళి రోజున రాత్రి షిర్డీ చేరినాము.

షిర్డీ అంతా భక్తులతో కిటకిటలాడిపోతుంది. కొంతమంది రోడ్డు మీద పడుకున్నారు. అప్పట్లో ఇన్ని సత్రాలు లాడ్జీలు లేవు. నేను పాలక వర్గం వద్దకు వెళ్ళి నేను వైజాగ్‌కి చెందిన దుర్గయ్యనాయుడుగారి మిత్రుడనని చెప్పాను. నాయుడు గారు అక్కడ చాలా సత్రాలు కట్టించారు మరియు వారికి బాగా తెలుసును. అందువలన మా ముగ్గురికి ఒకస్టోర్ రూమ్ ఇచ్చారు. అదిమాకు చాలా గొప్పగా అనిపించింది ఆ పరిస్థితులలో.

కౌంటర్ వద్దకు నేను వెళ్ళి భోజనం టికెట్లు తీసుకుందామంటే మా మిత్రుడు ముందు దర్శనం తరువాత భోజనం అని అన్నాడు. ఈ విషయంలో నేను ఏమి అనలేను ఎందుకంటే బాబాగారికి అన్ని తెలుసు కనుక, ఉపనిషత్తులలో అన్నం పరబ్రహ్మస్వరూపం అని వుంది. దర్శనం మరియు భోజనం తరువాత సమాధి మందిరం వద్ద కీర్తనలు వినడానికి వెళ్ళాము. లోపలికి

వెళ్ళగానే అక్కడ అందమైన అమ్మాయి కనిపించింది. అది బాబాగారి పరీక్ష అనుకొని గదికి వెళ్ళాము. షిర్డీలో ప్రతిప్రదేశం అందంగా కనపడింది. ఐస్‌క్రీమ్ ఎంత తియ్యగా ఉంటుందో అంతగా షిర్డీ అనిపించింది.

మరుసటి రోజు నేను స్నానము చేసి బాబాగారి దర్శనానికి, వెళ్ళగా చాలా పెద్దక్యూ ఉంది. అందరూ చేతిలో పువ్వులు మరియు ఇతర పూజా వస్తువులు పట్టుకొని వున్నారు. నేను ఉత్తచేతులతో వచ్చినందుకు సిగ్గువేసి, ప్రక్కన ఉన్నకొట్లో పూజా ద్రవ్యాలు కొనుకొన్నాను. అలానే దండ, మరియు గులాబి పువ్వుపట్టుకొని క్యూలో నిల్చున్నాను. ఇతర భక్తులు తెస్తున్న దండలు మరియు ఇతర విలువైన వస్తువులు బాబాగారికి ఇస్తుంటే, నేను రాజ దర్బార్‌లో బిక్షగాడిలా కనిపించాను. ఆఖరికి నావంతు వచ్చి, పూజారికి, నాట్రేను ఎత్తి ఇచ్చాను. అక్కడ స్టోర్సులో పనిచేసే ఉద్యోగి బాబాగారి విగ్రహము ప్రక్కన నుంచొని నన్ను గుర్తుపట్టాడు. ఆ యొక్క జనంలో నా యొక్క అవస్థను చూసి, బహుశ బాబాగారి ప్రేరణతో ఆ అబ్బాయి ముందుకు వచ్చి నా దండను తీసుకొని, బాబాగారి మెడలో వేసాడు. అప్పటివరకు బాబాగారి మెడలో దండలేదు. అలాగే నేను ఇచ్చిన రోజాపువ్వుకూడా బాబాగారి తలమీద పెట్టాడు. నాకళ్ళనిండ, ఆనందభాష్పాలు వచ్చాయి. కృతజ్ఞతాభావంతో కన్నీళ్లు వచ్చాయి.

మేము కిర్కి చేరేటప్పటికి మా ఇద్దరి మిత్రుల ఆనందానికి అవదులు లేవు. ఎందుకంటే ఒకరికి టెలిగ్రాము మరొకరికి ఉత్తరం వచ్చాయి. శ్రీమతి చౌదరికి సుఖప్రసనం జరిగిందని, మరియు సోను కోరుకున్న అమ్మాయితో వివాహం జరిపించడానికి తల్లిదండ్రులు ఒప్పుకున్నారని.

నోటు : సోనీ తరువాత, భిలాయి స్టీలు ప్లాంట్‌లో చేరాడు. అక్కడ నుంచి రష్యాకి శిక్షణ నిమిత్తము పంపించారు. అతనికి ఉద్యోగంలో ఉన్నత స్థానము వచ్చింది. చౌదరి ఇండియన్ ఎయిర్ ఫోర్స్. వైమానిక థళంలో మెటల్సుకి సంబంధించి, సాంకేతిక సలహదారుగా నియమితుడయ్యాడు.

– బాబాగారి కీర్తి వర్ధిల్లుగాక – అందరికి బాబాగారి ఆశిస్సులు లభించుగాక

# బాబాగారి దివ్యలీలలు – 17

నేను నా భక్తులను కష్టాలలో పడనివ్వను.
నేను నా నాలుగు చేతులు ఒకేసారి చాపి వారిని రక్షించుకుంటాను
అని బాబా అన్నారు.

బి.వి. నరసింహస్వామిజీ రచన – బాబాగారి భోదనలు మరియు నిబంధనలు

బాబాగారు తను సజీవులుగా ఉండగా ఇచ్చిన హామీలు ఇప్పుడు కూడా నిలబెట్టుకుంటున్నారు. నన్ను రెండు ప్రమాదాల నుంచి ఎలా రక్షించారో వివరిస్తాను. **1978**లో నాకు పెరియాత్రిటిస్ అనే జబ్బు నా భుజాలకు వచ్చింది, దానికి అల్లోపతిలో వైద్యము లేదు. దీనివల్ల నేను చెయ్యి కదపలేకపోతున్నాను. దీనివలన నొప్పి వస్తుంది. దీనికి ఫిజియోథెరపి ఏ మందు. అదికూడా చాలా కష్టంగా వుంటుంది. గోడకి బిగించిన పెద్ద స్టీరింగ్‌లాంటిది తిప్పాలి. దానితో నరకం చూడవలసి వస్తుంది. దీనిగురించి ఒక నెలరోజులు ఫలితం లేకపోయినా బస్సులో వెళ్ళి రావలసి వస్తుంది. నేను జనాల మధ్య ఇరుక్కుపోయాను. బయటకు రావడం కష్టంగా తోసుకుంటూ వచ్చాను. బయట జనము ఏదిపడితే అది అందిపట్టుకొని వేలాడుతున్నారు. నేను ఒకసారిగా బయటకు రావడంతో అదుపుతప్పి ఫుట్‌బోర్డునుంచి బయటకు పడిపోయాను. పట్టుకుందామంటే ఆధారము దొరకలేదు. చుట్టు జనము బయటకు తోస్తున్నారు. ఆ తోపులాటలో నేను కాలు క్రిందకు పెడితే అమాంతం చనిపోయేవాడిని.


దేవిద్‌లాంగ్‌స్టోన్ అనే అతను చాలా కాలము క్రితం తన అనుభవాల్లో, ఆఫ్రికాలో సింగము తనను కరచుకొని పట్టుకున్నప్పుడు వారికి మత్తుమందు ఇచ్చినట్లు అన్ని స్మృతులు పోయాయి. నా పరిస్థితి అలానే వుంది. ఈలోగా ఒక అద్భుతము జరిగింది. ఒకతను నన్ను జాగ్రత్తగా పట్టుకుని గట్టిగా బయటకు లాగాడు. అతడు ఒక యువకుడు. నేను నేలమీద సగంపడి నిలదొక్కుకున్నాను. నేను వారికి కృతజ్ఞత తెలుపుదామని చెప్పేలోగా ఆ కుర్రవాడు మాయమయ్యాడు. ఇది బాబాగారు గాక ఇంకెవరు అయివుంటారని అనుకున్నాను. నన్ను తృటిలో ప్రమాదం నుంచి తప్పించారు. ఇటువంటి ప్రమాదాల బారినుండి తప్పించినందుకు బాబాగారిని వేడుకొన్నాను. నేను ఇక ఫిజియోథెరపికి వెళ్ళడం మానుకొన్నాను.

బాబాగారి కృపతో, వేడినీళ్ళు కాపడం ఉప్పుతో చేసి అక్కడ ఊది పెట్టడం వలన వ్యాధినయమైంది. వారికి నాకు ఉన్న ఋణానుబంధము వలన బాబాగారు నన్ను రక్షించారని అనుకొన్నాను. ఇది బాబాగారు నాకు ఇచ్చిన అరుదైన ఆశీర్వాదము ఎందుకంటే ఇటువంటి జబ్బుతో చాలామంది జీవితాంతము బాధపడేవారు ఉన్నారు.

రెండో ఉదాహరణ: ఒకసారి నేను, నా భార్య మా స్థలానికి వెళ్ళడానికి బస్సు ఎక్కగా అది వేరే రూటు వెళ్ళేబస్సు అని తెలిసి కిందికి దిగడానికి ప్రయత్నించాము, నా భార్యను వెంటనే దిగమని చెప్పాను. ఆమె కాలుకిందపెట్టగా బస్సు కదిలిపోయింది నేను ఆ పరిస్థితులలో మూర్ఖంగా

ప్రవర్తించాను నేను ఆమెను ముందుకు తోసాను. ఆ పరిస్థితులలో ఆవిడ రోడ్డుమీద పడి తల పగిలిపోయేది కాని, ఒక అపరిచిత వ్యక్తి వచ్చి ఆమెను పట్టుకుని, నిలబెట్టి తనదారిలోనే వెళ్ళిపోయాడు. ఈ లోపల ఎవరో అరవగా డ్రైవరు బస్సుని ఆపాడు. నేను కూడా దిగాను. నాభార్య వణికిపోతూ కనిపించింది. ఆ సమయానికి బాబా ఆ వ్యక్తి రూపములో వచ్చి రక్షించాడని చెప్పగా నాభార్య అటువంటి వ్యక్తిని నేను చూడలేదు అని చెప్పింది. నా చెయ్యి ఎవ్వరు పట్టుకున్నారో కూడా తెలియదు అని చెప్పింది. ఈసారి ఆశ్చర్యపోవడం నావంతు అయ్యింది. ఆమె చెయ్యిని పట్టుకొని ఆ వ్యక్తి నిలబెట్టడం నేను స్వయంగా చూసాను. భక్త పరాధీనుడైన బాబాగారు కాక ఇంకెవ్వరు అయివుంటారు.

– బాబాగారి కీర్తి వర్ధిల్లుగాక. వారి ఆశీస్సులు అందరికి ఉండుగాక



పూజ్య నారాయణ స్వామి కోనార్ & మాతాజీ సావిత్రి దేవి

సాయి దర్బార్ మందిర్ జబల్‌పూర్ ( M.P)

## బాబా - ఒక గొప్ప ఉపదేశకుడు

ఒక రత్నం నుంచి వచ్చే వెలుగు, చీకటిని పారదోలుతుంది
లోతు కనుగొనలేని గుహలోని సముద్రం వలే
- థామస్ గ్రే

జబల్పూర్ శ్రీనారాయణ స్వామికొనార్, వారు సాయి దర్బార్కి, రైట్టాన్ జబల్పూర్ వారు సాయి అంకిత భక్తులు. చాలాకాలం నుంచి వారు బాబా భక్తులు. వారియొక్క అత్భుత శక్తి, సాయి లీల ద్వారా బయటి ప్రపంచానికి తెలిసింది.

జబల్పూర్లోని హజార్ రే ఎస్.ఇ రైల్వేలో ట్రెయినీ ఎగ్జామినర్గా పనిచేస్తున్నారు. వారి ఉద్యోగరీత్యా కంటిపరీక్ష మిగతా ధారుఢ్య పరీక్ష తప్పనిసరి. 1954 చలికాలంలో యథావిధిగా కంటిపరీక్షకు హాజరు అయ్యారు. అతను ఆ పరీక్షలో ఫెయిల్ అయ్యాడని వచ్చింది. ఆరోజు అతను షిర్డీ ప్రయాణం అవ్వాలి. ఏమయితే అది అవుతుందని, పోతే రిటైర్మెంట్ చేస్తారని అని ధైర్యంతో షిర్డీ ప్రయాణం గావించారు. అతను పై అధికారుల అనుమతి మరియు సెలవు కూడా తీసుకోకుండా షిర్డీ వెళ్ళారు.

ఆ రోజు వారు రాకపోవడంతో అంతా గందరగోళంగా వుంది. వారి పై ఆఫీసరు, వీరు అనుమతి లేకుండా వెళ్ళినందుకు చాలా కోపంగా వున్నారు. ఇతను రూల్స్ పాటించే మనిషి, మరియు ఇతని విషయములో ఇలా జరగడం అందరికి ఆశ్చర్యంగా వుంది. ఇది అతని సర్వీసు మీద మచ్చపడుతుంది. రిటైర్మెంట్ సమయానికి అతని పెన్షన్ కూడా సరిగా రాదు. అతను మెడికల్గా ఫిట్ కాలేదు. కాబట్టి అతను అతిక్రమించడం అప్పుడు పైగా రిటైర్మెంట్ కూడా అవుతారు, అని అతని తోటి ఉద్యోగస్తులు అనగా ఆ ఆఫీసరు కోపపడి మీకు ఎవ్వరు చెప్పారు. అతను మెడికల్ ఎగ్జామినేషన్లు ఫెయిల్ అయ్యాడని, అతనికి 'ఎ' క్లాస్ సర్టిఫికేట్ ఇచ్చారు. అతను వచ్చిన వెంటనే కలవమని చెప్పారు. అతని తోటి ఉద్యోగస్తులు ఇది విని ఆశ్చర్యపోయారు. ఇది బాబా గారి లీల అని శ్రీ కోనార్ భావించారు.

(గుడ్డివాడికి చూపు ఇస్తారు, తెలివి తక్కువ వాడిని తెలివైన వాడిగా చేస్తారు.)

పై ఆఫీసరు మెత్తబడి, లీవు అప్లికేషన్ వెనుక తేదీతో ఇవ్వమని చెప్పి లీవు మంజూరు చేసారు. మొత్తానికి కథ సుఖాంతము అయ్యింది.

అప్పటి నుంచి వారిజీవితంలో ఒక మార్పు జరిగింది. బాబాగారి, అయస్కాంతశక్తికి వారు ఆకర్షించబడ్డారు. వారి సహాయంతో ఎంతో మంది భక్తుల బాధలు, రోగాలు, తీర్చారు. పరీక్షలు, ఇంటర్వ్యూలో ఉత్తీర్ణులు అయ్యారు. విదేశాలకు వెళ్లారు. ఉద్యోగాలు ప్రమోషన్లు, దుష్టశక్తులు వదిలించడం వంటివి చేసారు. కొద్దికాలంలోనే గురూజీ శ్రీ కొనార్ సర్వీసులో చివరిదాకా 'ఎ' సర్టిఫికెట్తో ఉద్యోగం చేసారు. కొంతమంది నారాయణ బాబా అనిపిలిచేవారు. అభిషేకము తీర్థం తన కళ్ళల్లో వేసుకొనేవారు. అదేమందులాగా పని చేసింది. అది ఇతరుల కళ్ళకు కూడా

మందులా పనిచేసేది.

వారు సర్వీసులో ఉన్నతంకాలం వారి రైల్వే క్వార్టర్స్‌లో ముందుభాగాన్ని బాబామందిరంగా మార్చి పూజలు చేసేవారు. రోజు హారతిలో భక్తులు పాలుపంచుకొనేవారు. గురువారము పూట తలకు కాషాయిరంగు గుడ్డ కట్టుకొనేవారు. అందరికి విభూది ఇచ్చేవారు. వారు షిర్డీలో వున్నా అబ్దుల్ బాబాకి శిష్యులు అయ్యారు. వీరు సాయి శిష్యులు. వారి ఫోటో కూడా పూజా మందిరంలో ఉంది. తన పూజతో ఎందరికో ఆరోగ్యము బాగుచేసి, దుష్టశక్తులు చేతబడులు వదిలించేవారు. చాలా సాధారణంగా ఒక  బాలుడులాగ వుండి నెమ్మదిగా మాట్లాడుతూ అందరి బాధలు తీర్చేవారు. **1958** సం॥లో వారి రిటైర్‌మెంట్ వరకు శ్రీరామ నవమి మరియు మహా సమాధి ఉత్సవాలు జరిపించేవారు. అప్పుడు పెద్ద ఊరేగింపుగా బాబావారిని ఊరేగించేవారు. ఒకగురువారము హారతి తరువాత వారు ఒక సాధువుతో మాట్లాడుతుండగా దూరంగా ఒక ఫకీరుని గమనించారు వారు ఫకీరుని ఆహ్వానించగా, వారు సాధువు వైపుతిరిగి వీరు జనబాహుళ్యానికి తెలిసే రోజు వచ్చిందని చెప్పు అని ఆశీర్వదించారు. సాధువు వెళ్ళిపోయారు.

ఫకీరుని లోపలికి ఆహ్వానించారు. గురూజీ వారి కాళ్ళు పట్టడానికి వుపక్రమించారు. వారు వద్దని నివారించారు. కాని గురూజీ పట్టుదలవల్ల కాదనలేకపోయారు. గురూజీ చెల్లెలు వచ్చి ఫకీరుని వెళ్ళిపోమని చెప్పింది. ఆమె త్వరలోనే వెళ్ళిపోతుందని ఫకీరు చెప్పారు. తనకు కొంచెం టీ కావాలని ఫకీరు అన్నారు. అలాగే పడుకొనేటప్పుడు లోటాతో నీళ్ళు పెట్టమని చెప్పారు. ఫకీరు ఎక్కడ సామాను తీసుకుపోతాడో అని గురూజీ చెల్లెలు అన్ని తలుపులకు తాళం వేసింది.

మరుసటిరోజు చూడగా ఆ ఫకీరు లేడు. అది బాబాగారేనని గురూజీ గుర్తించారు. వారి చెల్లెలికి కూడా అర్థమయ్యింది. **(5)** వారికి ఇచ్చిన లోటాలో సగం నీరువుంది దానిని గంగానది నీళ్ళతో గురూజీ నింపి, అందరి భక్తులకు ఇచ్చేవారు. కొన్నాళ్ళకి వారి చెల్లెలు చనిపోయింది. ఫకీరు అన్యాపదేశంగా అన్న మాటలు నిజమయ్యాయని గురూజీ అన్నారు. **(5,6)**

గురూజీ తనకు బాబాతో గల అనుభవాలు గుండెల్లో దాచుకునేవారు కాని బయటకు చెప్పలేదు.

వారు **1958**లో పదవీవిరమణ తరువాత తనకు నచ్చిన డబ్బుతోను మరియు భక్తుల సహాయంతో చిన్న ఇల్లు కట్టుకున్నారు. **(6)**

ముందుహాలు వరండా బాబాగారి మందిరంగా మార్చబడింది. అది తరువాత జబలాపూర్‌లో బాబాగారి దర్బార్‌గా పిలవబడింది. చాలా దూరప్రాంతమైన నాగపూర్ నుంచి కూడా శ్రీ రామనవమి దసరాకి భక్తులు వచ్చేవారు. వారు భార్యతో సన్నిహితంగా ఉండేవారు కాదు. కాని భక్తులతో సన్నిహితంగా ఉండేవారు. ఆయన నిత్యం బాబాకి అంకితం అయ్యి, రాత్రి, పగలు లేకుండా భక్తులకు అందుబాటులో ఉండేవారు. గురువారము అయితే హారతి సమయంలో భక్తులతో హాలు అంతా నిండిపోయి వుండేది. గురువారము మధ్యాహ్నం నుంచి పసుపు కుంకుమలతో

సుహాసినులకు, సుమంగళిలకు ప్రత్యేక పూజలు చేసేవారు. **5.30** సమయం అక్టోబరు, మార్చి మధ్య  మరియు **6.30** కి ఏప్రిల్, సెప్టెంబర్ మధ్య హారతి జరిగేది. భక్తులు తెచ్చే ప్రసాదము మరియు పులిహార నైవేద్యంగా ఇచ్చేవారు. చాలా మంది భక్తులు కుర్ర వయసు వారు. శ్రీరామనవమి ఒక వారం రోజుల పాటు చాలా ఆర్భాటంగా, జరిపేవారు. ఆ యొక్క ఊరేగింపు **5-6** గంటలు పట్టేది. చివరిగా శీలవంతులైన ఆడ వారికి, భారీ ఎత్తున ప్రసాదాలు పెట్టేవారు.

మహాసమాధి నాడు రోజంతా ఉదయము రాత్రి కూడా సంబురాలు జరిగేవి. ఇది ఒక కమిటీ ద్వారా జరిగేది. డబ్బు వ్యవహారము కమిటీకి అప్పచెప్పేవారు. కొంతమంది కుర్ర భక్తులకు తప్పవేరే ఎవరికిని కాళ్ళు పట్టుకొనిచ్చేవారు కాదు. వారు సామాన్య జీవితం గడిపేవారు.

అప్పుడప్పుడు బాబాగారి ద్వారా వారి యొక్క గొప్పతనం వెల్లడి అయ్యేది. హారతి సమయంలో బాబాతో ఏదో మంత్ర ఉచ్చారణ చేసేవారు. వారికి వాక్ శుద్ధి వుంది. అందువలన బాబాగారు వారి మాటల ద్వారా భక్తుల యొక్క కోర్కెలను తీర్చేవారు. వారి కోర్కెలను కాగితం మీద వ్రాసి బాబావద్ద పెట్టమనేవారు. అది అవసరం తీరే వరకు అక్కడ వుంచేవారు. అగరుబత్తి వెలిగించే భక్తుల బాధలు చెప్పేవారు. ఒక్కొక్కసారి ప్రత్యేకమైన సందర్భాలు అనగా పరీక్షలు, ఇంటర్వ్యూలు కోర్టు కేసులు, ఆపరేషన్ అప్పుడు అలా వెలిగిస్తూనే వుంటారు. బయటకు చిన్నపిల్లవాడిలా సాధరణంగా కనిపించేవారు. విశ్వాసం లేనివారికి ఊది ఇచ్చేవారు కాదు. బాబావద్ద తీసుకోమని చెప్పేవారు. బాబాగారి  విభూది నేతితోను, పాలు, నీళ్ళు, తేనెతో తీసుకోమని చెప్పేవారు. అలాగే అభిషేకము నీళ్ళు కూడా ఇచ్చి స్వస్థత చేకూర్చేవారు.

సాయి సచరిత్ర చదవమని కొంత మందికి, ఉపవాసాలు ఉండమని కొంతమందికి చెప్పేవారు. వారు, పని అయ్యాక అందరికి స్వీట్లు ఇచ్చేవారు. ఒకవేళవారు చెయ్యలేకపోతే గురూజీయే చేసేవారు. ఒకవేళ బాబా అనుమతి లేనిదే ఏమి చేసే వారు కాదు. శుక్రవారము ఉదయము **5** నుంచి సా॥ **5** వరకు ఉపవాసము వుండేవారు. అప్పుడు బయటి వారి అందరి ఉత్తరాలకు జవాబు ఇచ్చేవారు. వారికి వయస్సుతో పాటు అస్వస్థత వచ్చినా చివరి శ్వాసవరకు బాబాకి హారతి ఇస్తూ వచ్చారు. భక్తుల కోరిక మేరకు నేఫా నగర్ నుంచి వచ్చిన తరువాత **87** వయస్సులో **6.7.81**న సమాధి చెందారు.

---

నోటు: **5.** గురూజీ యొక్క మనుమడు (అన్న చుట్టం) శ్రీ బి.ఎన్. కొరినార్ దగ్గర, ఇప్పుడు రేవాలో వున్నారు. ఆ నీరు భద్రంగా వుంది. అలాగే బాబాగారు కొంత మలం వదిలి వెళ్ళారని అది ఆయన చెల్లెలు తుడిచివేసిందని చెప్పారు. **6.** ఈ విషయాన్ని కారు డీలరు పఠక్ బ్రదర్స్ ధృవపరిచారు.

# గురూజీ ద్వారా బాబాగారి దివ్యలీలలు-1

## నేను ఉండగ భయమేల - బాబా

ఇక్కడ ఒక భక్తురాలికి సిజేరియన్ ఆపరేషన్ అవ్వకుండా రక్షించారు. (1967) జబల్‌పూర్‌లో బాబా అంకిత భక్తులలో ఒక మహారాష్ట్ర భార్యభర్తలున్నారు. వారు గురూజీకి చెప్పకుండా ఏ పని చేసేవారు కాదు. గురూజీ అనుమతితో లిటిల్‌గిన్ హాస్పిటల్‌కి పరీక్షకు వెళ్ళగా, శరీరంలో బిడ్డ అడ్డం తిరిగింది. ఆపరేషన్ అవసరం అని చెప్పారు. ఈ ఆపరేషన్‌కి భర్త అనుమతి అవసరం అందువలన వెంటనే అతను గురూజీ వద్దకు పరుగెత్తాడు.

అప్పుడు గురూజీ హారతి ఇవ్వడానికి వెళుతున్నారు. తన భార్యను ఇంటికి తీసుకురావాలా లేక హాస్పిటల్‌లో వుంచాలా అని ఆత్రుతగా అడిగాడు. వారి ఇద్దరి మధ్య సంభాషణ మరాటీలో జరిగింది. ఆయనకి తమిళం, తెలుగు, ఉర్దూ కూడా తెలుసు. అందువలన నాకు అర్థం కాలేదు. అలాగే చెయ్యి అని చెప్పి హారతి ఇవ్వసాగారు. ఆ సమాధానానికి సంతృప్తితో భార్యను ఇంటికి తీసుకురమ్మనమని అర్థం అయింది.

అతను వెంటనే బాణంలాగ ఆ ఆసుపత్రికి దూసుకొని వెళ్ళి నర్సుకి గాని, డాక్టర్‌కు గాని చెప్పకుండా బయట వున్న రిక్షాలో భార్యను తీసుకొని ఇంటికి వెళ్ళాడు. మిసెస్ వాలే గైనకాలజిస్టుకి ఈ విషయం చెప్పగా ఆమె బయటకు హడావిడిగా వచ్చి నీ మూర్ఖత్వం వల్ల  నీ భార్య ప్రమాదంలో వుంది, ఆమె ప్రాణాలు కాపాడలేమని హెచ్చరించింది. గురూజీ చెప్పాడు కాబట్టి అతను ఆగలేదు, భయపడలేదు. పైగా ప్రమాదకరమైన ఆపరేషన్ నుంచి బయటపడ్డారు. ఆ స్త్రీ కూడా సంతోషంగా వుంది ఎందుకంటే ప్రమాదకరమైన ఆపరేషన్ నుంచి బయటపడినందుకు అదివారికి గురూజీ మీద వున్న నమ్మకం, విశ్వాసం. అగస్టీన్ మాటల్లో చెప్పాలంటే నీవు చూడనిది నమ్మడమే విశ్వాసం మరియు ఆ నమ్మకము ప్రతిఫలము నువ్వు కళ్ళార చూస్తావు.

ఆ సంతోషంతో ఇంటికి చేరారు. ఆవిడ అప్పటికే పురిటి నొప్పులు పడుతుండడంవల్ల ఇంట్లో మంచం మీద పడుకోబెట్టారు. ఆమె కష్టంలేకుండా, నర్సు సహాయం లేకుండా, ఒక ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిచ్చింది. గొప్ప ప్రసూతి నిపుణులు ఇది అంతా జరిపించారు.

- బాబాగారి కీర్థి వర్థిల్లు గాక, అందరికి వారి ఆశీస్సులు అందుగాక.

## గురూజీ ద్వారా బాబాగారి దివ్యలీలలు-2

కనె కలలుకంటే ప్రార్థనద్వారా ప్రపంచములో చాలాపనులు జరుగుతాయి;

– టెన్నీసన్

నెలలు తరబడి మంచంమీద నిరాశ నిస్పృహతో ఉన్న పాటిల్ గారికి అనూహ్యంగా స్వస్థత చేకూరుట నేను హోమియోపతి డాక్టరుగా ఎలా మారానో చెప్పే కథనం.

హోమియోపతి, నా ఉద్యోగంతో సంబంధంలేని ఒక ఇష్టమైన అభిరుచి నేను ఈ విషయం గురూజీకి చెప్పలేదు. ఒకరోజు దర్బార్‌కి మా అబ్బాయి వెళ్ళగా, మా అబ్బాయి ద్వారా నా ప్రాక్టీసు మొదలుపెట్టమని చెప్పారు. నా ప్రాక్టీసు విషయం గురూజీకి తెలియదని, నువ్వు చెప్పావా అని మా అబ్బాయికి అడుగగా వాడు లేదని చెప్పాడు. గురూజీకి, వారిలో ఉన్న అంతరశక్తి నాకు తెలుసును. అందువలన వారికి తెలియని విషయం అంటూ లేదు. కాని వారి ఆజ్ఞ ఎలాపాటించాలో నాకు అర్థం కావడంలేదు. ఎందుకంటే నేను రిజిస్టరు ప్రాక్టీషనర్ కాదు. రెండోది నా ఆరోగ్యం అంతగా సహకరించదు. నేను పిరికివాడిని / భయస్తుడిని – నా మందులు బయటి వారికి వికటిస్తాయన్న భయంతో ఎవ్వరికి మందులు ఇవ్వటం లేదు. అందువలన ఇంటివారికే పరిమితమయ్యాను.

ఒకరోజు మాఇంటికి గురూజీ వచ్చి, మీరు నేను విక్టోరియా హాస్పిటల్‌లో ఎటువంటి వ్యాధినివారణ లేకుండా మంచం మీద వున్నా పాటిల్ గారిని చూసి వద్దాము. వారు మిలటరీలో సూపరింటెండెంట్‌గా పనిచేశారు. పెద్ద కుటుంబం, పిల్లలు కాలేజీలో చదువుతున్నారు. వారు బాబా భక్తులు. వారికి నువ్వు మందులు ఇవ్వు. ఇది వినగానే నా గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్లు అయ్యింది. నేను తినే దానికంటే ఎక్కువ తినమని చెప్పినట్లు భ్రమ చెందాను. నేను ఇప్పటి దాకా బయటి వారికి చికిత్స చేయలేదని చెప్పాను. వారిలో గొప్పవిషయం ఏమిటంటే ఎవరితోనూ వాదించరు అంతా బాబాదయ. నీకు ఎలాగంటే అలా చెయ్యి, వదిలివెయ్యి అని అన్నారు. నేను సంకోచించి ఇదంతా గురూజీ ద్వారా బాబా గారు చేయిస్తున్న లీల అని అర్థమయ్యింది. నేను నిమిత్తమాత్రుడను. నేను వెంటనే తప్పకుండా నాకు చేతనయినంత వైద్యము నిస్తాను అని చెప్పాను. చాలా మంచిది. ముందుగా నా చెవిలో వస్తున్న చీముకు మందు ఇవ్వు అని అన్నారు. ఆయన మందులు వాడడం ఎప్పుడు చూడలేదు. నాకు ఇది ఆశ్చర్యాన్ని కలిగించింది. వారు చెవిలో అభిషేక తీర్థం వేసుకోవడం మాత్రమే చూసాను. నేను అలాగే చేసాను. ఇది నాకు హోమియోపతి డాక్టరుగా బాబాగారు ప్రవేశ పెట్టారు అని భావించాను. ఆల్‌బర్ట్ ఐన్‌స్టీన్ శిష్యుడు రాబర్ట్ ఆఫన్ హైమీర్ చెప్పినట్లు ఆధ్యాత్మిక మరియు మత సంబంధమైన విషయాల్లో ఊహ చాలా గొప్పది. నిజమైనది. గురూజీ వెంట పాటిలు గారిని చూడడానికి హాస్పిటలుకి వెళ్ళగా మంచము మీద కదలలేని స్థితిలో వున్నారు. నేను డాక్టరుగా ఇంకా అనుమాన స్థితిలో వున్నాను. ఒక సూక్తి ప్రకారము డాక్టరు మందులు ఇస్తాడు. దేవుడు నయం చేస్తాడు అనే దానిమీద నమ్మకం. ఆ రోజు Caliphos **200** వేసుకోమని చెప్పి గురూజీ దర్బార్‌కి వచ్చాను. నా ఆలోచన అంతా

పాటిల్ మీదే. నేను వారిని 3 రోజుల దాక చూడడానికి వెళ్ళ లేదు అతని పరిస్థితి దిగజారిపోయి వుంటుందని అనుకొన్నాను. మరుసటిరోజు నేను గూరూజీ గారు పేషెంటు గారి ఇంటికి వెళ్ళాము. వారు మంచం మీద కదలలేని స్థితిలో వుంటారని నేను ఊహించినదానికి భిన్నంగా కూడా వుంది. వారు గోడపట్టుకుని నెమ్మదిగా నడవడం చూసి, నా కళ్ళకు నేనే నమ్మలేకపోయాను. నిజము, ఊహకల్పనకంటే సత్యం అయినదని నిరూపణ అయ్యింది. నన్ను చూడగానే ఆయన కళ్ళ వెంబడి నీళ్ళు వచ్చాయి. బాబా నువ్వు నన్ను రక్షించవయ్య అని అన్నారు. (అన్నం పరబ్రహ్మ) ఒక అనార్తుడికి, దేవుడు స్వామి వివేకానంద చెప్పినట్లు అన్నం రూపంలో వచ్చారని అన్నారు. అదే విధంగా పాటిలుగారూ నాలో బాబాను చూసారు. బాబాగారిలోని డాక్టరు నాపై జయించారు. గురుజీ మాటల్లోని సత్యం నాకు తెలిసింది. వారు బాబాతో ఏకమ య్యారని. బాబాగారు నన్ను ఒక వజ్ర కవచంలా నన్ను కాపాడుతుండగా, గురూజీ నాకు (పైలట్) మార్గదర్శకుడిగా ఉండగా, నేను హోమియోపతి వైద్యము ధైర్యంగా చెయ్యసాగాను. చాలామందికి వ్యాధి నివారణ చేసాను. గురువుగారి సలహామీద రిజిస్ట్రేషన్‌కి అప్లై చేశాను. నా వయస్సు మరియు నా అనుభవం బట్టి నాకు, అనుమతి దొరికింది. నేను అధికారికంగా హోమియోపతి ప్రాక్టీసు మొదలుపెట్టాను.

– బాబాగారి కీర్తి వర్ధిల్లుగాక, అందరికి వారి యశస్సు లభించుగాక

## గురూజీ ద్వారా బాబాగారి దివ్యలీలలు-3

**90 ఏళ్ళ వయస్సుగల శ్రీ లజ్జ షంకర్ గారి, తొడ ఎముక ఎలా అతుక్కొన్నది మరియు ఎలా నయమైనది (1967) వివరిస్తాను.**

డా॥ వి.ఎస్. జా గారు అంతకుముందు యునెస్కోలో భారత్ తరఫున యూకె మరియు ఆస్ట్రేలియాలో పనిచేసేవారు. వారి యొక్క తండ్రి లజ్జాశంకర్ జా వారివయస్సు **92** నుండి **93** అంటారు. వారు బెనారస్ హిందూ యూనివర్సిటీలో పెద్ద ప్రొఫెసర్. ఒకరోజు రాత్రి, బాత్రూమ్‌కి వెళ్ళాలని లేవగా, దోమతెరతగిలి క్రిందకు పడిపోయారు. అందువలన తొడలో ఎముక విరిగింది. వారికి ఎక్స్‌రే తియ్యగా డా॥చటర్జీ గారు ఆయన ఎముకలు ఒక దానిమీద ఒకటి ఎక్కాయి అని, అవి చాలా గట్టిగా వుండడం వల్ల ఆపరేషన్ చాలా ప్రమాదకరమైనని చెప్పారు. అందువలన కాలుకు గ్రావిటీబ్యాండేజి కట్టు కట్టి ముందు ముందు అవి తమ స్థానంలోకి వచ్చి అవి అతుక్కోవచ్చని చెప్పారు. తరువాత విషయము చూద్దామని చెప్పారు.

**1967,** డిసెంబరు డా॥ జా గారికి నన్ను పరిచయము చెయ్యడం జరిగింది, మరియు జాగారు డా॥ చటర్జీ తనకు చిన్ననాటి నుంచి తెలుసు అని చెప్పారు. వారితో మాట్లాడతానని చెప్పారు. ఈ యొక్క కేసులో నేను నిమిత్త మాత్రుడను ఎందుకంటే నాకు అతని వ్యాధి నివారణ చేస్తాననే నమ్మకం దొరికింది. ఎందుకంటే పాటిల్ గారు అనుహ్యంగా జబ్బు నుండి బయటపడడంలో నేను నిమిత్తమాత్రుడనని, అంతా బాబాగారు చూసుకొంటారని అనుకొన్నాను. నేను జా గారిని ముందుగా గురూజీని చూడాలని వారి అనుమతి తప్పనిసరి అని చెప్పాను. వారి విషయంలో మొదటిసారిగా ఆర్థోపెడిక్, అంటే ఎముకలకు సంబంధించినది, మరియు రెండోది ఆధ్యాత్మికంగా బాగుచెయ్యాలని అని పించింది. మొదటిది అసాధ్యము అనిపించింది ఎందుకంటే, ఆ వయస్సులో ఎముకలు, బాగుపడినా ఆ యొక్క విరిగిన భాగాలు తిరిగి అతుక్కోవడం ఈ వయస్సులో చాలా కష్టం అనిపించింది. రెండోది, బాబాగారి అనుగ్రహము గురించి ప్రార్థించడం, ఎందుకంటే, వారియొక్క సహాయము సర్వవేళలా ఉంటుంది, వయస్సు పరిస్థితులు గాక, విశ్వాసముతో ముందుకు వెళ్ళడం మంచిది. విశ్వాసం వుంటే చూడలేని వస్తువుమీద నమ్మకం, దానికి తిరిగి, నువ్వు నమ్మిన దానికి ప్రతిఫలం.

డా॥ జా గారు చాలా సంతోషంతో, గురూజీ ఒప్పుకున్నారని వారి ఆశీర్వాదంతో ఇది విజయవంతం అవుతుందని చెప్పారు. వెంటనే వైద్యం మొదలు పెట్టాను. ఆ ఇంటిలోని కుటుంబ సభ్యులు ఆ పెద్దమనిషి నిద్రపోవడం చూసాను. బైటకు ఎండలో చలి కాచుకోవడానికి వచ్చాను. అంతలో అరుపులు వినగా లోనికి వెళ్ళి ఏమి జరిగింది అని అన్నారు. ఆయన ఒక అదృశ్యమైన చెయ్యి విరిగిన కాలు పైకి కిందకు జరుపుతూ స్వాస్థత చేకూర్చారని చెప్పారు. వారు ఆశ్చర్యానికి లోనయ్యి అంతకుముందు ఎవ్వరూ లోనికి రాలేదని చెప్పారు. ఆ సాయంత్రము, నేను ఈ విషయం విని సంభ్రమాశ్చర్యాలకి లోనయ్యాను. ఆ పెద్దవాడైన జా॥ గురించి గురూజీ చేసిన

ప్రార్థనల వల్ల బాబాగారు ఆవిధంగా చేసారని ఊహించాను. రెండు నెలల తర్వాత ఎక్స్‌రేలో వారి ఎముకలు సర్దుకుపోవడమే కాకుండా, అవి తిరిగి మామూలుగా అతుక్కున్నాయి. మాస్టర్ అయిన బాబా గారు, ఒక ఎముకల డాక్టరుగా వారి వ్యాధి నివారణచేసారు. ఇది నా రెండవ విజయం. నేను కేవలం నిమిత్తమాత్రుడినని తెలుసును.

– బాబాగారి కీర్తి వర్ధిల్లుగాక – అందరికీ విజయము కలుగుగాక

## గురూజీ ద్వారా బాబాగారి దివ్యలీలలు-4

దేవుడు ఒక మంచి పద్ధతి ద్వారా
తనయొక్క రూపాన్ని చాటుతారు, ప్రపంచాన్ని చెడునుంచి కాపాడతారు.
- టెన్నీసన్

### ఒక మానసిక రోగికి అనూహ్య వ్యాధినివారణ (1971)

1970-72లో నేను గ్యాలియర్‌లో హోమియోపతి డాక్టరుగా పని చేశాను. 1971లో కిరోసిన్‌కి తీవ్రకొరత ఏర్పడింది. డబ్బులకు కూడా దొరికేది కాదు. మా కిరాణాషాపు అతను ఐఓసీలో గ్వాలియర్‌లో సేల్స్‌మేనేజర్‌గా పని చేస్తున్న జె.గుప్తా గారిని పరిచయం చేస్తానని చెప్పారు. అతనిని కలుసుకుంటే మంచిదని చెప్పారు. వారిని మార్చి నెలలో కలుసుకోగా గుప్తాగారు ముందుగా తన బాధను వినమని అది చాలా ముఖ్యమని చెప్పారు. నాకు ఏమి సందేహము కలుగలేదు. నాకు చెప్పిన అంశము ఇది. సెప్టెంబరు నెలలో ఆఫీస్‌కి వెళుతుండగా రైల్వేస్టేషన్ వద్ద స్కూటర్ మీద నుంచి పడినట్లు కల వచ్చింది. తరువాత ఉదయము మరిచిపోయాడు. కలలోవచ్చినట్లే ఆఫీసుకి వెళ్తుండగా, అదే స్థలంలో స్కూటరు మీద నుంచి పడిపోయాడు కాని దెబ్బలు తగలేదు. అదికూడా మర్చిపోయాడు. సరిగ్గా 3 నెలల తరువాత కారులో వెళ్తుండగా స్కూటరు మీదనుంచి పడిపోయిన స్థలములోనే, కారు బోల్తాపడి ఆయన బయటకు త్రోసివేయబడ్డాడు. ఆక్రమంలో కుడి చెయ్యి విరిగిపోయింది. నాలిక తెగి రక్తస్రావం జరిగింది. అతను తేరుకోనేటప్పటికి చెయ్యి విరిగిపోవడం, మరియు నాలిక తెగి విపరీతమైన రక్తస్రావమం రావటం జరిగింది. అతన్ని హాస్పిటల్‌లో జాయిన్ చేశారు. వారికి తగిలిన ఫ్రాక్చర్ సరి చేశారు. మరియు నాలికకు కుట్లువేసి సరి చేశారు. అతను శారీరకంగా బాగావున్నా, మానసికంగా కుంగిపోయాడు. డాక్టర్ అతనిని AIMSకి వెళ్ళి మానసిక రుగ్మతకు చికిత్స తీసుకోమన్నారు. అతను ఢిల్లీ వెళ్ళారు. యు.పి.లోని వారి స్వగృహానికి వెళ్ళి తండ్రిని కలిసాడు. వారి నాన్నగారు ఒక ఆంజనేయ స్వామి భక్తుని సంప్రదించగా అతనిని గ్వాలియర్ వెళ్ళమని, మార్చి నెలలో ఒక వ్యక్తి వచ్చి కలుసుకుంటాడని వారి సహాయంతో వారికి స్వస్థత చేకూరుతుందని చెప్పారు. ఇప్పుడు మార్చినెల కాబట్టి, నేను హోమియోపతి డాక్టరును కాబట్టి పాతవిషయాలు వారికి జ్ఞప్తికి వచ్చాయి. వారిని రక్షించమని వేడుకున్నాడు.

అతన్ని నేను బాగుచేయగలనో లేదా చెప్పలేనని గుప్తాగారికి చెప్పాను. వారిని జబల్‌పూర్‌లో వుంటున్న గురూజీకి వ్రాయమని, వారి దయవలన నేను హోమియోపతి వైద్యము చేస్తున్నానని, ఏపనికి ముందు అయినా వారి ఆశీర్వాదము తీసుకుంటున్నాని, ఇటువంటి విషయంలో వారి ఆశీర్వాదము తప్పనిసరి అని చెప్పాను. వారు ఆవిధంగా చేసారు. ఆ సమయంలో గురూజీ తీర్థయాత్రలో వున్నారు. ఏప్రిల్ చివరి భాగంలో, నాకు ఉత్తరం వచ్చింది. అందులో వ్యాధి నివారణకు చికిత్స మొదలు పెట్టమని, బాబాగారి దయవల్ల అంతానయమవుతుందని వ్రాసారు.

ఈ విషయంలో నేను నిమిత్తమాత్రుడనని తెలుసు ఎందుకంటే అంతకుముందు జరిగిన

రెండు సంఘటనలు కూడా బాబాగారి దయతో, గురు కటాక్షంతో ఆ వ్యాధులు నయమయ్యాయి. వారి దయముందు ఏ దుష్టశక్తిగాని, వ్యాధిగాని నిలబడదు.

కాలిఫాస్ డోస్ వల్ల అతను తిరిగి మామూలు మనిషి అయ్యాడు.

– బాబాగారి కీర్తి వర్ధిల్లుగాక, అందరికీ శుభము కలుగుగాక

# గురూజీ ద్వారా బాబాగారి దివ్యలీలలు-5

ఒక శ్వాస వారిని నిలబెడుతుంది, ఒక శ్వాస పుడుతుంది.

- గోల్డ్‌స్మిత్

నిరాశపడిన వ్యక్తికి బాబాగారి ఊదితో, గొంతులో కాన్సర్

తగ్గటం, మరియు నాస్తికవాదిని భక్తుడిగా మార్చడం.

పార్సీ జాతికి చెందిన డొంగాజీ అనే పేరుగల సెషన్స్ జడ్జి వయస్సు 60 సంవత్సరాలు. వారికి సంబంధించినది, వారికి గొంతులో కాన్సర్ వచ్చింది. దీనివల్ల వారు ఉద్యోగానికి రాజీనామా చేసి బొంబాయికి వైద్యనిమిత్తం పరీక్షనిమిత్తము వెళ్ళారు. వారి భార్య మహా రాష్ట్రీయన్, మరియు ఆమెకు బాబామీద భక్తి ఎక్కువ. వారి భర్తను కూడా పూజించమంది. కానివారు ఆచరించటం లేదు. రేడియోషన్‌థెరపి చేసిన నయంకాలేదు. ఈమె జబల్‌పూర్ ఉన్న గురూజీ గురించి వారికి వ్యాధులు నయముచేసే శక్తిని గురించి విని వారివద్దకు వెళ్ళి సహాయము కోరింది. బాబాగారిని వారి భర్త విషయంలో తప్పక అర్థిస్తానని, కాని వారి భర్త వ్యాధి నివారణ తరువాత బాబాగారిని పూజించాలని నియమాలు పెట్టారు. మునిగిపోతున్న మనిషికి ఒక లంగరు దొరికినట్టు అయింది. ఆమె ఒప్పుకున్నారు. గురూజీ 21 ప్యాకెట్ల ఊదీకట్టి, 21 రోజులు తీసుకోవాలని, మొదటిదీ తేనెతో తీసుకోవాలని నియమంపెట్టారు. అనుకున్న విధంగానే బాబాగారి చమత్కారంతో డొంగాజీ గారి వ్యాధి నిర్మూలన జరిగింది, మరియు ఎవరి ప్రమేయం లేకుండానే అతను బాబాగారి అంకిత భక్తుడయ్యాడు. సాయిబాబా దర్బార్‌లోని పూజలకు వారు ఇరువురు హాజరు అయ్యేవారు. దీనిని బట్టి వారి వ్యాధి నివారణ అయ్యింది, అనేవిషయం నిర్ధారణ అయ్యింది.

- బాబా గారి కీర్తి వర్థిల్లు గాక - వారి దయ అందరిమీద వుండుగాక.


## గురూజీ ద్వారా బాబాగారి దివ్యలీలలు-6

అతితీవ్రమైన అజీర్ణ వ్యాధి, ఊదిద్వారా

నిర్మూలన.

రేవాలోని బన్‌సాగర్ ప్రాజెక్ట్ ఆఫీసులో శ్రీ బి.ఎన్. కోనార్ గారు ఒక గుమస్తాగా పనిచేస్తున్నారు. వారు అంత చిన్న వయస్సులో అజీర్ణవ్యాధితో బాధపడుతున్నారు. అది తీవ్రమైన స్థాయికి చేరుకుంది. అతను రక్తపు వాంతము చేసుకోవడము మొదలు పెట్టారు. వీరు గురూజీ యొక్క మనవడు (చుట్టము) (శ్రీకునార్ గారు 1981లో సమాధి చెందారు). శ్రీ సాయిబాబా దర్బార్, జబల్‌పూర్‌లోని శ్రీగురూజీ యొక్క మనువడు. వారు గురూజీ వద్దకు, వ్యాధి / చికిత్స గురించి వెళ్ళారు. గురూజీ, చెయ్యను అని చెప్పక, 21 ఊదీ ప్యాకెట్లు ఇచ్చి, ప్రతిరోజు ఉదయం తేనెతో తీసుకోవాలని చెప్పారు. వారు అదేవిధంగా చెప్పడంతో వారి వ్యాధి పూర్తిగానయమైంది. ఈ రోజున బి.ఎన్. కునార్ గారు పెళ్లి చేసుకొని, ఒక పండంటి అబ్బాయితో ఆశీర్వదింపబడ్డారు.
– బాబాగారి కీర్త వర్ధిల్లుగాక, అందరికి బాబాగారి అశీస్సులుండుగాక

నోటు: గురూజీ చాలామంది జబ్బులకు, ఊదిని ఉదయముపూట తేనెతో తీసుకోమనేవారు. శ్రీ నరసింహస్వామిజీ కూడా ఇదే విధంగా అన్ని జబ్బులు నయం చెయ్యడానికి ఉపయోగించేవారు.



LORD MAHAVISHNU

## దశావతారముల నుండి పది నీతులు

1. సంశయమనే వెల్లువ నుండి జ్ఞానమనే సంపదను వెలికితీయి.

మత్స్యావతారం

2. అంటి ముట్టని వానిగా బ్రతుకు, ఇక్కడ, ఈ తరువాత కూడా.

కూర్మావతారం

3. నీ 'విధి' అనే భారాన్ని, విధేయత, నేర్పలేక శిక్షణ అనే రెండు కొమ్ముల మీద మొయ్యి.

వరహావతారం

4. నీ అహంతో భగవంతుని మహిమను కప్పు వద్దు.

నరసింహతారం

5. నిన్ను భగవంతుని పాదల దగ్గరుంచి, ఆయన పాదాలు గ్రహించు.

వామనతారం

6. అర్పించుకోవడమనే పాఠము నేర్చుకో లేదా అనుభవించు.

పరుశురామతారం

7. తన జీవితములో ప్రాప్తమనుచూచినప్పుడు, దానిని ఏవిధముగా చూచునో అనునది వారి కృషి.

శ్రీరామ

8. తన చేతిలో ఒక సాధనమగుటకు కృషి చెయ్యి.

శ్రీకృష్ణ

9. ఇతరులను పరిపూర్ణులుగా చేయుటకు సాయపడటానికి ముందు నీవు నిన్ను సంపూర్ణినిగా మార్చుకో.

బుద్ధ

10. నిజాయతీ, సత్ప్రవర్తన, శాంతి, కరుణలతో జీవిత సౌధము నిర్మించుకో.

కల్కి

## కీ॥శే॥ డా.పి.ఎస్.ఆర్. స్వామి గారి ప్రవిధ్వనించే ఆలోచనలు (ఉత్తమ జీవనముపై)

1. జీవిత మనునది వీటన్నిటి కలయిక : వివాహము, సౌఖ్యము, బాధలు, సంపద, పదవి మొదలగునవి. అవి మనప్రారుద్ధములు, కాని మన అజ్ఞానము చేత మనము విధిని, ఇతరులను నిందిస్తాము.
2. స్త్రీ నుండి పుట్టిన ప్రతి మానవునికి బాధలు తప్పవు. కాని బుద్ధి, భావనలోనే తేడాలు ఉంటాయి.
3. నేను చింతలు, ఎగుడుదిగుడుల మధ్య నుండి బయటపడుటకు కారణములు నా మనస్సులో గుర్తు చేసుకొనే సార్వత్రిక నిజము ఒక్కటే: మనిషి, సుఖ; దుఃఖములు కలిసి 'K' అనుకొనిన, 'K' అతిబీద లేక మహరాజు కావచ్చు. మనకు మంచి సంగతులు, ప్రతికూల వస్తువులు తెలియవు. నేను దీనిపై నమ్మకముంచి, దానిలో నిజాన్ని గ్రహించి, నాకున్నదానితో గడుపుటకు సద్దుకుంటాను. ఇదొక్కటే మార్గము. మనము అసాధ్యము కొరకు ప్రయత్నించి మనలను, ఇతరులను కూడా దీర్భాగ్యానికి కష్టాలకు గురిచేస్తాము.
4. మనము ఒకటి గుర్తించాలి. ప్రతిరచయిత కొట్లాటలతో కూడిన ఇంటి వాతావరణము, అనారోగ్యము మొ॥ బాధలతో శాపగ్రస్తుడు. సోక్రటిసు, టాల్‌స్టాయి, గోల్డు స్మిత్, కార్ల్, హార్డీ, కిట్స్, బైరన్, ఆస్కార్‌విల్డు, లింకన్‌మొ. వారెందరో, ఆధ్యాత్మిక చింతనకు కూడా, ఇంటిలో శాంతిలేక, సరిజోడు లేని, గయ్యాళి భార్యలలో, అనేక సాధుజనులు కుక్కబ్రతుకుకు గురి చేయబడ్డారు. ఈ అన్ని వృత్తాంతములలోను, వారికి గల లోట్లు, లోపములు వారి ఎదుగుదలకు దోహదము చేసినవి, అడ్డురాలేదు. ప్రతి అవస్థలోను వారి పట్టుదలయే వారి వృద్ధికి కారణము. ప్రేమవలన బ్రద్దలైన హృదయము గలవారు కూడ సాహిత్యము, సంగీతము వంటి రంగములలో వికసించిరి. కారణము వారు తమ భావోద్వేగములను ఫలవంతమైన రంగములలో ప్రవేశపెట్టిరి. ఆశ, నమ్మకము అను రెండు సద్గుణములే, నిరాశ, నిసృహలను గెలుపులోనికి వికసింపజేస్తాయి. ఇప్పటికి నేను సార్ధకత పొందిన సూక్తికే కట్టుబడి సరియైన ధ్యానముతో, నిజమైన భావన చేసేను. అది మంచినాదము, పాట విన్నప్పుడు దీనిని చిన్నగా రాగము తీయుటయే.

   మనకు ఒక సమయము వస్తుంది. మనకి చింతలు, బాధలు కలుగజేసే విషయములు, అప్పుడు అవి పేలవముగా అల్పమైనవిగా ఉంటాయి. మన ప్రయత్నాలు, సాధించిన మేధా సంబంధమై, ఆధ్యాత్మికమైన సంకల్పములు, అణగత్రొక్కబడిన వివేకమును స్పందింపచేసి మందగించి, సూన్యముగ నున్న విషయాలకు ఉనికి కలిగిస్తుంది.
5. మనము మందును ఎన్నిసార్లు తప్పిపోకుండా వేసుకోవాలో గుర్తుపెట్టుకున్నట్లుగా మన తప్పిదాలకు, బాధలకు దైవచింతన, ప్రార్థనలనాచరించుటను జ్ఞాపకముంచు కొనవలదా? నీకు తెలుసు అది సిద్ధాంతరీత్య ఉన్నది, కాని అందుగల కొన్ని మాటలు, ఆలోచనలు, కొన్ని

నిజాలు, కొందరు కర్తలు లేక ప్రతి నిధుల వలన, కొన్ని సమయములలో, సందర్భములలోనే ప్రాముఖ్యత ప్రాచుర్యము పొందుతాయి.

6. ఉదాసీన స్థితిలో సాధారణ పనితీరు జరుగదు. ఇది ఎవ్వరికి ప్రత్యేకత లేదు. ఇది నాగరికత వలన వచ్చిన మానసిక ఒత్తిడి, పొడిగించబడిన కార్యాలయపు పని ఒత్తిడి, నిశ్చలమైన అలవాట్లు, ఆందోళన, అనవసర పట్టింపులు, తగిన విశ్రాంతి, వినోదము లేకపోవడము మొదలగు చీడలు (రోగముల)కు నేను బలియై, వీటితోనే జీవించుట నేర్చుకొన్నాను (కారణం ఆగుణాలు నన్ను ముంచెత్తకుండా). ఒక సుఖముకాని ఓదార్పు ఏమంటే పట్టణ వాస్తవ్యులందరు. తమ నగర జీవితము ఈ దుర్గుణాలతో నీ గడుపుచున్నారు. (తమకుగల వాతావరణ పరిస్థితులనుబట్టి, తమకుగల సహజ పరిస్థితుల వలన)

ఈ పైన ఉదాహరించిన వానికి జవాబు.

(అ) ఒక బ్యాటరీ, చార్జి అయిపోయినప్పుడు దాని చుట్టుగల విద్యుత్ వలయము నుండి చార్జిని పొందినట్లుగ, భగవంతుని పై నమ్మికతో వారిపై ఆధారపడి, ఆయన నుండి తిరిగి శక్తి పొందుట, నామస్మరణము చేయుచు, జపించుచు, కాలపరిధిలో దీనిని నిరంతరము అనుసరింపజేయవచ్చు.

(ఆ) మంచి పుస్తకముల నుండి స్ఫూర్తి పొందవచ్చును.

(ఇ) హోమియో వైద్యము ద్వారా ఆ మందులు మన మెదడుపైన మన భావో ద్రేకములపైన అద్భుతముగ పనిచేయును.

(7) సాయి దయవలన అంతా శుభం జరుగుతుంది. కావలసినది నమ్మకము. అదేమనకు మొత్తము లోపించింది. కాని ఆయన తన అపారమైన దయతో, అతికొంచెములో తక్కువ ఉన్న మనకు, నిజమైన తపన ఉన్నచో, ఆయన స్వీకరిస్తారు. మనకు ఉద్దేశ్యము, సంకల్పము ఉండాలి.

(8) వివేకానికి, మూర్ఖతకు గల అంతరాయము తెలిసికొనుట కష్టతరమైనప్పుడు, పూర్తి విశ్వాసముండుటయే ఒక గొప్ప సుందరత.

(9) భక్తి అనునది స్త్రీతత్వము. మనకుగల ఏకైక భర్త
"బా బా" అనే మన "బాబా"

## కొన్ని ఆధ్యాత్మిక సత్యములు
## (గొప్ప ఘనత వహించిన మహిమాత్ముల ప్రకంపిత ఆలోచనలు)

**1.** సత్యమే విజ్ఞానము. సత్యము అనంతము. అది ఆత్మకు – పరమాత్మకు సంబంధించిన విశిష్ఠమైన జ్ఞానము.

**2.** సత్యములో మెట్లు, పైమెట్లు లేవు. దానికి రాజీ, సమాధాన పడుట లేదు.

**3.** భగవంతుడే సత్యము. ఆయన నివాసమే నిజము. సత్యమనునది ఒక ధృవీకరణము. విస్తృతమైన సత్యమొక ఉన్నతమైన నిజము.

**4.** విశిష్ఠ జీవనము ఒక జీవించిన నిజము. భగవంతుడు సర్వజ్ఞుడు, సర్వశక్తి మంతుడు మరియు సర్వవ్యాపకుడు.

**5.** వాస్తవములు అభిప్రాయములలోకి అమరవు, పొసగవు.

**6.** జ్ఞానము, అనుభవము నుండి పొందిన కానుక. కాని తెలివి మనస్సు విశిష్ఠ సత్యమును కనుగొనుట, గ్రహించుటయే.

**7.** అనుభవము, విజ్ఞానమునకు తండ్రి వంటిది.

**8.** తెలివి పరిపూర్ణతలోనికి దారితీయగా, పరిపూర్ణత తెలివిని స్థిరపరచును.

**9.** భగవంతుడే జ్ఞానమునకు వెలుగు. జ్ఞానము అంటే అన్ని తెలుసుకొనుట. క్షణిక ప్రేరణలు జ్ఞానము పైన ఎలుబడి కాకూడదు.

**10.** సృష్ఠి సర్వము ఆలోచనల మరియు జ్ఞానము యొక్క సంకలనమే.

**11.** భగవంతుడీ అన్ని కారణములకు కారకుడు. అయిన క్రియలకు మూలము. పరమ ఉత్కృష్ఠమైన కారణము.

**12.** ఆది నుండి అంతము వరకు భగవంతుడే సర్వము, ప్రతిదాని వెనుక గల అనితర శక్తి.

**13.** భగవంతుడు అనంతుడు, నిత్యుడు, ఆద్యంతరహితుడు.

*** 14.** భగవానుడే సర్వము మనను నడిపించువాడు, రక్షకుడు, సంరక్షకుడు, అనుగ్రహించువాడు, మనజీవిత పరిపాలకుడు.

*** 15.** మన ఊహలు, చర్యలు, స్వభావములు, భగవంతుని అనుగ్రహము వలన మనలో నుండి వచ్చిన గుణములు.

*** 16.** భగవంతుని సందేశములు సర్వత్రా ఆమోదదాయకములు మరియు బాహ్యముగా యుక్తమైనవి.

*** 17.** భగవంతుడు కోరికలను తీర్చువాడు కాదు. మన బాగుకోరువాడు. అందువలననే అన్ని కోరికలు ఈడేరవు.

**18.** భగవంతుడు బ్రహ్మాండమునకు శక్తి, దాని తెలివి. ఈ సృష్ఠి అంతటికి ప్రత్యక్ష నిదర్శనము.

జీవనయాత్ర సాగుటలో ఒక అగోచర శక్తి, వెనుక నుండి నడిపించే ధృఢత్వము మరియు వేర్వేరు పేర్ల రూపములతో పిలువబడు అంతర్యామి. అది మన పరిమిత మొదడు లేక బుద్ధి అవగాహనకు, కాలమునకు, చోటునకు, పరిమితులకు అతీతము.

**19.** ఈ సృష్టి ప్రక్రియ, తప్పొప్పుల, సుఖదు:ఖముల, శీతొష్ణముల సమ్మేళనము. ఆనందము అనగా మనకు సరియైనదే కావాలనుకొనుట అదే కోరుట ప్రకృతి విరుద్ధము.

**20.** ప్రకృతిని సహజముగానే విశ్లేశించాలి. దానిని అటులనే స్వీకరించాలి. మన బాగోగులకు, సుఖాలకు బాధలకు, అనుగుణముగా కాక సహజ ధోరణినే స్వీకరించాలి. మనము ప్రకృతి చర్యలకు అనుగుణముగానే జీవించుట నేర్చుకోవాలి. ప్రకృతిని భంగ పరచక, దానిలోనే మన జీవనము సంతరించుకోవాలి.

*** 21.** భగవంతుడే వస్తువు ప్రకృతిని తయారుచేయువాడు.

*** 22.** వేర్వేరు దేవతలు, వివిధమైన ప్రకృతి దర్శకులకు, శక్తులకు ప్రతిబింబములు. వారు పరమాత్మ స్వరూపానికి ఒక ప్రత్యక్ష నిర్ధారణలు.

**23.** భగవంతుడే అనంతమైన కాంతిస్వరూపానికి మూలము. ఆయన ఆత్మ ఒక కిరణము మాత్రమే.

**24.** భగవంతుడు తర్కాని బహుదూరము. తర్కాము ఒప్పుకొనవచ్చు, లేదనవచ్చు లేదా నిర్ధారణ చేయకపోవచ్చు.

*** 25.** వైభవ శిఖరము భగవంతుని పాదములచెంతనేయున్నది.

*** 26.** ఆనందానికి, సంతోషానికి మూలము, ఆద్యము భగవంతుడే.

**27.** శరీరము దేవాలయమైతే, మనస్సు యొక్క కిటికీలు కళ్ళు.

**28.** ఆకాశము, ఆత్మ యొక్క ఆధ్యాత్మిక (నిశ్శబ్ద) గుణము.

**29.** జండాలు దేశానికి చిహ్నములైతే, విగ్రహములు భగవంతుని గుర్తు.

**30.** భగవంతునికి దాసోహమనుట ముక్తికి ఏకైక మూలము జ్ఞానమే.

**31.** నాస్తికులు వచించినట్లు దైవమునకు దాసోహమనుట మానసికానందము కాదు.

**32.** భక్తి తత్పరత లేనిచో హృదయము నిర్జీవము.

**33.** ఆనందానుభవము, ఎండిన హృదయముపై భక్తి తత్పరత దర్శించినప్పుడే.

**34.** భక్తి అనునది స్థిరముగా, ఎప్పుడు ధ్యానములో ఉండవలసినది.

*** 35.** అసాధ్యములను సాధ్యములుగా చేయునది, స్థిరముగా ఎల్లప్పుడు ధ్యాన మగ్నమైన సాధన మాత్రమే.

**36.** దుస్తులవనే భక్తి వ్యక్తిత్యమును అందముగా చేస్తుంది.

**37.** జీవితములో గండములను, ఆపదలను భగవంతునిలో నమ్మకమే దాటిస్తుంది.

*** 38.** విశ్వాసము అన్నది నీవు చూడలేని వానిపై నమ్మకము. విశ్వాసమునకు ఫలితము నమ్మినదానిని చూచుట (అనుభవించుట).

39. జ్ఞానము లేక తీసుకొనే నిర్ణయములోని నమ్మకము, జ్ఞానము పొందిన తరువాత దిద్దుబాట్లకు గురిచేస్తుంది.

40. ఐహిక జీవితానికి ఆత్మ, శరీరము వలెనె, నమ్మకము, క్రియాశీలత ఆధ్యాత్మిక జీవనానికి ఉండాలి.

* 41. జీవితములో చిత్త చాంచల్యములు, భగవంతుని సంకల్పము, దయ యొక్క పంపిణీ మాత్రమే.

42. మనము విపరీత పరిస్థితులలో, మంచి శ్లోకములలో హృదయపూర్వకముగా శక్తిని వెదజల్లు భక్తి భావముతో (చల్లగా 10 లే 15 డిగ్రీలో కాదు మరిగే 100 డిగ్రీల ఉష్ణముతో) అతి చెడ్డ పరిస్థితిలో అతిమంచి బేరము చేయాలి.

43. అనంతమైన జాగరూకత మన స్వాతంత్రియానికి మూల్యముకాదు, మోక్షానికి కూడా.

44. ఉపదేశములు, సాంప్రదాయములు, పద్ధతులే మతము కాదు.

45. మార్గదర్శక సూత్రములు వాడుటకు హక్కు కల్గినవి, వదిలి పెట్టుటకు యుక్తమైనవి కూడా.

46. యోచనకు కాలసిన బుద్ధి, జ్ఞానము, మనుష్యులకు వంశపారంపర్యాలు.

47. యోచన భంగపడినప్పుడు స్వాభావిక ప్రజ్ఞ దారి చూపుతుంది.

48. మానవుని, 'అతిప్రవర్తన' భగవంతుని అవకాశము.

49. భగవంతుని అనేక నామములు, స్తోత్రములు పఠించుట (తనకి తోచునట్లు, ఇచ్ఛానుసారముగా) పాపములకు దారి తీయును.

50. మీ ఇచ్ఛ, మీ బుద్ధి, మీ ఔన్నత్యమునకు చిహ్నాములు.

51. మీ ప్రవర్తన, మీ బుద్ధి ఆలోచనలకు దర్పణము

52. పుణ్యము అనునది మీ ప్రార్థనల సంకలనము. మొత్తము ఫలితము

53. ప్రకంపనలే శక్తికి మూలము.

54. క్షనిక శక్తికి ప్రకంపనలు సూచికలు, బుద్ధి తెలివికి మూలము. ఈ రోజు ఆలోచనలే రేపటి నిర్ణయాలు.

55. మెదడు ఆలోచన అనేది ఊహ కాని బుద్ధి నిర్ధారిత నిశ్చయము.

56. ఆలోచనలపై జాగరూకత, బుద్ధిపై చురుకుదనము మాత్రమే భావోద్రేకములను నియంత్రిస్తాయి.

* 57. ఆంతరంగిక వైఫల్యమునకు కారణము యాంత్రికమైన ఆలోచనలే.

58. ఆలోచనల నియంత్రణ, వాటిని అణగ ద్రొక్కుట కాదు, వాటిని హరించుట మాత్రమే.

59. భారత సంస్కృతి, కొన్నితరముల వారి అనుభవములు. అందున సత్యాన్వేషణ, అనేక కఠినమైన నిజాలు, పరిణామాలను విశ్లేషణ వలన వచ్చిన పరిమితి.

* 60. చూపును నియంత్రిస్తే, ఎంపిక విశాలమౌతుంది.

* 61. ఉత్తమమైనది ఉపయోగించువారికే ఎంపిక అదృష్టము ప్రాప్తి.

62. ఎంపిక చేసి తీసుకొనుట, క్షణిక మరియు స్ఫూర్తితో నిర్ణయము చేయుట మేధావంతులకు మాత్రమే.

63. ఎంపిక చేయుట అనగా బద్ధమగుటయే.

64. విత్తనమును బట్టి మొక్క, ఫలితము మనచూపే, మనగ్రాహ్యత.

65. భవిష్యత్తుకు సంసిద్ధత, ఈ రోజున సరియైన కార్య నిర్వహణమే.

66. మీ పని బాధ్యత నిర్వహించునట్లు, విధేయతతో, శ్రద్ధతో చేయాలి.

67. జీవితములో ఆనందము, పనిని ఉత్తమముగా నిర్వహించుట.

*** 68. ఈ రోజు చక్కగా బ్రతుకుట అనగా నిన్నటి ఆనందమయమైన కల, రేపటి ఆశాజనక దూరదృష్టి.**

*** 69. ఉత్తీర్ణతను గూర్చి, నిర్వహణ లేక ఆలోచించడము ఒక భ్రమ కల మాత్రమే.**

70. అనంతమైనవాటిని పరిమిత దృష్టితో చూడడమే సంపూర్ణమైన దృష్టి.

71. ఏకైక మైనదాని గెలుపుకోసం ఆశించడం కన్న, సంపూర్ణ కార్యసిద్ధిని ఆశించడం మేలు.

72. మనమొక సంపూర్ణమైన దాని నుండి వచ్చాము. మనము పరిపూర్ణతకే చెందుతాము.

73. సమభావ ధృక్పథమే సంపూర్ణతలోని సారము.

74. అన్నిరంగాలలోను సమభావముతో నుండి, జీవితములో అంతిమ సాధనకు పోకుండుటయే సమమైన, సరళమైన పంథా.

75. నిరంకుశమైన దురవస్థకు సంపూర్ణమైన మంచియే విరుగుడు.

76. చెడ్డను ఎదుర్కొవడము మంచిలోని ఏకత్వము వలననే.

77. భాధ్యత వహించుటలోనే గొప్పతనము విలువ ఉన్నది.

78. స్వేచ్ఛకు బాధ్యత, జవాబుదారి రెండు పార్శ్వములు.

79. ఒకదాని విలువ దాని గొప్పను బట్టి ఎంపిక చేయబడుతుంది.

80. సాధారణ ఆలోచనలకు, గాఢమైన బాధ్యత, అంగీకారము, నమ్మకమే పరిష్కార మార్గము.

81. ఒక మనిషికి ఉండే అతి గొప్ప సంపద అతని పేరు ప్రతిష్ఠలు, కీర్తి మాత్రమే.

82. పొగడ్తలు చేయువాడు ఒకరహస్యమైన శత్రువు.

83. బాధ అనేది తప్పనిస్థితి కాని దు:ఖము, దురవస్థ అనునవి వికల్పితములు. కష్టములు, ఆశాభంగములు అనునవి పరిపక్వతకు పరిణామములు.

84. చూచుట తెలిసికొనుటకు, కోరిక సమర్థతకు, సాహసించుట, పొందుటకు, లక్షణములు

85. మన కోరికలు తీరుట గెలుపు, కాని మనకు అందిన దానిని కోరుట సౌఖ్యము.

86. మనస్సుకు జ్ఞాపికలు కృతజ్ఞత మాత్రమే.

87. మన కృషి, పడినపాట్లు మాత్రమే అభివృద్ధి సూచికలు.

88. జయమునకు సగము గెలుపు సరియైన మొదలు, సరియైన ఆర్జవము.

89. విజయము లేక గెలుపు పొందుటకు రహస్యము, లక్ష్యములో స్థిరత్వము, ధైర్యము, నైపుణ్యము ఉండుట.

**90.** లక్ష్య సాధనకు, అందులోతదేక ధ్యానము కలిగియుండుట.

**91.** లక్ష్య సాధన విజయమంతమగుటకు, మనసాధన సరియైన మార్గములో ప్రారంభించుట, దానిని గూర్చి ఎరుగ, క్రియపై సరియైన దృష్టి.

**92.** మన అసమార్థత, భయమునకు అంగీకారము.

**93.** ధైర్యము వలన అసాధ్యమును పొందవచ్చు.

**94.** ప్రతిభతో అధికమించలేనిది, కృషితో గెలువవచ్చు.

**95.** మానవుల తెలివి వారు అనుభవము పొందు సామర్థ్యమునకు, తగినదిగా ఉండును.

**96.** గాఢమైన జీవిత విధానములే ప్రపంచాన్ని శాసిస్తాయి.

**97.** గట్టి విధానములే గొప్ప పనులకు ముందుంటాయి.

**98.** వారి పనులు చర్యలు మనుష్యుల కొన్ని దశలు విధానాలు మాత్రమే. అవే మనుజుల పూర్తి స్వరూపములు కావు.

**99.** చర్యలకు పూర్వీకుడు ఆలోచనలు. చర్యలు మాటలకన్న పెద్దవి.

* **100.** ఆలోచనలే అంతిమమును నిర్ణయిస్తాయి.

**101.** చర్యలే గమనమునకు అల్లికలు, పొరలు.

* **102.** ఈరోజు చర్యలు / పనులు రేపటి గమ్యాలుగా మారుతాయి.

**103.** గమ్యమనునది సాధించవలసిన విషయమునకు పరిష్కారము.

* **104.** మన ఆలోచనల ఫలితమే ఈరోజు మనమున్నది. ఈరోజు ఆలోచనలే రేపటి మన నిర్ణయాలు.

**105.** ఆలోచనలు అన్నవి ఒక చలనముతో కూడిన బలము, శక్తి. చేసిన గొప్పపనుల చేతలతోను, మాటలతోను, వాటి ఉధృతము, గాఢత, వేడి వ్యక్తము కాబడతాయి.

**106.** మన లక్ష్యానికి పడుగు పేకలు చేసిన ప్రయత్నాలతో కూడిన ఆశలు, అభిలాషలు.

**107.** సాకు లేక వంక అనునది రక్షణతో కూడిన అబద్ధము.

**108.** ప్రార్థించే పెదవుల కన్న, పంచియిచ్చే చేతలే పవిత్రమైనవి.

**109.** బాధకు ప్రతిచర్య వంటిదే, సంతోషానికి స్పందన. మన బలహీనత ప్రతిచర్య ద్వారా వ్యకత్తమౌతుంది.

**110.** పరిస్థితి ప్రోత్సహించినప్పుడు, ఆవేశము విజృంభించినప్పుడు మనము ప్రతి ఘటించకుండా స్పందించాలి.

**111.** స్పందన ఐదు విధాలు : ధృడమైన అవగాహన, ఒకే నిశ్చయము నిరాకరించుటకు, తిరగబడుటకు ధైర్యము, ప్రేమతోను, సంతోషము గాను తీసుకొనుట మరియు భగవంతుని ఇచ్ఛకు దాసోహమనుట.

**112.** అవరోధాలు మన పద్ధతులను మార్చుకొనుటకు సూచనలు. సామర్థ్యము అనునది బుద్ధికి గల ఊహ, ఆలోచన మరియు యత్నము మాత్రమే.

*** 113. చిరునవ్వే జీవితంలో కాంతి, వెలుగు**

*** 114. రోజుకు ఉదయంవేళ ఎలాగో మనిషికి బాల్యము అలాగ.**

*** 115. బాలుడే మనిషికి తండ్రి.**

**116.** లోభులే ఎప్పటికి బీదవారు, అడుక్కునేవారు.

**117.** లంచాలు నిజయితీ అనే నిశ్శబ్దానికి మత్తుమందు కాదు. నిజాయితీపరుడే భగవంతుని యొక్క ఉత్తమ పురుషుడు.

*** 118. నువ్వు ఆలోచించేదే పొందుతావు. మనం ఆలోచించే కొద్ది మన ఆలోచనలకే బలిఅవుతాము.**

**119.** బల వర్ధితమైన వర్తమానము, నిర్భంధమైన భవిష్యత్తు మనలను సమస్యలకు తెలివైన పరిష్కారముల వైపుకు దారితీయాలిగాని వివరణకుకాదు.

**120.** గెలుపు ఒక ప్రయాణము, గమ్యము కాదు తృప్తినివ్వడానికి.

**121.** ఆర్థిక నిర్వహణతోనే, పెద్ద ఆదాయమునకు మూలమున్నది.

**122.** ప్రేమ, అభిరుచి, కోపములనునవి అనుభవానికి వస్తువులు. మనిషి విజ్ఞానమునకు వివరణలు కావు.

**123.** ఒక సూత్రముపై మమకారము కన్న, దానిపై ఆగ్రహించుటయే మేలు.

**124.** చెడు ఎప్పుడు మనోహరముగ, మోసపూరితముగా ఉంటుంది.

**125.** తప్పు వలన వచ్చు భారము, దు:ఖము వలన వచ్చు బాధలు తగ్గించుకోవచ్చు. కాని, మనిషి తన ఊహాతీత కల్పలనపై గల భక్తిభావము, ఆశకు తగిన ప్రతిఫలము ఆచరణలో రాదు.

**126.** మానవ జీవితము, ఆధ్యాత్మిక లౌకికతత్వముల మిశ్రమము.

**127.** ఆధ్యాత్మికతత్వము ప్రాపంచిక కష్ట నిష్ఠురములను పరిష్కరింపజాలదు. కాని వాటితో కలిసి జీవించుటకు మార్గములు సూచించును.

**128.** శుద్ధి పొందుటకు పద్ధతి శిక్షణ, ఉపదేశములు మాత్రమే.

**129.** బాధలు, కష్టములు, భంగపాట్లు, పరిపూర్ణత రావడానికి సంఘటనలు.

**130.** అత్యాదరణ అనునది, హేతుబద్ధమైన ఉత్సాహముతో కూడిన స్వభావము

*** 131. జీవితానికి ఉన్నతమైన ముగింపు, జ్ఞానముకాదు నిర్వహణ.**

**132.** గొప్ప పనులు గొప్ప బుద్ధిని తెలియజేస్తాయి.

**133.** కళలు అనేవి మానవత్వానికి ఛాయలు. అవి వస్తువులనుగాక వెనుక గల మానవుని తెలియజేస్తాయి.

**134.** కళ మానవుని బహిర్గతము చేసినట్లే, ప్రకృతి భగవంతుని తెలియజేస్తుంది.

**135.** దాటే ముందు చూడు, వెళ్ళేముందు దృష్టిపెట్టు, చేసేముందు ఆలోచించు.

* 136. అజ్ఞానము అమాయకత్వము కాదు. అది ఒక పాపము.

137. అమాయకత్వము వరమైతే, తెలివి అవివేకమౌతుంది.

* 138. సరిచేయలేని దానిని ముగించు, ముగించలేని దానిని భరించు.

* 139. జీవితము బహుముఖము, దానికి అనంతమైన సాధ్య సాధ్యములున్నవి.

140. జీవితము సోమరితనముతో కూడిన ధ్యానము ఆలోచన కొరకు కాదు. ఒక క్రమబద్ధమైన, యాంత్రిక ప్రాపంచికస్థితి. చర్య అనునది ఉన్నతమైన ఉద్దేశముతో, పూర్తి పరీక్షతో, ఒక నిర్దేశిత దారిలో, తారతమ్యతతో కూడిన శక్తితో, చివరి నిమిషము వరకు నిర్వహించ వలసినదేకాని, అంగీకరించి సరిపెట్టుకునేది కాదు.

* 141. జీవితంలో చాల ఉన్నది, అది వేగము పెంచి పొడిగించేది కాదు.

* 142. జీవితము మనము అనుభవించడానికే కాని, మనము అనుకున్నట్లు దాని సరియైన విలువలను తీసుకొనుటకు కాదు.

143. జీవితమును, దాని సఫలతను పొందుటకు, అంతములో పరిపక్వతను పొందుటకు ఆశించాలి. కోరుకోవాలి.

144. కాల నిర్ణయము కన్న ఉత్తమమైన మేధస్సు, త్వరితగతిని ఉండే గ్రాహక శక్తి, ఏదీలేదు.

* 145. ఏది సరియైనదో తెలిపేది కాలమొక్కటే.

146. కాలమనేది ఉత్తినే గడుపుటకు కాదు. అది ఉపయోగకరమైన ఆలోచనలతో, పనులతో నింపుటకు.

147. సరియైనప్పుడు చేయుట ఎంతో, సరియైన కాలములో ఓర్పు వహించుట అంతే ఉత్తమము.

148. సకాలములో స్పందించుట అనే ఆయుధము, ప్రాపంచిక తెలివి.

149. అలవాట్లతో మనలను మంచి, చెడు అనే పొదలలోకి కాలము నెట్టుతుంది.

150. మన పూర్తి అలవాట్లే, పద్ధతులే, తుదిగా మన ఆరోగ్యము, జీవన కాలమును, నిర్ణయిస్తాయి.

151. కాలమనేది దైవము. కాలమే సంపద. కాలమే మన జీవనమునకు మూలము.

152. పద్ధతులే కాలమును నిర్ణయిస్తాయి.

* 153. సకాల వర్తనము అనునది ఒక మర్యాదపూర్వకమైన అనుసరణముకాదు. అది మనకు ఎరుక, విజ్ఞత కూడ.

154. ఎగవేత కన్నా ఆలస్యము మేలు. ఎప్పుడు లేకపోవడము కన్నా ఆలస్యము చేయుట మంచిది. కాని ఎప్పుడు ఆలస్యము కన్నా లేకపోవడమే మంచిది.

155. శీఘ్రత, జాగరూకత అనునవి నమ్మకమునకు తల్లివంటివి.

156. ప్రతి దానికి ఒక సమయముంటుంది. ప్రతీది తగుకాలములోనే ఉంటుంది.

157. మార్పు అన్నది కాలానుగుణముగా వస్తుంది. హేతువులతో కాదు.

* 158. కాలమనే బడిలో మనము నేర్చుకుంటాను. అదే అగ్నిలో మనము కాల్చుతాము.

159. మనము మనవంతు కృషితో రేపటి మంచికొరకు, కాలము మనకొరకు పనిచేయునట్లుగా చూచుకోవాలి.

160. మనకు కాలము కాటువేయులోపల, మనము కాలము వినియోగించుకోవాలి.

(అ) ఆలోచనలకు కాలము : అది శక్తికి మూలము

(ఆ) చదువుటకు కాలము : అది జ్ఞానమునకు పునాది

(ఇ) పనికి సమయము : అది విజయమునకు ధర, ఖరీదు

(ఉ) ప్రార్థనకు సమయము : అది మెదుడుకు సమ్మేళనము భగవత్ ప్రార్థన.

– ఇవన్ని అనేక సత్సంగముల నుండి గ్రాహ్యములు



**ఎన్. సుదర్శన్ రెడ్డిగారు మరియు స్వర్గీయ ఎన్. భారతి**

ఆదర్శ్ కన్‌స్ట్రక్షన్ అధినేత

వీరు ఈ పుస్తకానికి ఆర్థిక సహాయము చేసారు

# The Sri Sai MAC Credit Society Ltd.,

( Regd. No.AMC/DCO/RR93/2001 - Regd. Under the State Govt.,MAC Society's Act 1995 )

H.No.11-12, P & T Colony, Sai Baba Temple Road, Opp. More Super Market,
Dilsukhnagar, Hyderabad – 500 060.

Phone Nos. 040-66635776,66635760

## SERVICES AVAILABLE

SAVINGS BANK | TERM DEPOSITS | GOLD LOANS

SAFE DEPOSIT LOCKERS | MORTGAGE LOANS

Rs. 5 Lakhs & above
Special Rate of Interest
**10.5%**

## GOLD LOAN

Per Gram
**Rs. 3500/-**

Gold Loans 12.5%
Below 5 Lacks



## Interest Rates on Deposits

| PERIOD | General Public | Senior Citizens |
|---|---|---|
| 31 Days to below 6 Months | 6.0% | 6.0% |
| 6 Months to below 1 year | 6.5% | 6.5% |
| 1 Year to below 2 years | 7.5% | 8.0% |
| 2 Year to below 3 years | 8.5% | 9.0% |
| 3 Year and above | 9.5% | 10.0% |
| SAVINGS BANK DEPOSITS | 6.0% | 6.0% |

DOUBLE YOUR MONEY IN 89 MONTHS IN KALPAVALLY DEPOSIT SCHEME
FOR SENIOR CITIZENS IT IS ONLY 85 MONTHS

Society Managed by A Team of Retired Professionals from Nationalized Banks

| | | |
|---|---|---|
| DILSUKHNAGAR<br>Ph: 040-66635776 | VIJAYAPURI COLONY<br>Ph: 040-24044806 | SAROOR NAGAR<br>Ph: 040-24144688 |
| KUKATPALLY<br>Ph: 040-23057640 | BAGH AMBERPET<br>Ph: 040-27406366 | BODUPPAL<br>Ph: 9618084837 |

VIDYA PRINTING PRESS, Saidabad, Hyd. Ph. : 9849007976